

నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.



# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విశాఖపట్నం సంపుటి : 60 సంచిక : 344 • పేజీలు : 12 • గురువారం 5 సెప్టెంబరు 2024 • వెల : రూ. 5.00

Published from : Vijayawada | Visakhapatnam | Srikakulam | Rajahmundry | Kurnool | Guntur | Ongole | Nellore Tirupati


◆ వరదప్రాంతాల్లో అంబులెన్సులు
◆ ప్రతి గ్రామ సచివాలయంలో ఒక మెడికల్ క్యాంప్
◆ ప్రతి కుటుంబానికి 25 కిలోల బియ్యంతో పాటు నిత్యావసరాలు
◆ చనిపోయిన వారిని గుర్తించి కుటుంబాలకు అప్పగింత
◆ యుద్ధప్రాతిపదికన సహాయ పునరావసం
◆ నిరంతరంగా శ్రమిస్తున్న పారిశుద్ధ్య సిబ్బంది
◆ స్పీడుగా బురద తొలగింపు...వీధుల శుభ్రం చేసే పని
◆ పనుల కోసం 2,100 మంది పారిశుద్ధ్య సిబ్బంది ఏర్పాటు
◆ వ్యాధులు ప్రబలకుండా 62 మెడికల్ క్యాంపులు ఏర్పాటు
◆ 179 మంది సీనియర్ అధికారులకు ఇన్‌ఛార్జులుగా బాధ్యతలు



## నిరంతరాయంగా ఆహారం,నీరు సరఫరా..

### మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు నాయుడు వెల్లడి

**విజయవాడ,సెప్టెంబరు 4 (ఆంధ్రపత్రిక):** వరద ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యల్లో భాగంగా అంబులెన్స్‌లను పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయకచర్యలపై మంత్రులు, జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ఆయన టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రతి కుటుంబానికి సాయం అందించాలన్నారు. వరదల్లో చనిపోయిన వారిని గుర్తించి వారి కుటుం బాలకు అప్పగించాలని చెప్పారు. ఎవరూ రాక పోతే ప్రభుత్వం తరపునే గౌరవంగా అంత్యక్రి యలు నిర్వహించాలని మిగతా 7లో

## బురద జల్లే కార్యక్రమం మానండి

◆ బుడమేరు ఆక్రమణలే కొంప ముంచాయి..
◆ వీలైతే సహాయ కార్యక్రమాల్లో పాల్గొనండి
◆ వైకాపా కార్యకర్తలు సహాయక చర్యల్లో దిగాలి
◆ పంచాయితీరాజ్ ద్వారా గ్రామాలకు 4కోట్ల సాయం
◆ సహాయక చర్యలకు అంతరాయమనే తాను వెళ్లడంలేదు
◆ తెలంగాణకు కోటి సాయం ప్రకటించిన పవన్



**అమరావతి,సెప్టెంబరు 4 (ఆంధ్రపత్రిక):** విపత్తు సమయంలో సహాయక చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. సిఎంగా చంద్రబాబు అనుభవం ఏంటో ఇప్పు డు తెలుస్తున్నదని అన్నారు. వైకాపా విమర్శలు ప్రస్తావిస్తూ.. మిగతా 7లో

## సింగపూర్ చేరుకున్న ప్రధాని మోదీ

రెండ్రోజులపాటు పర్యటించున్న ప్రధాని


7లో

## హెల్మెట్ ధరించండి

- హెల్మెట్లపై డిస్కౌంట్ ఇవ్వొచ్చు కదా: నితిన్ గడ్కరీ



**న్యూఢిల్లీ,సెప్టెంబరు 4 :** దేశంలో హెల్మెట్ ధరించకపోవడం వల్లే రోడ్డు ప్రమాదాల్లో అనేక మంది మరణిస్తున్నారని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఆందోళన వ్యక్తం చేశారు.అందువల్ల ద్విచక్ర వాహన తయారీదారులు వాహన కొనుగోలుదారులకు తగ్గింపు మిగతా 7లో

## వరద బాధితులకు ఎన్వీ రమణ సహాయం

- తెలుగు రాష్ట్రాలకు రూ.10 లక్షలు చొప్పున మాజీ సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ సహాయం



**న్యూఢిల్లీ,సెప్టెంబరు 4 :** రెండు తెలుగు రాష్ట్రాలకు రూ.10 లక్షలు చొప్పున మాజీ సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ విరాళం అందచేశారు. ఢిల్లీలో రెండు రాష్ట్రాల రెసిడెంట్ కమిషనర్లకు ఈ మేరకు బుధవారం చెక్కులు అందచేసారు.కష్టకాలంలో మనకు మిగతా 7లో

## ఆదిత్యనాథ్‌కి అఖిలేశ్ కౌంటర్



**న్యూఢిల్లీ,సెప్టెంబరు 4 :** సమాజ్‌వాది పార్టీ డిఎన్‌ఎలోనే అరాచకత్వం ఉందని మంగళ వారం ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తీవ్ర విమర్శలు చేశారు. యుపి సిఎం వ్యాఖ్యలకు సమాజ్‌వాది పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ బుధవారం గట్టి కౌంటర్ ఇచ్చారు. ముందు డిఎన్ఎ అంటే పూర్తి అర్ధమేంటో యుపి సిఎం తెలుసుకోవాలి' అంటూ అఖిలేశ్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు.కాగా, మిగతా 7లో

## కూటమి సర్కార్ శుభవార్త



◆ అక్టోబర్ నుంచి కొత్త వారికి పెన్షన్
◆ పెన్షన్ తీసుకునే వారికి గుడ్ న్యూస్..
◆ సీఎం చంద్రబాబు మరో కీలక నిర్ణయం

**అమరావతి,సెప్టెంబరు 4 (ఆంధ్రపత్రిక):** ఏపీలో నూతనంగా కొలువుదీరిన ఎన్డీయే కూటమి ప్రభుత్వం పెన్షన్ విషయంలో కీలకంగా వ్యవహరిస్తోంది. ఈ క్రమంలో మిగతా 7లో

## బుడమేరు ఆక్రమణలు తొలగించాలి

◆ విజయవాడ ముంపు జాతీయ విపత్తుగా గుర్తించాలి
◆ విజయవాడ వరదలు కేంద్రానికి కనిపించడం లేదా..
◆ విజయవాడ వరదలకు బుడమేరే కారణం..
◆ కేంద్రాన్ని కోరిన ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల




**విజయవాడ,సెప్టెంబరు 4 (ఆంధ్రపత్రిక):** విజయవాడ ముంపును జాతీయ విపత్తుగా ప్రకటించాలని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. బుడమేరు రక్షణకు వెంటనే చర్యలు ప్రారం భించాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణలో హైడ్రా మిగతా 7లో

## ఎపి ఉద్యోగ సంఘాలు విరాళం



◆ వరదబాధితులకు ఎపి ఉద్యోగుల 120 కోట్ల విరాళం
◆ ఈ విరాళంలో భాగమైన పెన్షనర్లు..
◆ ఎపిలో వరద బాధితులను ఆదుకునేందుకు ముందుకొచ్చిన ఉద్యోగ సంఘాల

**అమరావతి,సెప్టెంబరు 4 (ఆంధ్రపత్రిక):** ఏపీలో వరద బాధితులను ఆదుకునేందుకు ఉద్యోగ సంఘాల జేఏసీ నేతలు భారీ మిగతా 7లో

## బాధితులను ఆదుకోవడంలో విఫలం..!



◆ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు అనర్హుడు..
◆ ప్రణాళికబద్ధంగా వ్యవహరించి ఉంటే పరిస్థితి ఉండేది కాదు..
◆ నీటమునిగిన పలు కాలనీల్లో వైఎస్ జగన్ పర్యటన

**విజయవాడ,సెప్టెంబరు 4 (ఆంధ్రపత్రిక):** వరద బాధితులను ఆదుకోవడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఫెయిల్ అయ్యారని మాజీ సీఎం జగన్ విమర్శించారు. బాధితులను ఆదుకునేందుకు ఏమీ చేయడం లేదని అన్నారు. ఎక్కడా రిలీఫ్ క్యాంపులు లేవని, మిగతా 7లో

## టిడిపి కార్యాలయంపై దాడి కేసు..

◆ వైసిపి నేతల ముందస్తు బెయిల్‌కు హైకోర్టు తిరస్కరణ
◆ ముందస్తు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ..
◆ దాడిలో 106 మందికి ప్రమేయం ఉన్నట్లు పోలీసుల గుర్తింపు



**అమరావతి,సెప్టెంబరు 4 (ఆంధ్రపత్రిక):** టీడీపీ కేంద్ర కార్యాలయం, చంద్రబాబు నివాసంపై జరిగిన దాడి కేసుల్లో వైసీపీ నేతలకు బిగ్ షాక్ తగిలింది. ఈ కేసుల్లో ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించిన వైసీపీ నేతలకు నిరాశే ఎదురైంది. వైసీపీ నేతలకు మిగతా 7లో




ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములకెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

# అందమే ఆనందం

"అందమే ఆనందం.. ఆనందమే జీవిత మకరందం.. "అని ఎప్పుడో 70 ఏళ్ళ క్రితం సముద్రాల రామానుజాచార్య ఓ పాట రాశారు.ఆ గీతాన్ని అద్భుతంగా స్వరపరిచి, ఆలపించారు ఘంటసాల. ఇది 1973లో వచ్చిన'బతుకుతెరువు' సినిమాలోనిది.పాట చివర్లో "జీవితమే ఒక నాటకరంగం" అంటారు.నాటకం వంటి జీవితంలో ప్రతి మనిషికి ఏదో రోజు తెరపడుతుంది.అది తప్పదు. పుట్టినప్పటి నుంచి పోయేంత వరకూ సాగే బతుకు నడుమ ఆనందాన్ని పోగుచేసుకొని అనుభవిస్తేనే ఆనందం. లేకపోతే,అంతా అయోమయం, విషాదం.ఈ జీవనసారాన్ని మన మహర్షులు, మహర్షుల వంటి మహాకవులు,మహనీయులు,మాననీయమూర్తులు తెలుసుకున్నారు, మనసారా అనుభవించారు, ఆచరించండనిమనకు అనేక రూపాల్లో, మార్గాల్లో చెప్పారు.మనుషులంతా సంతోషంగా ఉండండి,అది అందరికీ పంచండి,అది ఎక్కుడుందో వెతికి పట్టుకోండి,పట్టుకొని వదలకండి... అంటూఐక్యరాజ్య సమితి అంటోంది. సుమారు ఓ పుష్కరం క్రితం(2013) తొలిసారిగా,సమితిలోని సభ్యదేశాలన్నీ ఈ వేడుకను జరుపుకున్నాయి.అప్పటి నుంచిప్రతి ఏడూ జరుపుకుంటున్నాయి. కానీ, అందరికీ ఈ ఉత్సవం గురించి పెద్దగా అవగాహన లేదు.ఆ స్థాయిలో ప్రచారం జరుగలేదు.అంతర్జాతీయ ఆనంద దినోత్సవం సందర్భంగా ప్రతి ఏడూ కొన్ని నివేదికలు అందుతూ వుంటాయి. ఏ ఏ దేశాలలో సంతోష,ఆనందాల స్థాయి ఎట్లా వుందని కొలుస్తారు. ఆ కొలతలకు కొన్ని నియమాలు పెట్టుకున్నారు.ఈ నియమాల ప్రకారం నివేదిక ద్వారా మనకు అర్థమవుతున్నదేంటంటే?మనదేశం 126 వ స్థానంలో వుంది. మనకంటే ఎంతో పేద దేశాలు ముందు వరుసలో వున్నాయి.మన పొరుగు దేశాలైన చైనా, నేపాల్,పాకిస్తాన్,మయన్మార్మనకంటే ఆనందంగా వున్నాయి.మొత్తం దేశాల లో ఫిన్ ల్యాండ్ అందరికంటే ఆనందమైన దేశంగామొదటి స్థానంలో నిలిచింది. దాదాపు ఏడేళ్ల నుంచి ఫిన్ ల్యాండ్తన అగ్రతను కాపాడుకుంటూ వస్తోంది.60 వ ర్యాంక్ తో మనకంటే చైనా చాలా ఆనందంగా ఉన్నట్లు ఈ నివేదిక చెబుతోంది. క్షేత్రస్థాయిలో,నిజజీవితంలో వాస్తవాలు మనకు పూర్తిగా తెలియదు కానీ,ఐక్యరాజ్య సమితిఆమోదం తెలిపిన సంస్థ చెప్పే నివేదికలో మాత్రం విషయాలు అలాగే వున్నాయి.ప్రపంచమానవాళికి శాంతిని,ఆనందమయ జీవితాన్ని చాటి చెప్పామని చెప్పుకుంటున్న మన దేశం ఈ సూచీలో వెనుకబడి పోవడం వివిధ ఆలోచనలను రేకెత్తిస్తోంది.అంతర్ముఖంగా మళ్ళీ ఆలోచించుకోవాల్సిన ఆవశ్యకతను గుర్తుచేస్తోంది. ఏది ఆలోచిస్తే, ఏది చేస్తే,ఏది చూస్తే ఆనందం కలుగుతుందో? అవన్నీ మన మహ ర్షులు మనకు ఎన్నడో చెప్పేశారు. భగవద్గీత నుంచి సంగీతం వరకూ,ధ్యానం నుంచియోగాభ్యాసం వరకూ,మౌనం నుంచి ఆధ్యాత్మిక సాధన వరకూ,శాంతి నుంచి స్థితప్రజ్ఞత వరకూ మనకు బోధించారు.వాటిని కొందరు ఆచరించారు,కొందరు ఆచరించే ప్రయత్నం చేస్తూనే వున్నారు.కొందరు ఇవ్వేమీ తెలియకుండానే సహజంగా ప్రవర్తిస్తూ వస్తున్నారు. మొత్తంగా చూస్తే ఎక్కువమంది ఆనందంగా లేరు.అసంతృప్తితో అలమటిస్తున్నారు, అయోమయంలో వున్నారు.ఐక్యరాజ్య సమితి పెట్టిన నియమాలను ఒకసారి వీక్షిద్దాం. ఆత్మతృప్తి,జీవనకాలం (లైఫ్ స్పాన్),సామాజిక మద్దతు,తలసరి ఆదాయం, దాతృత్వం,స్వేచ్ఛ,అవినీతి మొదలైన వాటిల్లోఆ యా దేశాలు,ఆ యా దేశ ప్రజలు ఎలా వున్నారన్నది ప్రాతిపదికగాదేశాలకు ర్యాంకులను కేటాయించారు. అగ్ర రాజ్యం అమెరికా,జర్మనీ వంటి దేశాలలో కూడా సంతోషం సన్నగిల్లుతోందనిఈ నివేదిక చెబుతోంది.ఒక్కమాటలో చెప్పాలంటే చిన్నదేశాలే పెద్ద ఆనందంగా వున్నాయి." చిన్న కుటుంబం – చింతలులేని కుటుంబం "అన్న పాత సామెత గుర్తుకువస్తోంది. అనందాన్ని అనుభవించేవారి వయసుల్లోనూఒక్కొక్క దేశంలో ఒక్కొక్క తీరు నడుస్తోంది.పెద్ద వయస్సు వారికంటే చిన్నవాళ్లే ఆనందంగా ఉన్నారనినివేదికలు చెబుతున్నా, అన్నిచోట్లా అట్లా లేదు.ఉత్తర అమెరికా,ఆస్ట్రేలియా, న్యూజిల్యాండ్ వంటి దేశాల్లో యువత కంటే పెద్దలే ఎక్కువ ఆనందంగా వున్నారు.ఐరోపా వాసుల్లో ఆనందం కాస్త పెరుగుతున్నట్లు,పశ్చిమ యూరప్ లో అందరూ సమానమైన సంతోషకర వాతావరణంలో వున్నారని తెలుస్తోంది.ఒక్క ఐరోపా దేశాల్లో తప్ప మిగిలిన అన్ని దేశాలలోనూ ఆనందంలో అసమానతలు పెరిగిపోతూ ఉండడం బాధాకరం. అందులో మనదేశం కూడా వుండడం ఇంకా బాధాకరం.అందరి కంటే అత్యంత ఆనందంగా వున్న ఫిన్ ల్యాండ్ ప్రజలను గమనిస్తే వారి లక్షణాలు,ఆలోచనలు ఆనందాన్ని కలిగిస్తున్నాయి,స్ఫూర్తిగా నిలుస్తున్నాయి.ప్రకృతితోఎక్కువ మమేకమై ఉండడం, వృత్తిని – జీవితాన్ని సమన్వయం చేసుకుంటూ,సమతుల్యత పాటిస్తూ సాగడం, విజయంపై స్పష్టమైన అవగాహన కలిగివుండడం,అవినీతి తక్కువగా ఉండడం, ప్రభుత్వాల పట్ల ఎక్కువ విశ్వాసం కలిగి వుండడం,ఆరోగ్యం,విద్య,సంరక్షణలో ప్రభుత్వం సక్రమంగా పరిపాలన,సేవలు అందించడం మొదలైనవి ఫిన్ల్యాండ్ వారి ఆనందమయ జీవితానికి కారకాలుగా,ప్రేరకాలుగా కనిపిస్తున్నాయి.'అంతర్జాతీయ ఆనంద దినోత్సవం' లో ఒక్కొక్క సంవత్సరం ఒక్కొక్క ఎజెండా పెట్టుకుంటున్నాం. "అనందానికి తిరిగి దగ్గర కావడం – స్థితప్రజ్ఞత కలిగే,పెరిగే సమాజాలు నిర్మించుకోవడం " ఈ 2024 సంవత్సరానికి పెట్టుకున్నాం.ఇది సాధించడం పెద్ద కష్టమైన విషయం కాదు. ఆనందం ఎక్కడో లేదు,మనలోనే వుంది.మన ఆలోచనలలో వుంది,మన ఆచరణలో, నడవడికలో వుంది.రమణమహర్షి నుంచి రామానుజాచార్యులు ( సముద్రాల) వరకూ,మహాత్మాగాంధీ నుంచి మార్క్ ట్వైన్ వరకూ, ఆదిశంకరాచార్యుల నుంచి అబ్రహం లింకన్ వరకూ,లియో టాల్ స్టాయ్ నుంచి జాన్ కీట్స్ వరకూ చెప్పింది ఒక్కటే!"ఆనందంగా ఉండండి,తోటివారినిఅనందంగా ఉంచండి ".ఈ క్రమంలో మనకు బోలెడు సారస్వతం వుంది,కళలు వున్నాయి, భగవద్గీత, మహాభారత రామా యణాది కావ్యాలు, ఇతిహాసాలు,వేదవేదాంగాల ఁఅందించిన జ్ఞానభాండాగారం మన దేశానికి మెండుగా అండగా వుంది.పొద్దున నిద్ర లేచినప్పటి నుంచి నిద్రలోకి జారుకొనేంత వరకూఏమేమి చెయ్యాలో,ఏమేమి చెయ్యకూడదో ఆచార్యులు, శాస్త్రవేత్తలు,డాక్టర్లు చెబుతూనే వున్నారు.ఆహారం,నిద్ర, వ్యాయామ నియమాలు, శాంతి,విశ్రాంతిని ఆచరించడంమన చేతుల్లోనే వుంది.ప్రతి మనిషి కోరుకొనేది ఒక్కటే...ప్రతి క్షణం ఆనందంగా ఉండడం.అదే జీవితమకరందం.ఈ ఆనంద సూచీలో మనంఫిన్ ల్యాండ్ ను దాటి మొదటి స్థాయిని అందుకోవాలి. అం దరూ అనందంగా ఉండాలని అనుకుందాం.

# సర్వజ్ఞాని సర్వేపల్లి



జీవితంలో వ్యక్తిగత స్థాయిలో ఇంకా సమాజ స్థాయిలో, దిద్దుబాట్లు ఇంకా పునర్విమర్శలు చేసుకోవలసిన సందర్భాలు వస్తాయి, గత చర్యల్నీ, సంప్రదాయాల్నీ, సిద్ధాంతాలనీ ఆ సందర్భాలు తిరిగి సమీక్షిస్తాయి, అవి మనల్ని కొత్త మార్గాలలో ముందుకు నడిపిస్తాయి.సమాజ స్థాయిలో, అటువంటి సందర్భాలకు సరిగ్గా సరిపోయే సమున్నతమైన వ్యక్తిత్వాలు ఉన్న మహానుభావులు మనకి సాక్షాత్కరిస్తారు. జాతిని పునరుద్ధరించి పునరుజ్జీవనం చేసే దిశగా మార్గనిర్దేశనం చేసి సమాజాలకి కొత్త బాటల్ని ఏర్పరిచి, పునరుత్తేజాన్ని అందించి మనిషి తనని తాను కొత్తగా ఆవిష్కరించుకునేలా చేస్తారు.ఈ నిరంతరమైన పునఃసమీక్ష ప్రక్రియ, చెప్పాలంటే వంద సంవత్సరాలకి ఒకసారో రెండుసార్లో మాత్రమే జరుగుతుంది. అప్పుడు మన విలువలు, చట్టాలు, సిద్ధాంతాలు, నియమాలు అన్నీ పునఃసమీక్ష జరిగి అప్పటి కాలంలో ఉన్న అభివృద్ధికి, ప్రగతికి తగినట్లుగా యావత్ సమాజ వ్యవస్థ సర్దుబాటు అయ్యేలా చేస్తాయి. ఇది ప్రతి సమాజంలో మాత్రమే కాకుండా వ్యక్తిగత స్థాయిలో కూడా జరిగినప్పుడే ఎలాంటి ఘర్షణలు లేదా క్షీణత లేకుండా ప్రగతి మార్గంలో ప్రయాణించడం సాధ్యమవుతుంది. మానవజాతి చరిత్ర మొత్తంలో, అలాంటి మహానుభావులలో సాధారణంగా గొప్ప తత్వవేత్తలు ఉంటారు తప్ప మిగతా క్షేత్రాలవారు ఉండరు. దీనికి కారణం ఏమిటంటే అటువంటి మహోన్నత వ్యక్తులు చేసే ప్రతి చర్యలో, వారి విశ్వాసాలలో, నియమాలలో, నియంత్రణలలో, ఆచరణలో, సంప్రదాయాలలో ఒక తత్త్వం అంతర్లీనంగా ఆధారమై ఉంటుంది. అటువంటి తత్త్వవేత్తలే నిగూఢంగా దాగి ఉన్న సిద్ధాంతాల్ని అర్థం చేసుకోగలరు ఇంకా వాటిని అవలీలగా ప్రజల దృష్టికి అందించగలరు.అలాంటి వ్యక్తి సర్వేపల్లి రాధాకృష్ణన్. ఆయన తత్వవేత్త, ఉపాధ్యాయుడు, రాజనీతిజ్ఞుడు ఇంకా చాలా దిగ్గజ రచయిత. విద్యతో సహా ప్రతి రంగంలో మెరుగైన భవిష్యత్తు కోసం నిరంతర దిద్దుబాట్లు జరగాలని ఆయన సూచించారు. విద్యావంతులైన తత్వవేత్తలు మాత్రమే అర్థం చేసుకోగలరు అని జనాలు భావించే మెటాఫిజిక్స్ని సాధారణ ఆంగ్ల భాషలో ప్రజలకి అర్థమయ్యేలా చేసి, తత్వశాస్త్రం అర్థం చేసుకోవడం అనేది అంత కఠినమైన పని కాదని, చాలా సరళమైన, తార్కిక ప్రక్రియ అని నిరూపించారు సర్వేపల్లి రాధాకృష్ణన్, అది అర్థమయ్యేలా వివరించడంతో అందరికీ అది ఒక అందమైన తత్వశాస్త్రంగా అందుబాటులోకి వచ్చింది.మతం విషయానికొస్తే, విదేశీ పాలకులు తీసుకువచ్చిన మతాల మూలంగా భారతదేశంలోని ప్రధాన మతమైన హిందూ మతం అణచివేతకి గురైనప్పుడు, హిందూ మతం తనని తాను ఎలా సంస్కరించుకుందో రాధాకృష్ణన్ వివరించి చెప్పారు. అదే సమయంలో, హిందూ మతంలో లోపాలని సరిదిద్దాలని సర్వేపల్లి రాధాకృష్ణన్ సూచించారు. హైందవ మత వ్యవస్థలలో వివక్షలు, అసమానతలు లేకుండా ఆ వ్యవస్థలలో అందరికీ ప్రాతినిధ్యం కల్పించాలని సర్వేపల్లి రాధాకృష్ణన్ సూచించారు.భారతదేశంలో విద్యారంగాన్ని మార్చడంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ కీలకపాత్ర పోషించారు. తరువాత వచ్చిన విద్యా నమూనాలు, విధానాలు అన్నీ ఆయన వేసిన పునాదిపైనే నిర్మించబడ్డాయి.ఆయన అభిప్రాయం ప్రకారం, విద్య అనేది మనుషుల్ని మనుషులుగా తీర్చిదిద్దాలి ఇంకా సమాజ నిర్మాణానికి దోహదపడాలి. విద్య కేవలం వాస్తవాలు ఇంకా జ్ఞానాన్ని పొందడానికి మాత్రమే కాకుండా జ్ఞానం ఇంకా సత్యాన్ని సాధించడానికి కూడా దోహదపడాలి. (రాధాకృష్ణన్. ఎస్. ది కాన్సెప్ట్ ఆఫ్ మ్యాన్, లండన్: జార్జ్ అలెన్ అన్విన్, 1960)సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆధునికుడు కాదని, అందరికీ విద్య అందించే విషయంలో ఆయన ఉద్దేశాలు స్పష్టంగా ఉండవని అప్పుడప్పుడూ కొన్ని విమర్శలు వినిపిస్తుంటాయి. నిజం దాగదు. యూనివర్శిటీ ఎడ్యుకేషన్ కమీషన్ (1948–1949) నివేదికలో, విద్య అనేది కేవలం పాఠ్యపుస్తకాలని పఠించడం ద్వారా మాత్రమే కాకుండా చర్చల ద్వారా ఇంకా చర్యల ద్వారా నేర్చుకోవాలని సర్వేపల్లి రాధాకృష్ణన్ సూచించారు. అదే నివేదికలో, "మహిళల వెనుకబాటుతనం ఉన్నంతకాలం ఏ సమాజం సంతృప్తికరంగా అభివృద్ధి చెందదు. స్త్రీలు చదువుకోకపోతే సమాజం కూడా అజ్ఞానంతోనే ఉంటుంది" అని సర్వేపల్లి రాధాకృష్ణన్ పేర్కొన్నారు.విద్య అనేది సమాజపు సాంస్కృతిక పునాదుల్ని బలోపేతం చేయాలని సర్వేపల్లి అంటారు. అలాగే, విద్య అనేది సమాజంలోని ప్రతి పౌరుడికి కొత్త ఆలోచనలు ఇంకా బాటలు ఏర్పడేలా చేసి వారి వస్తు ఇంకా ఆధ్యాత్మిక పురోగతికి దోహదం చేయాలన్నది ఆయన వాదన. ఆయన రచనలను పరిశీలిస్తే, అవి ప్రస్తుత కాలానికి, జాతీయ విద్యా విధానానికి ఎంత దగ్గరగా ఉంటాయో అర్థమవుతుంది. ఉపాధ్యాయులంతా సమాజ ప్రగతిలో ముఖ్యమైన భాగస్వాములని విశ్వసించిన సర్వేపల్లి రాధాకృష్ణన్ కి గౌరవసూచకంగా ఆయన జన్మదినమైన సెప్టెంబర్ 5ని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం ఎంతైనా సమర్థనీయం. ఉపాధ్యాయులు సమాజానికి అద్దం వంటి వారని, అలాగే చిన్న పిల్లల వ్యక్తిత్వాలు, వారి భవితవ్యం తీర్చిదిద్దేవారని సర్వేపల్లి రాధాకృష్ణన్ అంటారు.అంతే కాదు, పాశ్చాత్య మరియు తూర్పు విద్యావిధానాలని మిళితం చేయాలని, సోక్రటిక్ పద్ధతిని విద్యావిధానంలో అవలంబించాలని, తద్వారా సమాజంలో అపారమైన విమర్శనాత్మక ఆలోచనాపరుల సమూహం ఏర్పడుతుందని సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆలోచన. జాతీయ స్ఫూర్తిని విద్యార్థులు గ్రహించగలిగితే జాతీయ తత్త్వం కూడా బలోపేతం అవుతుందన్న ఆయన సిద్ధాంతం ఇప్పటి కాలానికి కూడా చాలా అనుసరణీయం.బహుశా విద్యపై ఆయన ఆలోచనలు ప్రస్తుత కాలంలో సైతం మన దేశానికి ఎంతైనా అవసరం. ఇప్పటి జాతీయ విద్యా విధానంలో ప్రధానమైన అంశాలతో ఆయన అభిప్రాయాలు సరిపోవడం బట్టి చూస్తే, ఆయన సిద్ధాంతాలు భవిష్యత్ విద్యా విధానాలకు కూడా చాలా కీలకం అవుతాయన్నది వాస్తవం.ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, ఆయన మొదటి పుస్తకం 'ది ఫిలాసఫీ ఆఫ్ రవీంద్రనాథ్ ఠాగూర్.' దానికి కారణం భారతీయ ఆత్మకి అసలైన అభివ్యక్తి రవీంద్రనాథ్ ఠాగూర్ అని సర్వేపల్లి రాధాకృష్ణన్ విశ్వసించడమే. భారతీయ సంస్కృతి ఉన్నతికి, విద్యారంగానికి ఆయన చేసిన అమూల్యమైన కృషిని, సేవలని గుర్తిస్తూ రాధాకృష్ణన్ ని భారత ప్రభుత్వ సర్వోన్నత పౌరపురస్కారమైన 'భారతరత్న'తో సత్కరించింది. సర్వేపల్లి రాధాకృష్ణన్ తాత్విక రచనలు లక్షలాది మందికి ఎంతో అమూల్యమైనవి. ఆయన చాలా అస్పష్టమైన భావనలను వివరించడానికి స్పష్టమైన భాషను ఉపయోగించారు కాబట్టి, ఆయన రచనలు అనేక తరాల ప్రజలలో ప్రాచుర్యం పొందుతున్నాయి.నిజానికి, సరళమైన రచనలు చేయడం ద్వారా, రాధాకృష్ణన్ భారతీయ, పాశ్చాత్య తత్వశాస్త్ర సిద్ధాంతాలని సామాన్యప్రజలకు అర్థమయ్యేలా అందించ గలిగారు. రాజనీతిజ్ఞుడిగా ఆయన ఆదర్శంగా నిలిచారు. ప్రచ్ఛన్న యుద్ధంలో, అతను సోవియట్ యూనియన్లో భారత రాయబారిగా వ్యవహరించారు. అయినా కూడా సోవియట్ల ప్రధాన శత్రువులు, అమెరికన్ రాజనీతిజ్ఞులతో ఆయన స్నేహం చేయకుండా ఉండలేదు.పాశ్చాత్య దేశాలలో ఆయన చాలా ప్రఖ్యాతి పొందారు. భారతీయ ఆలోచనావిధానంపై ఆయనకు విశేషమైన సాధికారత ఉందని, తూర్పు దేశాల సంస్కృతుల గురించి వారికి బలంగా అవగాహన కల్పించే మేధావి అని పాశ్చాత్య దేశాలు గుర్తించాయి. సోవియట్లతో పాటు అమెరికన్లకు కూడా భారత దేశాన్ని దగ్గర చేసిన మొదటి వ్యక్తి ఆయనే.సమాజ వ్యవస్థల గురించి, ఆయన విద్యా విధానాల గురించి, భారతదేశ ఆధ్యాత్మిక సిద్ధాంతాల గురించి సర్వేపల్లి రాధాకృష్ణన్ చేసిన వ్యాఖ్యానాలకి వ్యతిరేకంగా చాలా విమర్శలు వచ్చాయి. అయితే ఆయన అందరినీ ఏకం చేసేవారే కానీ విభజించేవారు కాదు అనే వాస్తవాన్ని ఎవరూ కాదనలేరు.పైన పేర్కొన్న విధంగా, ఆయన మెటాఫిజికల్ సిద్ధాంతాలకీ, సామాన్య ప్రజలకీ మధ్య అంతరాన్ని తగ్గించారు. మతంలోని అసమానతల్ని ఖండించడం ద్వారా, ఆయన మతాలలో ప్రజాస్వామ్యం ఉండాలని వాదించారు. మతాచారాలలో లోపాలు సరిదిద్ది సంస్కరణలను ప్రారంభించేలా ప్రేరేపించారు. ఆయన ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల మధ్య అంతరాన్ని తగ్గించారు. భారతదేశం ఇంకా పాశ్చాత్య శక్తుల మధ్య దూరాన్ని కూడా ఆయ న తగ్గించడానికి కృషి చేశారు.అతని రచ నలు ఐక్యత, శాంతి, ప్రజాస్వామ్యం, విద్య అందించడం వం టి అంశాలని ప్రబోధి స్తాయి. ప్రతి సంవత్సరం అతని పుట్టిన రోజు ను ఉపాధ్యాయ దినోత్సవంగా గుర్తుచేసుకోవడం చాలా సముచితం.



కె.శ్రీనివాసరావు,కార్యదర్శి
కేంద్ర సాహిత్య అకాడెమి

# విద్యార్థుల ఆత్మహత్యలు అరికట్టాలి



విద్యార్థి శక్తి జాతీయ శక్తి విద్యార్థులు భవిష్యత్తు మానవ వనరులు. జాతీయ అభివృద్ధిలో బహుముఖ పాత్రను పోషించే విద్యార్థులు బలన్మరణాలకు పాల్పడటం జాతికి తీరని నష్టం. ఒకవైపు దేశంలో రైతుల ఆత్మహత్యలు మరోవైపు విద్యార్థుల ఆత్మహత్యలు సమాజానికి సవాలుగా పరిణమించాయి.ఫలితంగా శ్రామిక మార్కెట్లో నైపుణ్య వనరుల కొరత' శ్రామిక కొరత ఏర్పడి ఆర్థిక వ్యవస్థలో ఉత్పత్తి ఉత్పాదకత రంగాలపై తీవ్ర ప్రభావం చూపుతుంది. శీఘ్రతర ఆర్థికాభివృద్ధికి' సుస్థిర అభివృద్ధికి అవరోధం ఏర్పడుతుంది. ఆర్థిక వ్యవస్థలో అనేక సమస్యలకు దారి తీస్తుంది. పోలికత్వంబిర్యాంకులతత్త్వం కుటుంబ సమస్యలు ర్యాంకుల్లో పోలిక పోటీ తత్త్వం చదువుల్లో పెరుగుతున్న ఒత్తిడి 'ప్రేమ వ్యవహారాలు 'పోలికత్వం 'ఆత్మన్యూనత లక్ష్యాన్ని సాధించలేమనే బాధ'విద్యార్థులు బలవన్మరణాలకు పాల్పడడానికి ప్రధానకారణాలు. జాతీయ క్రైమ్ రికార్డుల బ్యూ రో అధ్యయనాలు గమనిస్తే దేశంలో ప్రతి గంటకు ఒకరు లేదా ఇద్దరు యువత ఆత్మహత్య చేసుకుంటు న్నారని'వీరిలోమెజార్టీ చదువుకుంటున్నటువంటి ఉన్నత విద్య ఆర్జించే విద్యార్థులు ఉండడం గమనార్హం .డిప్రెషన్– కుంగుపాటువివిధ కారణాలతో తీవ్ర ఒత్తిడికి గురై "డిప్రెషన్ "లోకి వెళ్లి కుంగుబాటు కారణంగా విద్యార్థులు మరణిస్తున్నారు.

**జాతీయ క్రైమ్ రికార్డులు..విద్యార్థుల ఆత్మహత్యలు**

జాతీయ క్రైమ్ రికార్డుల ప్రకారం నాలుగేళ్లలో దేశంలో విద్యార్థుల ఆత్మహత్యలు 33 శాతంపెరిగాయి .దేశవ్యాప్తంగా 2017 'లో 9'905 విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారు. 2020 లో 12,526మందిఆత్మహత్యలకు పాల్పడ్డారు. 2021 వచ్చేసరికి 13 '089 మందికి చేరింది. ఈ ఆత్మహత్యలకు ప్రధానకారణం ఒత్తిడి' డిప్రెషన్ ప్రధాన పాత్ర పోషించాయని విశ్లేషకులు అభిప్రాయపడ్డారు.18–30 ఏళ్ల లోపు యువతలో పెరిగిన ఆత్మహత్యలు దేశంలో 2021లో 18 ఏళ్లలోపు యువత 10' 730 మంది బలవన్మరణాలకు పాడినట్లు ఎన్ 'సి 'బి అంచనాలు తెలుపు తున్నాయి .వారిలో 864 మంది పరీక్షల్లో ఫెయిల్ అయినందుకు చనిపోయారు.18 ఏళ్ల నుంచి 30 ఏళ్ల లోపు వారు 56' 529 మంది ఆత్మహత్య చేసుకున్నారు. దేశంలో జరుగుతున్న ఆత్మహత్యల్లో 8 శాతం మంది విద్యార్థులు ఉన్నారని గణాంకాలు వెల్లడిస్తున్నాయి.విద్యార్థుల్లో డిప్రెషన్ కు కారణాలు 1)అస్థిరమైన ఆలోచనలు 2)జీవితంలో లక్ష్యాన్ని నిర్ణయించుకోకపోవడం 3)రిలేషన్షిప్స్ (ప్రేమవిఫలమై గొడవలు కావడం) 4) సరిగా చదవకపోవడం 5)పరీక్షల్లో ఫేల్ అవ్వడం. 6) చదువుకుంటే ఉద్యోగం వస్తుందో రాదో అన్న ఆందోళన 7)కుటుంబం' బంధువుల నుంచి చదువుపై ఒత్తిడి 8)భవిష్యత్తుపై మదనపడుతుండటం 9)అనారోగ్యం 10. పాలకుల తప్పుడు నిర్ణయాలు, 11. పేద, ధనికుల మధ్య వ్యత్యాసం 12. అత్యాశ కలిగి ఉండటం,13.కుల, మృతి బేధాలు, 14. వికలాంగ త్వం, 15.సాధ్యంకాని కోరికలు పెట్టుకోవడండిప్రెషన్ లక్షణాలు డిప్రెషన్ వచ్చినప్పుడు ఎవరితో కలవకుండా ఒంటరిగా ఉండటం. సరిగా నిద్ర లేకపోవడం' సరిగా. తినకపోవడం 'చిన్న విషయాలకు ఎక్కువగా ఒత్తిడికి గురి కావడం. మనసులో తెలియని ఆందోళన' చిన్న విషయాలకు భయపడటం లక్షణాలు గుర్తించవచ్చు'విద్యార్థుల ఆత్మహత్యలు ఆందోళనకరస్థాయికి చేరాయి దేశంలో విద్యార్థులఆత్మహత్యలు తీవ్ర ఆందోళనకర స్థాయికి చేరాయి.విద్యార్థులఆత్మహత్యలు జాతీయ సాధారణ రేటుకు రెండింతలు నమోదు అవుతున్నాయి. విద్యార్థులు' విద్యార్థినుల్లో ఆత్మహత్యలు దాదాపు సమానంగాఉండటం గమనార్హం. జాతీయ నేర గణాంక రికార్డుల బ్యూరో (ఎన్' సి " ఆర్ 'బి) నివేదిక ఆధారంగా ఇంటర్నెట్ క్రైమ్ కంప్లైంట్ సెంటర్ 'ఐసి3 అనే స్వచ్ఛంద సంస్థ విద్యార్థుల ఆత్మహత్యలు భారత్ ను వణికిస్తున్న – మహమ్మారి పేరిట చేసిన అధ్యయన వివరాలు ఇటీవల వెల్లడించడం జరిగింది.( ఐ సి3) స్వచ్ఛంధ సంస్థ ప్రపంచ వ్యాప్తంగా ఉన్నతపాఠశాలలో వాటి నిర్వాహకులు ఉపాధ్యాయులకు మార్గదర్శకత్వంతో పాటు సలహాలు సూచనలు ఇస్తూ ఉంటుంది. ఈ సంస్థ అధ్యయనం ప్రకారం రెండు దశాబ్దాలుగా మనదేశంలో సాధారణ ఆత్మహత్య రేటు 2 శాతం నమోదైయిందని. అయితే విద్యార్థుల ఆత్మహత్యలు రేటు 4 శాతం ఉండటం ఆందోళనకరం అని వీరి ఆత్మహత్యలు ఈ స్థాయిలో ఉండటం ఆందోళన కలిగిస్తుంది. విద్యార్థుల ఆత్మహత్యలు ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో మానవ వనరుల కొరత ఏర్పడే ప్రమాదం ఉంది. భారీగాపెరిగిన బలన్మరణాలు ముఖ్యంగా గత రెండు దశాబ్దాలుగా బలవన్మరణాలు భారీగా పెరుగుతున్నాయి. 2022లో విద్యార్థుల మొత్తం ఆత్మహత్యల్లో బాలలు/ యువకులవి 53% ఉన్నాయి. 2021 2022వ మధ్య వీరివి 6శాతం తగ్గగా విద్యార్థినుల ఆత్మహత్యలు 7 శాతం పెరిగాయి.గత దశాబ్ద కాలంగా 0– 24 ఏళ్ల మధ్య వయసున్న వారి జనాభా 58.20 కోట్ల నుంచి 58 .10 కోట్లకు తగ్గింది. ఇదే సమయంలో విద్యార్థుల ఆత్మహత్యలు 6'654 నుండి 13'044కుపెరిగాయి.మహారాష్ట్ర' తమిళనాడు 'మధ్యప్రదేశ్ రాష్ట్రాలు మొదటి మూడు స్థానాలు ఉన్నాయి. తరుచూ వార్తలు ఉండే రాజస్థాన్ మాత్రం 10వ స్థానంలో నిలిచింది. మొత్తం ఆత్మహత్యల్లో 29 శాతం దక్షిణాది రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాల్లో జరిగినట్లు సర్వేలో వెల్లడైంది.కౌన్సిలింగ్ కేంద్రాల ఏర్పాటు డిప్రెషన్ కు గురైన విద్యార్థులు కౌన్సిలింగ్ సహాయ కేంద్రాల ద్వారా రోజు వారి జీవితంలో మార్పులు చేసుకోవచ్చు జీవనశైలిలో మార్పుజీవనశైలిలో మార్పు పొద్దున్నే లేచి ధ్యానం చేయడం ఏదో ఒక ఆక్టివిటీ చేయడం ఒక రోజు ఏం చేయాలనే అంశాల జాబితా తయారు చేసుకోవడం. ఖాళీగా ఉండకుండా చూడడం. ఆత్మహత్యలకు సంబంధించిన ఆలోచనలు అదుపులో పెట్టుకోవడం. ఆత్మహత్యల కోరిక వచ్చినప్పుడు దాన్ని మళ్లించడానికి ఏదో పని చేయడం. స్నేహితులకు ఫోన్ చేయడం. వ్యాయామం చేయడం మొదలగు వాటి ద్వారా డిప్రెషన్ నుండి బయటపడవచ్చు. సామాజిక సాంస్కృతిక కార్యక్రమాల్లో క్రియాశీలక భాగస్వామ్యాన్ని పొందడం. క్రీడలు పాఠ్యాంశంగా ప్రవేశ పెట్టాలి కేంద్ర ప్రభుత్వం నూతన విద్యా విధానంలో భాగంగా ప్రతి విద్యా సంస్థలో క్రీడలను తప్పనిసరి పాఠ్యాంశంగా చేర్చాలి .క్రీడల్లోవిద్యార్థులు భాగస్వాములయ్యేవిధంగా ప్రోత్సహించాలి. క్రీడల్లో పాల్గొనడం ద్వారా పోటీస్ఫూర్తి ' ఆత్మస్థైర్యం లక్ష్యసాధన కాంక్ష చదువు పట్ల శ్రద్ధ పట్టుదలను బలోపేతం చేస్తుంది. సమిష్టి తత్త్వం 'సంఘటన కాంక్ష సోషల్ లైఫ్ అలవడుతుంది. క్రీడలువిద్యార్థులఆత్మహత్యలను నివారించడంలో దోహదపడతాయి.మహనీయుల చరిత్రను పాఠ్యాంశంగా ప్రవేశపెట్టాలి మహనీయుల 'చరిత్ర వారి జీవిత విశేషాలను విద్యార్థులకు పాఠ్యాంశంలో ప్రవేశపెట్టి విద్యార్థుల్లో భవిష్యత్తు గమ్యం ధ్యేయం నిర్ధారించుకునే వాతావరణాన్ని సృష్టించి లక్ష్యసాధనకు కృషిచేసే విధంగా పురికొలిపి దృఢమైన సంకల్పం మానసిక భావనవిద్యార్థుల్లో పెంపొందించే విధంగా వారానికి ఒకసారి విద్యాసంస్థల్లో స్వాతంత్ర సమరయోధుల చరిత్ర వారి జీవిత గాథలు సంఘటనలపై ఉపన్యాసాలు ఏర్పాటు చేయాలి. సామాజిక మానవీయ శాస్త్రాల అధ్యయనం ప్రభుత్వంన్విద్యా సంస్థల్లో సామాజిక మానవీయ శాస్త్రాల అధ్యయనాన్ని ప్రవేశ పెట్టాలి. సమాజ ఆర్థిక సమస్యల పై అవగాహన ఏర్పడి సామాజిక బాధ్యత ఇనుమడిస్తుంది.విద్యాసంస్థల్లో మానవీయ విలువలు ఆధ్యాత్మికత నాగరికత సంస్కృతి పర్యావరణ రక్షణ తప్పనిసరి పాఠ్యాంశంగా చేర్చాలి.మార్కుల పోటీతో పిల్లలపై ఒత్తిడి తేవద్దుమార్కుల పోటీలో గెలవలేక కుటుంబం సమాజం నుంచి ఒత్తిడి భరించలేక విద్యార్థులు ప్రాణాలు తీసుకుంటుండట తీవ్ర దిగ్భ్రాంతికరం .విద్య అనేది ప్రతి ఒక్కరిలో దాగి ఉండే సహజ సిద్ధమైన మేధాశక్తిని వెలికి తీసేలా ఉండాలి .కానీ తీవ్రమైన పోటీ తత్వంతో వారి సామర్థ్యాన్ని అణిచి వేసేలా ఉండకూడదు. మన పిల్లలు పూర్తిస్థాయిలో వికసించి తమకిష్టమైన భిన్న రంగాల్లో ముద్ర వేసినప్పుడే గొప్ప దేశాన్ని నిర్మించగలరు. సమాజము' తల్లిదండ్రులు' విద్యా వ్యవస్థ' విద్యపై తమ దృక్కోణాన్ని మార్చుకోవాలి.కౌన్సిల్ కేంద్రాలు ఏర్పాటు 2009లో తెలంగాణ ఉద్యమం జరుగుతున్న సమయంలో విద్యార్థులు చదువుకు దూరమై తీవ్ర ఒత్తిడికి గురైనారు భవిష్యత్తుపై ఆందోళన చెందుతూ ఆత్మహత్యలకు యత్నించారు. ఆ సమయంలో విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇచ్చి ఆత్మహత్యల ఆలోచన నుంచి బయటపడేట్లు కౌన్సిలింగ్ సెంటర్ కృషి చేసింది. కొన్ని వేల మందికి కౌన్సిలింగ్ ఇచ్చి వారి ఆలోచనలు మార్చడం జరిగింది. నూతన విద్యా విధానం సంస్కరణలుకేంద్ర 'రాష్ట్ర ప్రభుత్వాలు నూతన విద్యా విధానంలో విద్యార్థి లో నిగూఢమైన ప్రతిభను వెలికి తీసే ఉత్సాహవంతమైన వాతావరణాన్ని కల్పించే బోధన అభ్యసన పద్ధతుల్లో సమూల సంస్కరణలు ప్రవేశ పెట్టాలి. పాఠ్యాంశాల్లో పాజిటివ్ ఆలోచనలు కలిగించే పాఠ్యాంశాలు పెట్టాలి. విద్యతోపాటు ఉపాధి కలిగించే పనులు నేర్పిస్తూనే వేతనాలు అందించాలి. విలువలు బోధన చేయాలి. భవిష్యత్తులో ఉపయోగపడే అంశాలు బోధించాలి. విద్యార్థి దశలో కూడా బతుకు భరోసా కలిగించాలి. అన్ని విద్యాలయాల్లో క్రీడలు, వ్యాయామం ఉండాలి. ప్రతి విద్యార్థికి శ్రమ జీవనం అలవాటు పడేవిధంగా శిక్షణ ఇవ్వాలి. దేశవ్యాప్తంగా ఒకే విద్యావిధానం అమలు చేయాలి. ప్రభుత్వ, ప్రైవేట్ అని తేడా ఉండొద్దు.ఖర్చులతో పేదరికంతో ఆత్మ న్యూనతకు గురై ఆత్మహత్యలకు పాల్పడిన సందర్భాలెన్నో.పేదవారికైనా, ధనవంతులకైనా ఒకే విద్యావిధానం ఉండాలి.విద్య, వైద్యం ప్రభుత్వ ఆధీనంలో ఉండాలి. ప్రైవేట్ ఉండరాదు. విద్యార్థులసర్వతోముఖాభివృద్ధి కేంద్రంగా విద్యాసంస్థలు విద్యార్థులసర్వతోముఖాభివృద్ధి కేంద్రం గా విద్య బోధన పాలన వ్యవస్థలో సమగ్ర సంస్కరణలకు చేపట్టాలి. విద్యాసంస్థల్లో క్రీడాప్రాంగణాలు' లైబ్రరీ 'సాంస్కృతిక సాహిత్య కార్యక్రమాలను నిరంతరం కొనసాగించే కార్యాచరణ ప్రణాళికలను ప్రభుత్వాలు ప్రవేశపెట్టాలి. యువతలో నైపుణ్యాభివృద్ధి ఉపాధిదోహక నూతన కోర్సులను ప్రవేశపెట్టాలి.

నేదునూరి కనకయ్య

# ఉపాధ్యాయునిగా కలెక్టర్ హరేంధిర ప్రసాద్

**విద్యార్థుల పరిజ్ఞానంపై విభిన్న ప్రశ్నలు...**

**విశాఖపట్టణం, సెప్టెంబర్ 4 (ఆంధ్రపత్రిక):** విద్యార్థుల కనీస పరిజ్ఞానంపై కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, విభిన్న రీతిలో విద్యార్థులను ప్రశ్నించారు. భీమిలి మండల పరిధిలో ఉన్న చిట్టివలస జడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించిన కలెక్టర్ హరేంధిర ప్రసాద్ ఉపాధ్యాయ అవతారమెత్తారు. విద్యార్థులకు బోధించే పాఠ్య పుస్తకాన్ని చేతబట్టి విద్యార్థులను విభిన్న ప్రశ్నలు వేశారు. ప్రస్తుతం అమలు చేస్తున్న కరిక్యులమ్‌ను మరింత పటిష్టంగా అమలు చేయాలని, వారిలో సాఫ్ట్ స్కిల్స్ పెరిగేలా కృషి చేయాలని విద్యాశాఖ అధికారులకు, ఉపాధ్యాయులకు సూచించారు. మధ్యాహ్న భోజన పథకం, సీబీఎస్ఈ విధానం అమలు, అక్కడ కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. ఈ క్రమంలో పది, ఆరో తరగతి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. వివిధ సబ్జెక్టులను బోధించి దానిపై విద్యార్థులను విభిన్న కోణాల్లో ప్రశ్నించారు. పదో తరగతి బాలుర సెక్షన్ కు వెళ్లి ఫిజిక్స్ బోధించిన కలెక్టర్ రిఫ్లక్షన్ అనే అంశంపై పాఠం చెప్పారు. అనంతరం సంబంధిత అంశంపై విద్యార్థులను ప్రశ్నించి సమాధానాలు రాబట్టారు. సీబీఎస్ఈ విధానం ఎంత వరకు దోహదపడుతుందో పరిశీలించారు. అనంతరం పదో తరగతి బాలికల సెక్షన్కు వెళ్లిన ఆయన అక్కడ విద్యార్థులతో మాట్లాడారు. సోషల్ సబ్జెక్టును బోధించి అందులో ప్రశ్నలు సంధించారు. అలాగే అదే పాఠశాలలోని ఆరో తరగతి



చదువుతున్న చిన్నారులతో మాట్లాడిన కలెక్టర్ పలు అంశాలపై కుశల ప్రశ్నలు వేశారు. జాగ్రఫీ సబ్జెక్టును బోధించిన ఆయన విభిన్న కోణాల్లో ప్రశ్నలు సంధించి సమాధానాలు రాబట్టారు. విద్యార్థులు కరిక్యులమ్ ను అనుసరించటంతో పాటు క్రీడలకు సమయం కేటాయించాలని, మానసిక ఉల్లాసం పొందేలా కొన్ని ప్రక్రియలు చేయాలని సూచించారు. అనంతరం పాఠశాల పరిసరాల్లో కలియ తిరిగిన ఆయన పలు తరగతి గదులను, మధ్యాహ్న భోజనం పథక శాలను సందర్శించారు. ఆయన వెంట జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్. చంద్రకళ, ఉపాధ్యాయులు, ఇతర అధికారులు ఉన్నారు.

## పర్యావరణ రక్షణకు మట్టి గణపతిప్రతిమలను పూజించాలి




**కె.కోటపాడు, సెప్టెంబర్ 4 (ఆంధ్రపత్రిక):** ప్రతిఒక్కరూ మట్టి గణపతి ప్రతిమలను పూజించడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని మండల విద్యా శాఖ అధికారులు కూనిరెడ్డి సత్యనారాయణ, డి.వి.డి. ప్రసాద్ అన్నారు. స్వచ్ఛత పక్వాడ్ కార్య క్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణపై ప్రజలను చైతన్య పరిచేందుకు ఇక్కడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు బుధవారం ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రం కె.కోటపాడు మూడు రోడ్ల కూడలిలో మానవహారం ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎం.ఇ.ఒ.లు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడు సామాజిక బాధ్యతగా స్వీకరించాలన్నారు. జల కాలుష్య నివారణకు రానున్న వినాయక చవితికి అందరూ మట్టి గణపతి ప్రతిమలనే పూజించాలని నినాదాలు పలికారు. ఈ సందర్భంగా విద్యార్థులు మట్టితో తయారుచేసిన వినాయక విగ్రహాలను ర్యాలీలో ప్రదర్శించారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు ఎస్.వి.పద్మావతి ఆధ్వర్యంలోజరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక అసిస్టెంట్ సబ్-ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వుల్లూరి అప్పారావు, ఉపాధ్యాయులు బోకం ఎర్నాయుడు, మండల మురళీకృష్ణ, మల్లాది కామేశ్వరరావు, కె.ఈశ్వరరావు, పుట్ట నారాయణ, కె.విజయలక్ష్మి, బి.వి.రామలక్ష్మి, ఆర్.లక్ష్మి, ఎన్.పద్మావతి, కె.సుజాత, ఎ.వి.రమణమ్మ, ఇ.వి.భవాని, వై.బి.ఎల్. మాణిక్యాంబ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన హరికథా కాలక్షేపం



**అనకాపల్లి, సెప్టెంబర్ 4 (ఆంధ్రపత్రిక):** శ్రీ గౌరీ పంచాయతన దేవాలయంలో ఆలయ మండపం లో తిరుపతి వాస్తవ్యురాలు , శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మ ప్రచార పరిషత్ కళాకారిణి,గాన కోకిల హరికథ సామ్రాజ్ రాణి సువర్ణహ స్తాకంకణా ఘన సన్మాన గ్రహీత డాక్టర్ వనారస విజయ కుమారి భాగవతారిణిచే శ్రీ మత్ మహా భారతం ఆఖరి ఘట్టంతో మంగళవారం రాత్రి తో పూర్తయింది. వర్తక సంఘం అధ్యక్షులు కొణతాల లక్ష్మీనారాయణ (పెదబాబు), ఆలయ కమిటీ సభ్యులు, ఆమెను, వాయిద్య కళాకారులను, ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. నెల రోజులపాటు మహాభారతాన్ని కళ్ళకు కట్టినట్టు విధంగా హరికథా ద్వారా భక్తులకు వినిపించారు. ప్రతిరోజు సుమారు 200 మంది భక్తులు రెండు గంటలపాటు హరికథ చెప్పడం ద్వారా భక్తులు ను ఆకర్షించారు అన్నారు. నేటి తరం యువతీ యువకులు కూడా పురాణాల గురించి తల్లిదండ్రులు తెలియపరచాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో. శ్రీ గౌరీ సేవా సంఘం అధ్యక్షుడు కర్రి సన్యాసి నాయుడు, కార్యదర్శి బొడ్డేడ రామసత్యనారాయణ, కోశాధికారి శరగడం జగదీష్, ఆళ్ల మహాలక్ష్మి నాయుడు, మళ్ల సూర్య ప్రకాష్ రావు, పాలకవర్గ సభ్యులు.

## జిల్లా పరిషత్ నిధులు నుండి రూ.5 లక్షలతో గ్రావెల్ రోడ్డు, లక్ష రూపాయలుతో హ్యాండ్ బోరు మంజూరు

**మునగపాక, సెప్టెంబర్ 4 (ఆంధ్రపత్రిక):** మునగపాక గ్రామం జగనన్న కాలనీ నందు ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డు పూర్తిగా ధ్వంసం అయినది. అందువలన కాలనీ వాసులు స్థానిక నాయకులను సంప్రదించగా బుదవారం ఉదయం సందర్శించి, అక్కడ పరిస్థితులను చూసి జిల్లా పరిషత్ నిధులు నుండి 5 లక్షల రూపాయలు గ్రావెల్ రోడ్డు మరియు లక్ష రూపాయలతో హ్యాండ్ బోరు మంజూరు చేసి తక్షణం పనులు మొదలుపెట్టేలా చేస్తానని మునగపాక మండల జ.డ్పి.టి.సి. పెంటకోట స్వామి సత్యనారాయణ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వైకాపా అధ్యక్షులు ఆడారి అచ్చియ్యనాయుడు, గ్రామ సర్పంచ్ దిమ్మల అప్పారావు, ఎం.పీ.టీ.సీ. బోడకుర్తి గణేష్, గ్రామ



వైయస్సార్ పార్టీ అధ్యక్షులు బొడ్డేడ మహేష్, ఎలమంచిలి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పిల్లి అప్పారావు, పోలవరపు రమణ ప్రసాదు, కాలనీవాసులు పాల్గొనడం జరిగినది.

## కలెక్టర్ చేతుల మీదుగా చిన్నారికి అన్నప్రాసన

**గర్భిణులకు పోషణ కిట్లు అందజేత**



**విశాఖపట్టణం, సెప్టెంబర్ 4 (ఆంధ్రపత్రిక):** భీమిలి మండలం చిట్టివలసలోని అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. అక్కడున్న చిన్నారుకి కలెక్టర్ చేతుల మీదుగా అన్నప్రాసన చేశారు. సేవలను, స్థానిక పరిస్థితులను పరిశీలించారు. పిల్లల సంఖ్య, వారికి కల్పిస్తున్న కనీస సౌకర్యాలపై నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో గర్భిణులకు కలెక్టర్ చేతుల మీదుగా పోషణ కిట్లను అందజేశారు. నెలల చిన్నారికి ఐసీడీఎస్ అధికారులతో కలిసి అన్నప్రాసన చేసిక క్రమంలో ఆయా చిన్నారి తల్లి సంతోశించారు. ఈ పర్యటనలో భాగంగా అంగన్వాడీ కేంద్రం ద్వారా అందుతున్న సేవలపై ఆరా తీసిన కలెక్టర్ రికార్డులను తనిఖీ చేశారు. కేంద్రాన్ని మంచిగా నిర్వహించాలని, సకాలంలో గర్భిణులకు, చిన్నారులకు పౌష్టికాహారం అందించాలని నిర్వాహకులను ఆదేశించారు. ఆయన వెంట ఐసీడీఎస్ పీడీ జయదేవి, ఇతర అధికారులు ఉన్నారు.

## బాలికల భద్రత దృశ్య ఉమెన్ సేఫ్టీ సెల్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్



**అనకాపల్లి,సెప్టెంబర్ 4 (ఆంధ్రపత్రిక):** అనకాపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఎం.దీపిక ఆధ్వర్యంలో బుధవారము మహిళలు, బాలికలకు భద్రతకు ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేసి కలెక్టర్ విజయ కృష్ణన్ ఐఏఎస్ నేడు ప్రారంభోత్సవం చేశారు. ఈ సెల్ అనకాపల్లి మహిళా పిఎస్ అనుబంధంగా పనిచేస్తుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శులతో మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలో మినిస్టర్ కలెక్టర్, ఎస్పీ మరియు జాయింట్ కలెక్టర్ మహిళలుగా ఉండడం ప్రత్యేకత సంతరించు కుందన్నారు. మహిళా సాధికారత సాధించేందుకు ఇటువంటి మంచి కార్యక్రమంలో భాగస్వామి అయినందుకు సెయింట్ గోబిన్ సంస్థను అభినందించారు. మహిళపై జరిగే గృహహింస, చైల్డ్ మ్యారేజ్ తదితర నేరాలను అరికట్టేందుకు మరియు ప్రజల్లో మార్పు తెచ్చేందుకు అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని జి.ఎం.ఎస్.కె లకు తెలిపారు. ఈ సందర్భంగా మహిళలపై జరిగే నేరాలకు సంబంధించి ప్రచార పోస్టర్లను జిల్లా ఎస్పీ, సెయింట్ గోబిన్ సంస్థ ప్రతినిధులు గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శి లకు అందజేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ స్కూల్స్, కాలేజ్ లు మరియు మహిళలు పనిచేసే ప్రదేశాల్లో మహిళా చట్టాలైన పోక్సో యాక్ట్, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, ర్యాగింగ్, మరియు ఈవ్ టీజింగ్, గృహహింస మరియు సైబర్ క్రైమ్స్ తదితర చట్టాలపై ప్రచార వాహనం ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మహిళలకు కౌన్సిలింగ్ నిర్వహించడం, బాధిత మహిళలకు ధైర్యాన్నిచ్చి మార్గదర్శకత్వం అందించడం జరుగుతుందన్నారు. మహిళల భద్రత సమస్యలపై ఇతర శాఖల సమన్వయంతో పనిచేయడం జరుగుతుందన్నారు. అలాగే జిల్లాలో సున్నితమైన ప్రాంతాల్లో మహిళలు, బాలికలు వేధింపులకు, హింసకు గురి అయ్యే ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాల్లో పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు.అత్యవసర సమయాల్లో మహిళలకు, విద్యార్థిని లకు హింస మరియు ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ లకు గురయ్యే వారికి మహిళా పోలీసులు బాసటగా నిలిచి తక్షణ సహాయం అందించడం జరుగుతుందన్నారు. బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని, తరచూ ఇటువంటి ఘటనలు జరిగే ప్రదేశాలు, వ్యక్తులను గుర్తించి నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.మహిళా పోలీసులకు సంబంధిత నిపుణులతో శిక్షణ ఇచ్చి మహిళలకు భరోసా కల్పించడం జరుగుతుందని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తెలిపారు. ఇటువంటి మంచి కార్యక్రమానికి సెయింట్ గోబిన్ సంస్థ కంప్యూటర్లు, ప్రింటర్లు తదితర సామాగ్రికి సి.ఎస్.ఆర్ నిధుల ద్వారా సహకారం అందించి తద్వారా మహిళలు మరియు బాలికల రక్షణకు ఇది ఎంతో ఉపయుప్తంగా ఉంటుందని తెలియజేశారు. ఈ సందర్భంగా సెయింట్ గోబిన్ సంస్థ అచ్యుతాపురం, ప్లాంట్ హెడ్ సర్వన్ కుమార్, ప్లాంట్ హెచ్.ఆర్ మేనేజర్ శివప్రసాద్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం.దేవప్రసాద్, ఇన్స్పెక్టర్లు చంద్రశేఖర్, కె.లక్ష్మణమూర్తి, ఎస్. లక్ష్మణమూర్తి, వినోద్ బాబు, ఎస్సైలు రఘువర్మ, యమున మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వరద బాధితులకు సహాయంగా 4500 మందికి ఆహార ప్యాకెట్స్



**ద్వారకాతిరుమల, 4 ఆగస్టు (ఆంధ్రపత్రిక):** ద్వారకాతిరుమల గ్రామం శ్రీ వైష్ణవి ఫంక్షన్ హాల్ నందు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నాయకుల ఆధ్వర్యంలో విజవాడవాడ వరద బాధితులకు సహాయార్థం సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గోపాలాపురం శాసన సభ్యులు మద్ది పాటి వెంకటరాజు వారి పిలుపు మేరకు వైష్ణవి ఫంక్షన్ హాల్ నందు ఎన్డీఏ కూటమి పార్టీ కుటుంబ సభ్యులు.చెలికాని.సోంబాబు ఇమ్మడి రత్నాజీ,కూరాకుల బుజ్జి యాదవ్, రేవూరి వెంకటేశ్వరరావు వారి సౌజన్యంతో 4500మందికి ఆహార ప్యాకెట్స్ విజయవాడకు పరిసర ప్రాంతాలకుపంపడానికి సిద్ధం చేసి వాహనాల ద్వారా పంపించారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం జనసేన పార్టీ ఇంచార్జి దొడ్డిగర్ల సువర్ణ రాజు, వాణిజ్య విభాగం అధ్యక్షులు. ఇమ్మడి రత్నాజీ, జిల్లా కార్యదర్శి కూరాకుల బుజ్జి యాదవ్ ఇతర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## స్పందించే హృదయం సంస్థ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమల పంపిణీ




**మునగపాక, సెప్టెంబర్ 4 (ఆంధ్రపత్రిక):** స్పందించే హృదయం సంస్థ ఆధ్వర్యంలో గణపర్తి గ్రామంలో మట్టి వినాయక ప్రతిమల పంపిణి మరియు అవగాహనా కార్యక్రమం ర్యాలీ జరిగినది. సంస్థ ప్రతినిధులు ఎస్.తమ్మిరాజు, కె.వి.రమణ మాట్లాడుతూ విద్యార్థులలో, తల్లి దండ్రులలో, కలుషిత రంగులతో తయారైన బొమ్మలను నీటిలో నిమజ్జనం చేయడం వల్ల కలిగే వాయు, జల, భూమి కాలిష్యం వివరిస్తూ వాటి స్థానంలో మట్టి ప్రతిమలను మాత్రమే నిమజ్జనం చేయాలని 400 మట్టి ప్రతిమలను పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు కె.ఎల్.ఎన్.స్వామి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గోదావరి వరదల ప్రాంతాలను పర్యటించిన అమలాపురం డివిజనల్ పంచాయతీ అధికారి



**అయినవిల్లి,సెప్టెంబర్ 4 (ఆంధ్రపత్రిక):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం డివిజనల్ పంచాయతీ అధికారి బొజ్జి రాజు గోదావరి ముంపు ప్రాంతములను ముందు జాగ్రత్తలు తీసుకుని నిమిత్తం పర్యటించారు. అయినవిల్లి మండలం వీరవల్లిపాలెం మరియు లంక గ్రామంలో గోదావరి వరద ప్రాంతములను మరియు ముంపు ఏరియాలను పర్యటించి పంచాయతీ కార్యదర్శులకు తగు సూచనలు ఇచ్చినారు. ముఖ్యంగా వాతావరణ శాఖ వారు అధిక స్థాయిలో వర్షములు కురుస్తాయని మరియు ఎగువ ప్రాంతంలో కురిసిన వర్షములకు భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం పెరుగుతుందని కాబట్టి లంక గ్రామ ప్రజలు ,ప్రభుత్వ సిబ్బంది జాగ్రత్తగా ఉండి ఎటువంటి ప్రాణనష్టము, పశు నష్టము రాకుండా ప్రభుత్వ అధికారులతో, స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ సేవలు అందించాలని తెలిపినారు.

జిల్లా కలెక్టర్ వారు గోదావరి వరద పెరిగే సూచనలు ఉన్నందున పల్లపు ప్రాంతంలో ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలని మరియు అధిక వర్షములు వలన వల్లపు ప్రాంతంలోకి నీరు వచ్చే పరిస్థితి ఉంటుంది కాబట్టి ప్రజలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ ఉద్యోగులు మానవతా దృక్పథంతో సేవలు అందించాలని తెలిపినారని, పురాతన గృహములు మరియు విద్యుత్తు పోల్స్ వద్ద, ప్రాచీన వృక్షముల వద్ద ప్రజలు సంచరించవద్దని, ప్రమాదంలు జరిగే పరిస్థితులు ఏర్పడకుండా జాగ్రత్తగా ఉండాలని తెలిపినారు. ముందు జాగ్రత్తగా ప్రజలకు మంచినీరు అందుబాటులో ఉంచు కోవాలని, అంటువ్యాధులు వ్యాపించకుండా గ్రామాల్లో శానిటేషన్ కార్యక్రమాల్ని నిర్వహించాలని తెలిపినారు. పంచాయతీ విస్తర ణాధికరి వాణిశ్రీ, కార్యదర్శులు గరిమెళ్ళ రవి, రామచంద్రరావు, సూర్యనారాయణ మూర్తి, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## సదరం క్యాంప్‌పై కొణతాల ఆగ్రహం



**అనకాపల్లి, సెప్టెంబర్ 4 (ఆంధ్రపత్రిక):** ఎన్టీఆర్ ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారము ఏర్పాటు చేసిన వికలాంగుల గుర్తింపు క్యాంపు నిర్వహణపై శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎటువంటి సదుపాయాలు ఏర్పాటు చేయకుండా జిల్లా వ్యాప్తంగా ఉన్న వికలాంగుల గుర్తింపు క్యాంపును ఒకేరోజు ఏర్పాటు చేయటంతో పెద్ద ఎత్తున వికలాంగులు విచ్చేశారు. దీంతో అనకాపల్లి ప్రభుత్వ ఆసుపత్రి కిక్కిరిసిపోయింది ఎటువంటి సమాచారం ఇవ్వకుండా ఇతర శాఖలతో సమన్వయం లేకుండా ప్రజాప్రతినిధులకు తెలియజేయకుండా క్యాంప్ ఏర్పాటు చేయడం పట్లఅధికారులు నిలదీశారు. వెంటనే జిల్లా అధికారులతో మాట్లాడారు క్యాంపు ను రద్దుచేసి మూడు మండలాలకు ఒకసారి క్యాంపు ఏర్పాటు చేయాలని సూచించారు. దానికి అధికారులు స్పందించి మూడు మండలాలకు ఒక రోజు చొప్పున సదరు క్యాంపు ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారు అంతేకాకుండా అందుకు అవసరమైన షెడ్యూల్ విడుదల చేశారు. ఎన్టీఆర్ స్టేడియంలో ఏర్పాటు చేయాలని దానికి అవసరమైన ఖర్చులు తాను భరిస్తానని కూడా హామీ ఇచ్చారు కార్యక్రమంలో రామకృష్ణతో పాటు మాజీ శాసనసభ్యులు గోవింద సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రామస్వామిపేటలో నేడు గ్రామసందర్శన కార్యక్రమం

**- ఎంపీడీఓ పట్నాయక్**



**వేపాడ, సెప్టెంబర్ 4 (ఆంధ్రపత్రిక):** మండలంలోని రామస్వామిపేట గ్రామంలో గురువారం గ్రామ సందర్శన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మండల అభివృద్ధిశాఖ అధికారి పట్నాయక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు,ప్రజా ప్రతినిధులు,అందరూ పాల్గొనాలని ఆయన తెలిపారు.

## జనసైనికుడికి సంతాపం వ్యక్తం చేసిన జనసైనికులు



**ద్వారకాతిరుమల, 4 ఆగస్టు (ఆంధ్రపత్రిక):** ద్వారకాతిరుమల గ్రామానికి చెందిన జనసైనికుడు పోసి బాబు మృతి మృతికి సంతాపం వ్యక్తం చేసిన జనసైనికులు అతని కుటుంబానికి లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. గోపాలపురం నియోజకవర్గం ఇంచార్జ్ దొడ్డికర్ల సువర్ణ రాజు చేతుల మీదుగా మృతుడి సోదరుడికి పోస్ట్ ఆఫీస్ డిపాజిట్ బుక్స్ బుధవారం అందజేయడం జరిగింది. మృతుడు పోసి బాబు కుటుంబానికి పోలీసు వారు 55000 అందజేయగా జనసేన పార్టీ ఇన్చార్జి సువర్ణ రాజు 5000, ద్వారకా తిరుమల గ్రామానికి చెందిన జనసేన పార్టీ నాయకుడు శివకుమార్ పదివేల రూపాయలు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు దాకారపు నరసింహమూర్తి 5000 రూపాయలు, పార్టీ ఉపాధ్యక్షులు చిలుకూరి ఫణి 5000 రూపాయలు, ద్వారకాతిరుమల గ్రామానికి చెందిన జనసేన పార్టీ నాయకులు కోపల్లి గోపి ఐదువేల రూపాయలు, తరగల శ్రీనివాసరావు 5000 రూపాయలు, రామన్నగూడెం జనసేన పార్టీ నాయకులు జుత్తుగా శ్రీనివాసరావు 5000 రూపాయలు, జి కొత్తపల్లి జనసేన పార్టీ అధ్యక్షుడు మధుబాబు, జనసేన పార్టీ నాయకులు తోటకూర నాగేశ్వరరావు, రెడ్డి వెంకటేశ్వరరావు తదితరులు 5000 రూపా యలు కలిపి లక్ష రూపాయలు మృతుడు కుమార్తె పేరుతో డిపాజిట్ చేసి పుస్తకాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇన్చార్జి సువర్ణ రాజు మాట్లాడుతూ మృతుడి కుటుంబా నికి ఎప్పుడు జనసేన పార్టీ అండగా ఉంటుందన్నారు. మృతుడి కుమార్తె ను బాగా చదివించి మంచి ప్రయోజకురాలుగా తీర్చిదిద్దారని సూచిం చారు. ఏదైనా అవసరమైతే పార్టీ నాయకులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు అంజి బా బు, జనసేన నాయకులు కోపల్లి తులసి, మండల పార్టీ ఉపాధ్యక్షులు వీరేంద్ర, కేసురెడ్డి శేఖర్ తదితర జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆంధ్రపత్రిక
జిల్లాలకు విలేఖరులు కావలెను
స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం - 1914
తూర్పు, పశ్చిమ గోదావరి, కోనసీమ, కాకినాడ జిల్లాల్లోని రూరల్ అర్బన్ అన్నింటికి విలేఖర్లు కావలెను.
అన్ని నియోజకవర్గాలకు, మండలాలకు, ఆర్‌సీ ఇన్చార్జ్‌లు, రిపోర్టర్‌లు, స్టాఫ్ రిపోర్టర్‌లు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు
9849998069, 8639287624

# గణేష్ ఉత్సవాల్లో అశ్లీల డాన్సులు నిషేధం

**- జిల్లా ఎస్పీ ఎం.దీపిక**



**అనకాపల్లి,సెప్టెంబర్ 4 (ఆంధ్రపత్రిక):**ఈ నెల 7న జరగనున్న వినాయక చవితి పండుగ సందర్భంగా జిల్లాలో ఏర్పాటు చేసుకొనే గణేష్ పందిళ్ళు, మండ పాలు ఏర్పాటుకు తప్పనిసరిగా సంబంధిత శాఖల నుండి అనుమతులు తీసుకోవాలని జిల్లా ఎస్పీ ఎం.దీపిక వినాయక ఉత్సవాలను శాంతియుతంగా ఎటువంటి అల్ల ర్లు, ఘర్షణలకు తావులేకుండా నిర్వహించు కోవడానికి పోలీసుశాఖ కు ప్రజలందరూ సహకరించాలన్నారు. వినాయక ఉత్సవాలు నిర్వ హించబోయే వారు ముందుగా కమిటీగా ఏర్పడి, అనుమతులు పొందాలన్నారు. ఉత్సవాల నిర్వహణలో ప్రతీ ఒక్కరూ మత సామర స్యాన్ని పాటించాలని, ఇతర మతాల వారికి ఎటువంటి ఇబ్బందులు గురి చేయకుండా కమిటీ సభ్యులు బాధ్యత వహించాలన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో అశ్లీల నృత్యాలు, రికార్డింగు డాన్సులు నిర్వహించరాదన్నారు. ఉత్సవాలను బహిరంగ ప్రదేశాల్లో నిర్వహించి నట్లయితే సంబంధిత పంచాయతీ లేదా మున్సిపల్ అధికారుల నుండి అనుమతులు పొందాలని, అదే విధంగా ప్రైవే టు స్థలాల్లో నిర్వహి స్తే సంబంధిత స్థల యజమానుల నుండి ముందుగా అనుమతులు పొందాలన్నారు. ఉత్సవాలు నిర్వహి ంచే ప్రాంతంలో వాహనాల రాకపోకలకు ఎటు వంటి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్త కుండా చూడాలన్నారు. ఉత్సవాల్లో వినియోగించే మైకులు, సౌండు బాక్సులతో ప్రజలకు ఇబ్బందులు గురి చేయకూడదని, నిర్దేశించిన సమయం, నిర్దేశించిన సౌండును మాత్రమే వినియోగించాలని, అందుకు సంబంధిత అధికారుల నుండి తప్పనిసరిగా అనుమ తులు పొందాల న్నారు. ఉత్సవాలు నిర్వహించే ప్రాంతంలో కమిటీ సభ్యులు 24/7లో అందుబాటులో ఉండాలని, సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. మండపాల్లో రాత్రి సమయా ల్లో దీపారాధన వలన ఎటువంటి అగ్ని ప్రమా దాలు జరగకుండా అన్ని ముందస్తు భద్రత చర్యలు చేపట్టాలన్నారు. నిమజ్జనం నిర్వహించే సమయంలో ప్రమాదకరమైన రంగులు జల్లు కోవడం, బాణసంచా కాల్చడం నిషిద్ధమని, ఎటు వంటి బాణాసంచాను వినియో గించకుండా చర్యలు చేపట్టాలని కమిటీ సభ్యులకు జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేసారు. బలవంతంగా వసూళ్ళకు పాల్పడితే, వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ ఎం.దీపిక ఐపిఎ స్ హెచ్చరించారు.

# మౌలిక సౌకర్యాలు కల్పించాలి

**- జిల్లా రెవెన్యూ అధికారి అనిత**



**వేపాడ, సెప్టెంబర్ 4 (ఆంధ్రపత్రిక):**మండలంలో గల క్వారీ యాజమాన్య సంఘం ప్రజలకు మౌలిక సౌకర్యాలైన త్రాగునీరు,రోడ్లు తదితర మౌలిక సౌకర్యాలు కల్పించే బాధ్యత క్వారీ యాజమాన్యాలతో పాటుగా అధికారులకు ఉందని డిఆర్ఓ అనిత తెలిపారు.బుధవారం విలుపర్తి పంచాయతీ పెద దుంగాడ రెవిన్యూ నెంబర్ 7లో ఉన్న 2.00 హెక్టార్లలో రోడ్డు మెటల్ తవ్వకాలకు సంవత్సరానికి 2 లక్షల60 వేలు క్యూబిక్ మీటర్లతో ఏర్పాటు చేయదలచిన క్వారీ నిర్మాణానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ కాలుష్య నివారణ నియంత్రణ మండలి పర్యవేక్షణలో ఏర్పాటుచేసిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.కార్యక్రమంలో క్వారీ నిర్మాణానికి సంబంధించి గ్రామంలో గల ప్రజలతో ప్రజాభిప్రాయ సేకరణ చేశారు.ఇందుకు సంబంధించి గ్రామంలో ప్రజలతోపాటు పరిసర గ్రామ ప్రజలు క్వారి నిర్మాణానికి ఏకధాటిగా అంగీకారం తెలిపారు. కాగా తమ గ్రామంలో మౌలిక సౌకర్యాలు కల్పించాలని గ్రామస్తులు ముక్తకంఠంతో తెలిపారు. ఈ మేరకు క్వారీ నిర్మించ తలపెట్టనున్న యజమానులు ప్రజలకు మౌలిక సౌకర్యాలు కల్పిస్తామని అధికారుల సమక్షంలో అంగీకారం తెలిపారు. కార్యక్రమంలో మైనింగ్ ఈ ఈ సరిత,మండల తహశీల్దార్ సన్యాసి నాయుడు, గ్రామ సర్పంచ్ భర్త సేనాపతి అప్పారావు,గ్రామ పెద్దలు గోకాడ అచ్చం నాయుడు(మద్దాలు), నాగభూషణం, కొటాన అర్జునరావు, కొప్పల అప్పారావు, ఉగ్గిన ఈశ్వరరావు, వార్డు మెంబర్ కాపు వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ యేడువాక జోగారావు,మాజీ సర్పంచ్ గోకాడ సత్యం నాయుడు, కొటాన అప్పలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీలు, పిల్లలు టీకాలు విధిగా వేయించుకోవాలి



**అనంతగిరి, సెప్టెంబర్ 4 (ఆంధ్రపత్రిక):**గర్భిణీలకు పిల్లలకు విధిగా టీకాలు వేయించాలనే ఎఎన్ఎంజీ గౌరమ్మ అన్నారు. బుధవారం అనంతగిరి అంగన్వాడి కేంద్రం 2 వద్ద టీకాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలకు గర్భిణీలకు టీకాలను వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు గర్భిణీలు గర్భం దాల్చినప్పటి నుండి విధిగా టీకాలు వేసుకోవాలని, పిల్లలు పుట్టినప్ప టి నుండి ఐదు సంవత్సరాలు వచ్చేవరకు టీకాలు వేయించాలన్నా రు. టీకాలు వేయిస్తేనే ఎటువంటి రోగాలు, వ్యాధులు పిల్లలకు సోకవన్నారు. తప్పకుండా ప్రతి ఒక్కరూ తగిన సమయంలోనే టీకా లు వేయించాలని ఆమె కోరారు. పిల్లలకు పుట్టినప్పటి నుండి ఐదు సంవత్సరాల వరకు విధిగా టీకాలు వేయించినప్పుడే పోలియో ,టిబి, ధనుర్వాతం వంటి వ్యాధులు శోకవని ఆమె వివరించారు. తల్లులు తమ పిల్లలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్డబ్ల్యూ శెట్టి సింహాచలం అంగవాడి కార్య కర్త కమిడి లక్ష్మి, ఆశా కార్యకర్తలు మానస మిత్ర సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ బురద రాజకీయాలు మానుకోవాలి

**- దీనివల్ల జగన్ స్థాయి ఇంకోమెట్టు దిగజారింది.....**

**విజయవాడ వరద బాధితులను అన్నివిధాలా అందుకుంటున్న కూటమి ప్రభుత్వం....**

**రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు..**



**రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 4(ఆంధ్రపత్రిక):**పరదాల వీరుడు పులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి వరదల్లో బురద రాజకీయాలు మానుకోవాలని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. స్థానిక ది రాజమండ్రి ప్రెస్ క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వరదలు, వర్షాలతో అతలాకుతమైన విజయవాడ ప్రజలను అన్నివిధాలా ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటోందని, బాధితులకు సహా యం అందించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునా యుడు రాత్రిపగలు క్షేత్ర స్థాయిలో పర్యటించి సహాయ చర్యలను పర్యవేక్షి స్తున్నారని తెలిపారు. కేంద్రం నుండి ఎన్డీఆర్ఎఫ్ బృందాలు, హెలీకాప్టర్లు, డ్రోన్ల ద్వారా వరదనీటిలో చిక్కుకున్న వారికి ఆహారం, నీరు, బిస్కెట్ ప్యాకెట్లు అందచేస్తున్నారని వివరించారు. బోట్లు ద్వారా వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాస కేంద్రాలకు తీసుకు వెళుతున్నారని పేర్కొన్నారు. దీంతో పాటు ఎక్కడికక్కడ స్వచ్ఛంద సేవా సంస్థలు బాధిత ప్రజలకు సేవలు అందిస్తున్నాయని చెప్పారు. విపత్తులను సమర్ధవంతంగా ఎదుర్కో వడంలో చంద్రబాబు తనకుతానే సాటి అని నిరూపించుకుంటు న్నారని దగ్గర నుంచి చూస్తున్న మీడియా కూడా ప్రశంసలు కురిపి స్తుంటే మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి మాత్రం వరదలో బురద రాజకీయాలు చేస్తూ తన స్థాయిని మరింత తగ్గించుకుంటున్నారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మండిపడ్డారు.సీఎంగా ఉన్నప్పుడు ఇలాంటి విపత్తులు వస్తే తాడేపల్లి ప్యాలస్ నుంచి బయటకు రాని జగన్ ఇప్పుడు మాత్రం వరద బాధితుల దగ్గరకు వెళ్ళి ఏమీ అందడం లేదు కదా, ప్రభుత్వం ఏమీ చెయ్యడంలేదుకదా అని వారిని రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.ప్రజలు విపత్తులో ఉంటే రాజకీయాలు చేయడం ఏమిటని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసునిలదీశారు. అధికారంలోఉన్న ఐదేళ్ళు ల్యాండ్ శాండ్ వైన్,మైన్ దోచేశారు కదా.. అలా దోచిన సొమ్ముతో వైసీపీ నాయకులు ఇప్పుడు బాధిత ప్రజలకు సహాయం చేయాలని సూచించారు. జగన్ కూటమి ప్రభుత్వాన్ని అనవసరంగా విమర్శిస్తుంటే 'పీకల్లోతు నీళ్ళు ఉంటే వాళ్ళు మాత్రం ఎలా సాయం చేయడానికి రాగల'రని ఒక బాధిత మహిళ సమాధానం ఇవ్వడం చూసైనా జగన్‌కు కనువిప్పు కావాలని అన్నారు. ఎన్నో స్వచ్ఛంద సంస్థలు వరద బాధితులకు సేవలు అందిస్తున్నాయి. ఆమాత్రం సేవలు కూడా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చేయలేరా అని ప్రశ్నించారు. 74 ఏళ్ళ వయసులో కూడా ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు వరదనీటిలో దిగి బాధితులకు ధ్యైర్యం చెబుతూ పునరావాస చర్యలు చేపడుతున్నారని, గతంలో సీఎంగా ఉన్నప్పుడు జగన్ మాత్రం వరద తగ్గాక కాళ్ళకు బురద అంటకుండా రెడ్ కార్పెట్ వేయించుకుని బాధితులను పరామర్శించడానికి వెళ్ళిన నాటి సంగతులను ఇంకా ప్రజలు మర్చిపోలేదని, అందుకే వైసీపీ నాయకులు అసత్య ప్రచారం, బురద రాజకీయం చేయకుండా వరద బాధితులను ఆదుకునేందుకు చర్యలు చేపట్టాలి. కాగా రాజ మహేంద్రవరం నుంచి విజయవాడ వరద బాధితులకు 2,3 తేదీ ల్లో అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనాలు 2,34,013 ప్యాకెట్లు పంపించినట్టు తెలిపారు. అలాగే 61,120 రొట్టెలు, బిస్కట్ ప్యాకెట్లు, 45,000 పాల ప్యాకెట్లు, 2,19,500 మంచినీటి ప్యాకెట్లు, 1,32,360 వాటర్ బాటిళ్లు, 20,000 కొవ్వొత్తులు, 20, 000 అగ్గిపెట్టెలు పంపించినట్టు తెలిపారు. మీడియా సమావేశం లో తెలుగుదేశం పార్టీ నాయకులు ద్వారా పార్వతి సుందరి, బుడ్డిగ రాధా, యిన్నమూరి దీపు, బంగారు నాగేశ్వరరావు, షేక్ బషీర్, శ్యామ్ పాల్గొన్నారు.

# పొలం పిలుస్తుంది రా పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్

**- ఎమ్మెల్యే నెహ్రూను కలిసిన కాకినాడ ఎంపీ తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్**




**గోకవరం, జగ్గంపేట, సెప్టెంబర్ 4 (ఆంధ్రపత్రిక):**జగ్గంపేట రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో పొలం పిలుస్తుంది రా పోస్టర్ జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ ఎంపీ తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు తుమ్మల బాబు, జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆవిష్కరించారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలనే ఉద్దేశంతో వ్యవసాయ రంగానికి రైతులకు అన్ని రకాల సహాయ సహకారాలు అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని వారు అన్నారు. జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూను మర్యాదపూర్వకంగా కలిసి భేటీ అయిన కాకినాడ పార్లమెంటు సభ్యులు తంగేళ్ల ఉదయ శ్రీనివాస్ వారు ఇరువురు పలు రాజకీయ అంశాలపై చర్చించుకుని జ్యోతుల నెహ్రూతో కలిసి జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తానని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ అన్నారు. అనంతరం ఎమ్మెల్యేకు జ్ఞాపక అందించిన ఎంపీ ఈకార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, జాస్తి వసంత్, దాపర్తి సీతారామయ్య జనసేన నాయకులు ఉలిసి ఐరజ్, పాలిశెట్టి సతీష్,మరిసే రామకృష్ణ,మొగిలి గంగాధర్, సింగూలూరి రాందీపు, దొడ్డ శ్రీను, తాళ్లూరు రామిరెడ్డి, పీలా మహేష్, రాయి సాయి, తదితరులు పాల్గొన్నారు.

# గొల్లలపాలెం శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో అంజిబాబు



**కె.కోటపాడు, సెప్టెంబర్ 4 (ఆంధ్రపత్రిక):** మండలంలోని కింతాడ పంచాయతీ శివారు గొల్లలపాలెం గ్రామంలో శ్రీ కృష్ణాష్టమి నవరాత్రి ఉత్సవాలనంతరం బుధవారం నిమజ్జనం సందర్భంగా జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కుంచా అంజిబాబు శ్రీ కృష్ణ భగవానుడిని దర్శించుకున్నారు. స్వామివారిని దర్శించుకుని తీర్థ, ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండలజనసేన పార్టీ కార్యదర్శి కడుపుట్ల గంగునాయుడు, సీనియర్ నాయకులు వేగి శివాజీ, వెంకట్, ఒమ్మి అమ్మతల్లినాయుడు, ఒమ్మి రమణ, పోలినాయుడు, పల్లా గంగరాజు, గొల్లలపాలెం గ్రామ కూటమి శ్రేణులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ టివి నారాయణకు ఫెడరేషన్ ఆఫ్ ఫార్మసీ ఫెలోషిప్ అవార్డు



**కోరుకొండ, సెప్టెంబరు 4 (ఆంధ్రపత్రిక):**ఇండియన్ ఫార్మాస్యూటిక ల్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు, వికాస్ ఫార్మసీ కళాశాల డైరెక్టర్ డాక్టర్ తన్నీరు వెంకటనారాయణకు ఫెడరేషన్ ఆఫ్ ఫార్మసీ ఫెలోషిప్ పవర్ లభించింది. డాక్టర్ నారాయణ ఫార్మసీ రంగానికి అందించిన పలు సేవలకుగాను కేప్ టౌన్ నగరం, సౌత్ ఆఫ్రికాలో ఈ సెప్టెంబర్ 1నుండి 4వ తేదీ వరకు నిర్వహించిన 82వ(ఫెడరేషన్ అఫ్ ఇంటర్నేషనల్ ఫార్మసీ) ప్రపంచ ఔషదరంగ సమావేశములలో ప్రతిష్టాత్మక ఫెడరేషన్ ఆఫ్ ఫార్మసీ ఫెలోషిప్ అవార్డుతో అధ్యక్షులు పాల్ సింక్లయిర్ సత్కరించారు. భారతదేశ ఫార్మసీ రంగ ప్రముఖులు, వికాస్ ఫార్మసీ కళాశాల చైర్మన్ తన్నీరు చినసుబ్బారావు, కళాశాల సెక్రటరీ తన్నీరు భరత్ వికాస్, ప్రిన్సిపాల్ డాక్టర్ జి.సుమలత, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎస్ మురళీధర్, డాక్టర్ డి.శ్రీలక్ష్మి, ఏవో తన్నీరు ఉదయభాస్కర్, బోధన, బోధనేతర సిబ్బంది డాక్టర్ టీవీ నారాయణకు శుభాకాంక్షలు తెలిపారు.

# నిర్వాసితుల ప్రాణాలు పోతేగాని పట్టించుకోరా?



**వి.ఆర్.పురం,సెప్టెంబర్ 4 (ఆంధ్రపత్రిక):**బెజవాడలో పోయినట్లు ఇక్కడ నిర్వాసితుల ప్రాణాలు పోతే గాని పట్టించుకోరా..? విజయవాడలో ఒక్కసారి వరదలకే "నాయకులు మీడియా గగ్గోలు పెడుతున్నారు.. మరి ఏడాదికి మూడుసార్లు వరదల్లో ఉక్కిరిబిక్కిరి అవుతున్న ముంపుగ్రామాల ప్రజలు ఈ రాష్ట్రంలో ప్రజలు కాదా..? లేకపోతే పాత సామెత ఒకటి గుర్తు చేసుకొంటే "పల్లె తల్లి వంటిది.."పట్నం ప్రియురాలి వంటిదని ప్రియురాలినే పట్టించుకుంటారా? తల్లిని పట్టించుకోరా? ఒక్కసారి బెజవాడ కు వరద వస్తే బేజారు ఎత్తిపోతున్నారు. ముంపు మండలాలను పట్టించుకోకుండా ఉండడం న్యాయమా...? ఏడాదికి రెండు మూడు సార్లు గోదావరి శబరి వరదలతోటే విలీన మండలాల వాసుల బ్రతుకులు తెల్లవారు పోతున్నాయి. ఆంధ్రుల జీవనాడి పోలవరం ప్రాజెక్టు అని ప్రాజెక్టు నిర్మిస్తే హరితాంధ్రప్రదేశ్‌గా వర్ధిల్లుతుందని నిర్మాణం చేపట్టారు. ప్రాజెక్ట్ నిర్మాణం సజావుగా జరుగుతున్న నిర్మాణ వ్యయం పెరుగుతున్న, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్మాణం పైనే దృష్టి పెడుతున్నాయి తప్పితే నిర్వాసితుల కోసం గోరంతైన ఆలోచించేది లేదని గుండెలు పగిలేలా మండలాల్లో నిర్వాసిత కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్క వరద బీభత్సానికే బెజవాడ అతలాకుతలం అయిందని సినీ ప్రముఖులు రాజకీయవేత్తలు సీఎం రిలీఫ్ ఫండ్కు కోట్ల రూపాయలు విరాళం ఇస్తున్నారు. అదేవిధంగా ఏడాదికి రెండు, మూడు సార్లు వరదలు వచ్చే పోలవరం నిర్వాసిత గ్రామాల వైపు ఎందుకు కన్నెత్తైనా చూడట్లేదని నిర్వాసితులు వాపోతున్నారు. ఒక వరదతోనే బ్రతుకు భయంకరంగా తయారయింది అలాంటిది. ఏడాదికి రెండు మూడు సార్లు వరద వేస్తే బ్రతికేది ఎలా?. ఇకపై ఈ వరద బాధలు పడలేమని ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ త్వరగతిన అందిస్తే ఇక్కడనుండి వెళ్ళిపోతామని నిర్వాసితుల వాదన. కాంటూర్ పరిధిలో ఏర్పాటుచేసి కొందరికి మాత్రమే పునరావాస ప్యాకేజీ ఇస్తే మరికొందరు పరిస్థితి ఏమిటని నిత్య కృత్యంగా వచ్చే గోదావరి వరదలకు ఇక్కడే జల సమాధి కావలసిందేనా అని ప్రశ్నిస్తున్నారు. కాంటూర్ పరిధిలో కాకుండా అందరికీ పునరావాస ప్యాకేజీ ఇస్తే ఇక్కడి నుండి వెళ్తాం కదా అని అంటున్నారు. అకాల వర్షాలు వరదలు చూస్తే బెజవాడ తరహా వరదలు ఇక్కడ నిత్య కృత్యంగా మారాయా? ఏంటని ఆందోళన చెందుతున్నారు. ఏళ్ల తరబడి సర్వేలు పేరుతో ఇంకెంతకాలం సాగదీస్తాన్నారు ఇక్కడి అధికారులు. నిర్వాసితులు గగ్గోలు పెట్టిన ప్రతిసారి తూతూ మంత్రంగా సర్వేలు జరిపి నామమాత్రంగా గ్రామానికి సగానికి ఆర్అండ్ఆర్‌లో పేర్లు వచ్చేలా మిగిలిన వారిని గాలికి వదిలేసేలా ఇక్కడ సర్వేలు జరుగుతున్నాయని గ్రామాల్లో ఇప్పటికి పూర్తిస్థాయిలో పునరావాస ప్యాకేజీ ఇవ్వలేదని ఎక్కడ చూసినా కొరతగాని కొన్ని కుటుంబాలు మిగిలి ఉన్నాయి అని రోదిస్తున్నారు .సాధారణ సెలవులతో పోల్చుకుంటే వరద ప్రభావిత మండలాల్లో ప్రత్యేక వరద సెలవలతో ఇక్కడ నివసిస్తున్న కుటుంబాల్లోని పిల్లల చదువులు అటకెక్కయని ఇలా అయితే విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. సర్వేలు పూర్తి అవ్వలేదని ఇంకా కొన్ని గ్రామాలు 45 కాంటూరు పరిధిలో ఉన్నాయని ఆ 45 కాంటూరు సర్వేలో ఇల్లు పూర్తయ్య వరకు ఇక్కడే ఉంటే ఈ వరదల కారణంగా సరైన పని దొరక్క ముంపు గ్రామాల్లోని జీవితాలు అగమ్య గోచరంగా తయారయ్యే పరిస్థితి నెలకొందని ముంపు గ్రామస్తులు ఆందోళనకు చెందుతున్నారు. వరదలు వచ్చినప్పుడు మాత్రమే మండలాలకు ప్రత్యేక అధికారులను ఏర్పాటు చేసి హడావుడి చేయమే తప్ప సరైన సర్వే చేసి పంపేది ఎప్పుడు అని ముంపు గ్రామస్తులు నిర్వాసితులు ఆందోళన చేస్తున్నారు. ఇప్పటికీ మండలంలోని బీసీ కాలనీకి చెందిన సుమారు 150 కుటుంబాలు అన్ని అర్హతలు ఉన్నప్పటికీ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలు పేర్లు రాకపోవడంపై గతంలో అనేక ఆందోళనను చేపట్టిన ఫలితం లేకపోయిందని ఆవేదన చెందుతున్నారు. వాస్తవానికి మండలంలోని. వడ్డీ గూడెం గ్రామానికి చెందిన పంచాయతీ పరిధిలో విఆర్ పురం బీసీ కాలనీ ఇంటి పన్ను కట్టించుకున్నప్పటికీ ఇంటి పరిధిలోని సంబంధిత భూమి రేకపల్లి పంచాయతీ పరిధిలోకి వస్తుందని అధికారులు చెప్పడంతో ఇప్పటికీ పునరావాస ప్యాకేజీ కోసం ఎదురుచూస్తూనే ఉన్నారు ఇలాంటివి సమస్యలు జిల్లా అధికారుల దృష్టికి అనేకసార్లు తీసుకువెళ్లిన ఫలితం శూన్యం ప్రాజెక్టు పెడితే ఎవరు బ్రతుకులు బాగుపడతాయో దేవుడు ఎరుగునని ప్రస్తుతానికి నిత్య కృత్యంగా మారిన వరదల వలన విలీన గ్రామాల్లోని నివసిస్తున్న కుటుంబాల్లో ఎప్పటికీ తీరని శోకంగా మిగిలి ఇక్కడే జల సమాధి అయ్యేవరకు ప్యాకేజీ అందుతుందో లేదో తెలియని ఆందోళనగా మిగిలిపోతుందని నిర్వాసితులు వాపోతున్నారు..

# ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తం

**వరద బాధితులకు అండగా రామసేన అధ్యక్షులు కంబాల**

**3 వేల మందికి భోజనం, 6వేల వాటర్ ప్యాకెట్లు పంపిణీ**



**గోకవరం, సెప్టెంబర్ 4 (ఆంధ్రపత్రిక):**ఆపదలో ఉన్నవారికి నేనున్నానంటూ ధైర్యం ఇస్తూ, ఎవరికీ కష్టం వచ్చినా తాను ఎల్లప్పుడు ముందుంటానని నిరూపిస్తున్నారు, విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు. భారీ వర్షాల కారణంగా వరదలో చిక్కుకొని ఆకలితో అలమటి స్తూ, అష్ట కష్టాలు పడుతున్న విజయవాడ వరద బాధితులకు కంబాల శ్రీనివాస రావు అండగా నిలిచారు. ఆయన మన దేశంలో లేనప్పటికీ, విజయవాడలోని వాస్తవ పరిస్థితులు, వరదల్లో అక్కడ ప్రజలు పడుతున్న కష్టాలు, బాధలను, వారి దయనీయ స్థితిని చూసి చలించి పోయారు, ఎవరికి కష్టమొచ్చినా తన కష్టంగా భావించే ఆయన తక్షణమే వరదలు చిక్కుకున్న బాధితులకు సహాయ సహకారాలు అందించాలని రామసేన సభ్యులను ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు రంగంలోకి దిగిన రామసేన సభ్యులు మంగళవారం సాయంత్రం నుంచి రాత్రి పగలు కష్టపడి, శ్రమించి 3,000 మందికి భోజనం ప్యాకెట్లు తయారుచేసారు. భోజనం ప్యాకెట్లను, 6,000 వాటర్ ప్యాకెట్స్ ను రెండు వాహనాల్లో వారే స్వయంగా సంసిద్ధమై విజయవాడకు తరలి వెళ్లి, వరద ప్రాంతాలైన రామరాజు నగర్, విద్యా ధారపురం, చిట్టినగర్, సింగ్ నగర్, కంసాలిపేట, పలు ప్రాంతాల్లోని వరద బాధితులకు రామసేన సభ్యులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాస రావు ఆమెరికా నుంచి విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూ, వరదల కారణంగా విజయవాడలో ఏర్పడిన దయనీయ పరిస్థితులు చూసి తనకు ఎంతో బాధాకరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు రాత్రి పగలు తిరుగుతూ ప్రజా సేవలు అందిస్తున్నారని, అలాగే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వరద బాధితులకు ఎన్నో సేవలందిస్తున్నారని అన్నారు. తను ఆమెరికాలో ఉన్నపటికి, విజయవాడలోని ప్రజల పరిస్థితిలను చూసి నా మనసు అంత అక్కడే ఉందన్నారు. తమ వంతు సహాయంగా వరద బాధితులకు సహాయం చేయాలని రామసేన సభ్యులకు ఆదేశించగా, రామసేన సభ్యులు, దేవిచౌక్ సేవకులు, తన సిబ్బంది కలిసి రాత్రి పగలు శ్రమించి 3,000 మందికి భోజనం ప్యాకెట్లు తయారు చేసి, వాటి తో పాటు ఆరువేల వాటర్ ప్యాకెట్లు రెండు వాహనాలలో స్వయంగా పంపిణీ చేయడానికి విజయవాడ బయలుదేరి వెళ్ళి పంపిణీ చేసినట్లు తెలిపారు. రానున్న కాలంలో ఇటువంటి విపత్తు పరిస్థితులు మరల తలెత్తకూడదని దేవుని ప్రార్థిస్తున్నానని తెలిపారు. అనంతరం రామసేన సభ్యులు ఇనకోటి బాపన్న దొర, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ మాట్లా డుతూ, సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం పాటుపడుతూ, ప్రతిక్షణం ప్రజల కు సేవ చేయడంలోనే తనకు ఆనందం ఉందని, పరితపించే ఏకైక వ్యక్తి విశ్వ హిందు ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు అని అన్నారు. గత కొన్ని రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు విజయవాడ పరిసర ప్రాంతాలు జలమయం అయ్యి, ఆ ప్రాంతంలోని ఇళ్లు, భవనాలు, రోడ్లు నీటిలో మునిగిపోయి అక్కడి ప్రజలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని, సహాయం కోసం అర్థిస్తున్న సన్నివేశాలను కంబాల శ్రీనివాసరావు చూసి, భావద్వేగాలకులోనై తక్షణమే వారికి సాయం అందించాలని తమను ఆదేశించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఎంతో కష్టపడి వరద బాధితులకు సహాయం చేస్తున్నప్పటికీ, తమ వంతు సహాయంగా బాధితులకు అండగా నిలుస్తున్నామని వెల్లడించారు.ఎంతో దూరం నుంచి విజయవాడ వచ్చి సహాయ కార్యక్రమంలో స్వయంగా పాల్గొని వరద బాధితులకు ఆహారం, త్రాగునీరు అందించిన విశ్వ హిందు ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావును, వారి సిబ్బందిని, విజయవాడ చెందిన పలు శాఖల అధికారులు అభినందించారని తెలిపారు. ఈకార్యక్రమం లో రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, తామర్ల రాంబాబు, సత్తి వెంకటరెడ్డి, మందపాటి సతీష్, దేవిచౌక్ సేవకులు తదితరులు పాల్గొన్నారు.



# మూడవ రోజు వరద బాధితులకు సింగ్ నగర్లో సహాయక చర్యలు



- మోకాలు లోతు నీటిలో... వరద సహాయక చర్యల్లో ఎమ్మెల్యే బత్తుల
- ట్రాక్టర్, జెసిబి లతో వరద బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలింపు
- బాధితులకు ఆహారం, మంచినీళ్లు , పాలు, బిస్కట్ ప్యాకెట్స్ సరఫరా
- వృద్ధులు, మహిళలు, పిల్లలను సురక్షిత ప్రాంతాలకు తరలింపు
- కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని బత్తుల భరోసా







**రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 4 (ఆంధ్రపత్రిక):**గత కొన్ని రోజులుగా విజయవాడలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వరద ముంపుకు గురైన 5 వ వార్డ్ లోని మైత్రి నగర్, జయప్రకాష్ నగర్, క్రీస్తు రాజపురం సున్నం బట్టీలు, క్రీస్తు రాజపురం, అరుల్ నగర్ మరియు గంగిరెద్దుల దిబ్బ ప్రదేశాలలో లోతట్టు ప్రాంతాలను నిత్యం పర్యవేక్షిస్తూ అక్కడ ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలలో బాధితులకు ఆహారం, పాలు, మంచినీరు, అల్పాహారాన్ని నిత్యం అందిస్తూ నేనున్నాను అనే భరోసా కల్పిస్తు న్నారు రాజనగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ. విజయవాడ సిటీ ప్లానర్ వరప్రసాద్ ఆధ్వర్యంలో సహాయక చర్యలు ముమ్మరంగా జరుగుతున్నాయని బత్తుల ఈ సందర్భంగా తెలియజేశారు. 5వ వార్డ్‌లోని ప్రాంతాల్లో ఎవరికి ఎటువంటి ఆపద కలవకుండా ముందస్తు సహాయక చర్యలు చేపట్టి తగు జాగ్రత్తలు తీసుకొని ఉన్నతాధికారులతో నిత్యం పరిస్థితిని సమీక్షిస్తూ సహాయక చర్యలను చేపడుతున్న ఎమ్మెల్యే బత్తుల సేవలను రాజానగరం నియోజకవర్గ ప్రజలు కొనియాడుతున్నారు. జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం ఆదేశాల మేరకు అలాగే తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధక్షులు పల్లా శ్రీనివాస్ ఆదేశాల మేరకు రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ విజయవాడలోని వరద ముంపు ప్రాంతాల్లో ప్రాణాలకు తెగించి సేవలందిస్తున్నారు. మోకాల్లోతు నీటిలో.. నడిచి మరి బాధితుల వద్దకు వెళ్లి అండగా నిలుస్తున్నారు. ట్రాక్టర్, జెసిబి లతో విజయవాడలోని సింగ్ నగర్ లో గల 58, 59 డివిజన్ లలో వరద ప్రవాహాన్ని సైతం లెక్కచేయకుండా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ.. ఆయన అభిమానులు, కూటమి నాయకులు సహాయక చర్యలను చేపట్టారు. జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం ఆదేశాల మేరకు అలాగే తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధక్షులు పల్లా శ్రీనివాస్ ఆదేశాల మేరకు జనసేన అధ్యక్షుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దిశా నిర్దేశంలో ఎమ్మెల్యే బలరామకృష్ణ సహాయ కార్యక్రమాలు ముమ్మరం చేశారు. మంగళవారం రాజానగరం నుంచి ఐదువేల బిర్యానీ ప్యాకెట్లు, 5వేలకు పైగా వాటర్ బాటిల్ లను తీసుకువెళ్లి వేలాదిమందికి పంచిన ఆయన.. బుధవారం కూడా సహాయక చర్యలో పాల్గొన్నారు. వరద ప్రవాహాన్ని ఏమాత్రం లెక్కచేయకుండా నడుములోతు వరకు నీటిలోకి దిగి.. బాధితులకు ఆహారం, పాలు, మంచినీరు, బిస్కెట్ ప్యాకెట్లను అందజేశారు. వారందరికీ ధైర్యం చెప్పారు. వరదల వల్ల నష్టపోయిన ప్రతి ఒక్కరిని ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సారధ్యంలోని కూటమి ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని పేర్కొన్నారు. ముఖ్యంగా వరదల్లో చిక్కుకున్న వృద్ధులు, మహిళలు, చిన్నపిల్లలను ట్రాక్టర్లు, జెసిబిలుపై సురక్షిత ప్రాంతాలకు తరలించారు. వారందరినీ పునరావాస కేంద్రాల్లో ఉంచి.. వారికి తగిన సౌకర్యాలు కల్పించడంలో ఎమ్మెల్యే బలరామకృష్ణ కృషి చేశారు.






## ప్రభుత్వ ఆసుపత్రిలో ఆర్వో ప్లాంట్ ప్రారంభం



**కాకినాడ, సెప్టెంబర్ 4 (ఆంధ్రపత్రిక):**కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో కోస్టల్ ఆక్వా ప్రైవేట్ లిమిటెడ్ వారి సౌజన్యంతో గంటకు మూడు వేల లీటర్ల సామర్థ్యం కలిగిన నాలుగు ఆర్వో ప్లాంట్లను వాటిని బుధవారం జిల్లా కలెక్టర్ షా మోహన్ సగిలి రిబ్బన్ కట్ చేసి లాంచనంగా ప్రారంభించారు. అదేవిధంగా చెవి, ముక్కు, గొంతు ఓపిలలో నూతనంగా ఏర్పాటు చేసిన రెండు ఆడియో మీటర్లను జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చేవారు మంచినీటికి ఇబ్బందులు పడేవారని, ఇప్పుడు ఆ ఇబ్బందులను పూర్తిగా అధిగమించామన్నారు. వినికిడి లోపం ఉన్నవారికి సదరం సర్టిఫికెట్లు జారీ చేసేందుకు, ఆపరేషన్ ముందు ఆపరేషన్ తర్వాత వినికిడి సామర్థ్యాన్ని పరీక్షించేందుకు వీలు ఈ ఆడియో మీటర్ల ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. అనంతరం ఆసుపత్రిలో ఓపి అవుట్ పేషెంట్ విభాగం తనిఖీ చేశారు. ఔట్ పేషెంట్ విభాగం మరమ్మతులకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఏపీఎంఎస్ఐడిసి ఇంజనీరింగ్ అధికారులు జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ లావణ్య కుమారి, ఆర్ఎంవో డాక్టర్ అనిత, కోస్టల్ ఆక్వా ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మన ఆరోగ్యరక్షణకు పోషకాహారం వరం



**కె.కోటపాడు, సెప్టెంబర్ 4 (ఆంధ్రపత్రిక):**మహా భాగ్యంలాంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి పోషక విలువలున్న ఆహారాన్ని తీసుకోవాలని స్థానిక ఐ.సి.డి.ఎస్.ప్రాజెక్టు సీడీపీఓ వి.మంగతాయారు అన్నారు. పోషక మాసోత్సవంలో భాగంగా ఇక్కడి అంగన్వాడి కేంద్రంలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. కె.కోటపాడు సెక్టార్ సూపర్వైజర్ ఎల్.బి.సుశీల ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సులో పాల్గొన్న సీడీపీవో మాట్లాడుతూ పోషకాహారం మన ఆరోగ్య రక్షణకు వరం అని అన్నారు.పోషకాహార లోపం వలన వచ్చే పలు అనారోగ్య సమస్యలను వివరించారు. పోషకాహారం పై అందరికీ అవగాహన కల్పించేందుకు ఈ నెల 30వ తేదీ వరకు ప్రాజెక్ట్ పరిధి గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహించనున్నామని సి.డి.పి.ఒ. మంగతాయారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త లలిత తదితరులు పాల్గొన్నారు.

## గుబ్బల నాగరాజు కుటుంబ సభ్యులను పరామర్శించిన చాగంటి మురళీకృష్ణ(చిన్న)



**మొగల్తూరు, సెప్టెంబర్ 4 (ఆంధ్రపత్రిక):**మొగల్తూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, మాజీ జెడ్పిటిసి గుబ్బల వీర వెంకట నాగరాజు తండ్రి గుబ్బల సుబ్బారావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. గుబ్బల నాగరాజు కుటుంబ సభ్యులను రాష్ట్ర జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి చాగంటి మురళీకృష్ణ (చిన్న) బుధవారం కలిసి పరామర్శించారు.చిన్న వెంట నరసాపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఎస్.సి.సెల్ అధ్యక్షుడు ఇంజేటి దానం, జనసేన పార్టీ నాయకులు ముత్యాల ప్రసాదు, ఇంజెటి శ్యాంబాబు, బోనం నాగేశ్వరరావు, కన్న కుమార్, యడ్లపల్లి చిట్టిబాబు, తదితరులు ఉన్నారు.

### అధిక వర్షాలు నేపథ్యంలో ముందస్తు కార్యాచరణతో

## సిద్ధంగా ఉండాలి



**రాజమహేంద్రవరం,సెప్టెంబర్ 4 (ఆంధ్రపత్రిక):** వర్షాభావ పరిస్థితుల్లో చేపట్టవలసిన కార్యక్రమాలు విషయములో క్షేత్ర స్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, పునరావాస కేంద్రాలలో తగిన వసతులతో సన్నద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశించారు. రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ కార్యాలయం నుంచి బుధవారం ఉదయం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ పి ప్రశాంతి జిల్లా, డివిజన్ మండల స్థాయి అధికారులతో జిల్లాలో విస్తారంగా కురుస్తున్న అధిక వర్షపాతం, గోదావరి నది చేరుతున్న వరదా నీరు నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తలు పై ఆదేశాలు జారీ చేశారు. కలెక్టరేట్ నుంచి జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, డిఆర్వోజి నరసింహులు, కెఆర్ఆర్సిఎస్‌డీసి ఆర్ కృష్ణ నాయక్, ఇతర సమన్వయ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గోదావరి పరివాహక పై ప్రాంతాల్లో అధిక వర్షపాతం నమోదు, ధవళేశ్వరం వద్ద సాయంత్రానికి 9 లక్షల క్యూసెక్కుల వరదనీరు నీరు చేరే అవకాశం దృష్ట్యా అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. అంతకు ముందుగానే లోతట్టు ప్రాంతాల లోని, ముంపుకు గురి అయ్యే లంక గ్రామాల్లో నిర్వాసితులను పునరావాస కేంద్రాలకు తరలించేలా యంత్రాంగాన్ని సన్నద్ధం కావాలని సూచించారు. బ్రిడ్జి లంక, ములకల్లంక తదితర ప్రాంతాల్లో పరిస్థితిని సమీక్షించాలన్నారు. రాజమండ్రి ఆర్డీవో, కొవ్వూరు సబ్ కలెక్టర్ ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. మొత్తం నోడల్ అధికారిగా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం, అనుబంధ శాఖలతో సమన్వయం చేసుకోవాలన్నారు. సూరంపాలెం, కొవ్వాడ, ఎర్రకాలువ, ధవళేశ్వరం బ్యారేజ్ ప్రాంతాల్లో గండ్లు పడే అవకాశం ఉన్న , ముంపుకు గురి అవకాశం వున్న లోతట్టు ప్రాంతాలలో ముందస్తు రక్షణా చర్యలను తీసుకోవాలని తెలిపారు. ఆక్రమణల వలన ముంపు వాటిల్లితే సంబంధిత అధికారిని బాధ్యులను చేస్తామని కలెక్టరు హెచ్చరించారు. పునరావాస, ముంపు ప్రాంతాలలో నిత్యావసర సరుకుల పంపిణీ ప్రణాళికలో భాగంగా ముందస్తు చర్యలలో కోసం ఒక నెలకు సరిపడే నిత్యావసర వస్తువుల సిద్ధం చేసుకోవడం జరిగిందనీ తెలిపారు. పరిస్థితులకు అనుగుణంగా తదుపరి చర్యలు చేపట్టేందుకు జిల్లా యంత్రంగం సిద్ధంగా ఉండాలన్నారు. భద్రాచలం వద్ద ప్రమాద హెచ్చరిక జారీ చేసిన దృష్ట్యా , ధవళేశ్వరం మొదటి ప్రమాద హెచ్చరిక కంటే ముందుగానే మనం సిద్ధంగా ఉండాలన్నారు. ప్రస్తుతం 4.9 లక్షల క్యూసెక్కుల వరదనీరు చేరుతోందని, 5 లక్షల క్యూసెక్కుల దిగువకు విడుదల చేస్తున్నట్లు ఇరిగేషన్ అధికారులు తెలిపారు. సాయంత్రానికి 9 లక్షల క్యూసెక్కుల చేరే అవకాశం ఉందని ఆ మేరకు దిగువ విడుదల చేస్తామన్నారు. ప్రస్తుతం 8 అడుగులు వద్ద గోదావరీ వరద స్థాయి ఉందని 11.75 అడుగులు చేరిన్స్ తదుపరి మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేయనున్నట్లు తెలిపారు. కొవ్వూరు రాజమండ్రి డివిజన్ పరిధిలో బోర్ట్స్ సిద్ధం చేసుకోవాలని లోతట్టు ప్రాంతాల ప్రజలను పురస కేంద్రాలు తరలించడానికి సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ప్రశాంతి ఆదేశించారు. మత్స్యకారులు వేటకు వెళ్లకుండా నిషేధం అమలు చేయాలన్నారు. అగ్నిమాపక శాఖ, మత్స్య శాఖ అధికారులు సిద్ధం చేసుకోవాలన్నారు. వర్షపాతం, అధిక గాలిల వలన కూలిన చెట్లను తక్షణం తొలగించడానికి తగిన యంత్రాంగాన్ని సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో 14 వుడెన్ కట్టర్లు అందుబాటులో ఉన్నాయని అధికారులు తెలిపారు. రాజమండ్రి నగరపాలక సంస్థ మత్స్య శాఖ ఆధ్వర్యంలో బోట్లను సిద్ధం చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పునరావాస కేంద్రాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహణకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నామని, ఫీవర్ సర్వే కూడా సమాంతరంగా నిర్వహిస్తున్నట్లు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు వివరించారు. అత్యవసర మందులను సిద్ధం చేసినట్లు తెలిపారు. సచివాలయ సిబ్బందికి ఏటువంటి సెలవులు ఇవ్వవద్దని, 24 X7 అందుబాటులో ఉంచాలన్నారు. క్షేత్రస్థాయిలో చేపట్టే పురావసర కార్యక్రమాల్లో వారిని భాగస్వామ్యం చేయాలన్నారు. వరద ముంపు ప్రభావిత ప్రాంతాలను ముందుగా గుర్తించి అక్కడ తగిన రక్షణ చర్యలను చేపట్టాలని ఆదేశించారు. ఇప్పటికే డ్రోన్ సర్వే ద్వారా వనరబుల్ ప్రాంతాలను గుర్తించి , మ్యాపింగ్ ప్రక్రియను చేపట్టడం జరిగిందన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించిన అక్కడ పరిస్థితులను అంచనా వేయాలని మండల స్థాయి అధికారులకు కలెక్టర్ ప్రశాంతి సూచించారు.

**లోతట్టు ప్రాంతాలలో తరలింపు చేపట్టాలి**

**పునరావాస కేంద్రాల వద్ద తగిన ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలి**

**కమాండ్ కంట్రోల్ రూం లలో సిబ్బంది అందరూ విధుల్లో రిపోర్టు చెయ్యాలి**

**కమాండ్ కంట్రోల్ రూమ్ నంబర్ 8977935609...**

**ఆక్రమణల వలన ముంపు వాటిల్లితే సంబంధిత అధికారిని బాధ్యులను చేస్తా..**

**కలెక్టర్ పి.ప్రశాంతి**

### బాధితులను ఆదుకోవడంలో

## పవన్ కళ్యాణ్ రియల్ హీరో

**- నియోజకవర్గ జనసేన ఎస్.సి.సెల్. అధ్యక్షుడు ఇంజెటి దానం**



**మొగల్తూరు.సెప్టెంబర్ 4 (ఆంధ్రపత్రిక):**ఆంధ్రప్రదేశ్ తెలంగాణ తెలుగు రాష్ట్రాల వరద బాధితులకు తన సొంత నిధులు 6 కోట్లు విరాళంగా ప్రకటించిన జనసేన పార్టీ వ్యవస్థాపకుడు, పవర్ స్టార్, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ వరద బాధితులను ఆదుకోవడంలోను, రియల్ హీరో(అభినందనీయుడు) అని నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఎస్సీ.సెల్ అధ్యక్షులు ఇంజెటి దానం అన్నారు. బుధవారం మొగల్తూరులో ఆయన మా "ఆంధ్ర పత్రిక ప్రతినిధి"తో మాట్లాడారు. తెలుగు రాష్ట్రాలలో వరద ప్రభావిత బాధితులకు ఇంత పెద్ద మొత్తంలో ఆరు కోట్ల ప్రకటించి ఆపదలో వరద బాధితులను ఆదుకునే వారిలో అందరికంటే మొదటి స్థానంలో నిలబడిన మా ప్రియతమ నాయకుడు కొణిదెల పవన్ కళ్యాణ్ అని ఆయన తెలిపారు. 6 కోట్లలో తెలంగాణ రాష్ట్రానికి కోటి ఆంధ్ర రాష్ట్రానికి కోటి, వరద ముంపు ప్రాంతాలలో గల 400 గ్రామపంచాయతీలు ఉండగా వానిలో ఒక్కొక్క గ్రామ పంచాయతీకి లక్ష రూపాయలు చొప్పున నేరుగా 4 కోట్లు గ్రామపంచాయతీ ఖాతాకు విరాళం పంపాలని పవన్ కళ్యాణ్ నిర్ణయించడం అభినందనీయమని తెలిపారు. నరసాపురం జనసేన పార్టీ కార్యాలయం నుండి వరద బాధితులకు నిత్యావసర వస్తువులు సరుకులు, మందులు ప్యాక్ చేసి వరద బాధితుల ప్రాంతాలకు పంపించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని దానం తెలిపారు. రాష్ట్ర జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి చాగంటి మురళీకృష్ణ (చిన్న) సహకారంతో నరసాపురం నియోజకవర్గంలో నిరుపేద రోగులకు మందులు మరియు తోచిన విధంగా కొంత నగదు ఆర్థిక సహకారం అందించు కుంటూ ఆప్యాయతతో ముందుకు సాగడం జరుగుతోందని దానం తెలిపారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సారథ్యంలో జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి చాగంటి మురళీకృష్ణ (చిన్న) నాయకత్వంలో జనసేన పార్టీ మరింత బలోపేతానికి తమ శక్తివంతంగా లేకుండా కృషి చేయునున్నట్లు ఆయన తెలిపారు.

### జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఐదుగురు..

## మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా ఏడుగురు ఎంపిక



మండల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పుల్లెపు గంగరాజు కాపు.



జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఆర్ నాగేశ్వరరావు.

**కోరుకొండ, సెప్టెంబర్ 4 (ఆంధ్రపత్రిక):** కోరుకొండ మండలం నుండి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఐదుగురు ఉపాధ్యాయులు ఎంపికయ్యారు. వీరందరికీ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రశాంతి సమక్షంలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ చేతులు మీదుగా అందజేయనున్నట్లు తెలిసింది. అదేవిధంగా కోరుకొండ మండలం నుండి మండల స్థాయిలో ఏడుగురు ఉపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయులుగా అధికారులు ఎంపిక చేశారు. ఎంపికైన ఉపాధ్యాయులకు,జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు స్థానిక ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, మండల నాయకులు పౌర సత్కారం నిర్వహించనున్నారు. మధురపూడిమండల పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఆర్ నాగేశ్వరరావు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. ఆయన బాధ్యతలు నిర్వర్తించిన పలుచోట్ల ఎన్నో విశేషమైన సేవలు అందించారు. ఆయన చేసిన విశిష్ట సేవలకు గుర్తింపుగా ఈపురస్కారం లభించింది. ఆయనతోపాటు కోరుకొండ మండలం నుండి మరో నలుగురు ఉపాధ్యాయులు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు.

అదే విధంగా మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా కోరుకొండ మండలంలో ఏడుగురు ఉపాధ్యాయులు ఎంపిక చేశారు. వీరిలో గాదరాడ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న పుల్లెపు గంగరాజు కాపు మండల ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికయ్యారు. ఆయన 1987లో ఆంధ్ర యూనివర్సిటీలో బి. కామ్. డిగ్రీ 1993లో వెంకటేశ్వరా యూనివర్సిటీలో బి. ఇడి., 1998 నుండి 16 సంవత్సరాలు నరసాపురం.. జంబూపట్నం కోరుకొండ ప్రభుత్వ హైస్కూల్‌లో విద్యావాలంటీర్‌గా పని చేసారు. కోరుకొండ వయోజన విద్యా ప్రాజెక్టు ద్వారా 10 సంవత్సరాలు అక్షరస్యత పెంపుకోసం కృషి చేశారు. 2022, 2023లో చీపురుపల్లె యూ.పి.లోను. 2023..24 నుండి గాదరాడ ప్రాథమిక పాఠశాలలోను పని చేస్తున్నారు.



విజయవాడలోని ప్రకాశం బ్యారేజీ నుంచి తగ్గుముఖం పట్టిన వరద నీరు..



బుడమేరు వరద ప్రభావిత ప్రాంతాల్లో పునరుద్ధరణ పనుల కోసం పెద్ద సంఖ్యలో సిద్ధమైన ఫైర్ ఇంజన్లు...





ఆంధ్రపత్రిక ఫొటోలు:
సిహెచ్.విజయభాస్కర్



















బుధవారం విజయవాడలోని బుడమేరు వరద నీటితో మునిగిన కృష్ణా మిల్క్ యూనియన్ ఉత్పత్తి ప్రాజెక్టు...






బుడమేరు వరద కారణంగా విజయవాడలోని విద్యాధరపురం ఆర్టీసీ డిపో వద్ద నీట మునిగిన ఏపీఎస్ఆర్టీసీ బస్సులు



వరదల కారణంగా దెబ్బతిన్న గణేశుడి విగ్రహాలు..



ఇంకా జలమయంలోనే ఉన్న సింగ్ నగర్..

# టిడిపి కార్యాలయంపై దాడి కేసు..

(మొదటిపేజీ తరువాయి)

ముందస్తు బెయిల్ పిటిషన్‌పై బుధవారం హైకోర్టులో విచారణకు రాగా.. బెయిల్ ఇచ్చేందుకు ధర్మాసనం తిరస్కరించింది. హైకోర్ట్ ఉత్తర్వులను రెండు వారాల పాటు సస్పెండ్ చేసి తమకు సుప్రీం కోర్టుకు వెళ్లేందుకు అవకాశం ఇవ్వాలని వైసీపీ నేతల తరపు న్యాయవాదులు కోరారు. ఇందుకు సంబంధించి సుప్రీంకోర్టు తీర్పు ఉందని వైసీపీ నేతల తరపు న్యాయవాదులు చెప్పారు. అయితే సుప్రీంకోర్టు తీర్పు అలా లేదని కోర్టుకు టీడీపీ న్యాయవాదులు తీర్పు కాపీ ఇచ్చారు. అన్నింటినీ పరిశీలించిన హైకోర్టు తుది ఉత్తర్వులు మధ్యాహ్నం ఇస్తామని పేర్కొంది. కాగా.. 2021 అక్టోబరు 19న జరిగిన మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంపై వైసీపీ మూకలు దాడికి తెగబడ్డ విషయం తెలిసిందే. అప్పట్లో వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉండటంతో పోలీసులు తూతూమంత్రంగా కేసు నమోదు చేసి చేతులు దులుపుకున్నారు. అయితే రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి రావడంతో ఈ కేసుపై దృష్టి సారించారు. ఈ ఘటనపై మంగళగిరి రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో ఇప్పటివరకు మొత్తం 106 మందికి టీడీపీ కార్యాలయంపై దాడిలో ప్రమేయం ఉన్నట్లు పోలీసుల విచారణలో గుర్తించారు. 21 మందిని అరెస్టు చేసి రిమాండుకు పంపించారు. మిగతా 85 మందికి మంగళగిరి రూరల్ పోలీసులు ఈ నెల 19 నుంచి నోటీసులు జారీ చేశారు. వీరిలో ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డితోపాటు, విజయవాడకు చెందిన వైసీపీ నేత దేవినేని అవినాష్, అరవ సత్యం వంటి ముఖ్య నేతలతోపాటు ఓ న్యూస్ చానల్ రిపోర్టర్ కూడా ఉన్నాడు. అందుబాటులో లేని వారి ఇళ్లకు నోటీసులు అతికిస్తున్నారు.

# కూటమి సర్కార్ శుభవార్త

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్రంలో అర్హులైన వారికి కొత్త పెన్షన్ అందించడంలో కూడా ముందుకు వచ్చింది. ఈ నేపథ్యంలో ఏడాది నుంచి అర్హత ఉండి పెన్షన్ అందని లబ్దిదారులకు చంద్రబాబు సర్కార్ శుభవార్త చెప్పింది. అక్టోబర్ నెల నుంచి కొత్త వారికి పెన్షన్ అందించనున్నట్లు స్పీకర్ అయ్యన్నపాత్రుడు వెల్లడించారు. కొత్తగా పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకునేవారు ఈ నెలలో అప్లై చేసుకోవాల్సి ఉంటుంది. వచ్చే వారం నుంచి సచివాలయాల్లో కొత్త పింఛన్లు దరఖాస్తులు స్వీకరించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలోని ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి పెన్షన్ బదిలీ చేసుకునేందుకు ప్రభుత్వం వెబ్‌సైట్‌లో ఆప్షన్ ఓపెన్ చేసింది. గ్రామ, వార్డు సచివాలయాలకు వెళ్లి దరఖాస్తుతో పాటు పెన్షన్ ఐడీ, ఏ ప్రాంతానికి బదిలీ చేయాల నుకుంటున్నారో ఆ జిల్లా, మండలం, సచివాలయం పేర్లు ఇవ్వాల్సి ఉంటుంది. ఆధార్ జిరాక్స్ కూడా అందించాలి. దీంతో స్వగ్రామాలకు రాలేని వారు తాము ఉండే ప్రాంతంలోనే పెన్షన్ తీసుకోవచ్చు.

# బుడమేరు ఆక్రమణలు తొలగించాలి

(మొదటిపేజీ తరువాయి)

మాదిరి.. బుడమేరు ఆక్రమణలు తొలగించాలని సూచించారు. గురువారం సింగ్‌నగర్ ప్రాంతంలో పర్యటించిన ఆమె.. వరద బాధితులను పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాధితులను పూర్తిస్థాయిలో ఆదుకోవాలని కోరారు. వరద ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు పర్యటించి ప్రజలకు ధైర్యం చెప్పడం మంచి విషయమన్నారు. 'కొంప కొల్లేరు అయ్యింది.. బెజవాడ బుడమేరు అయింది. విజయవాడ వరదలకు బుడమేరే కారణం. వరద నీరు కొల్లేరుకు చేరేలా చర్యలు చేపట్టాలి. ఈ ప్రమాదం రాకుండా చూడాల్సిన భాధ్యత ప్రస్తుతం చంద్రబాబు మీదే ఉంది. బుడమేరుకి రిటర్నింగ్ వాల్ కట్టాలి. వరదల్లో ఇప్పటి వరకు 35 మంది చనిపోయారు. 5లక్షల మంది నష్టపోయారు. ఇది ఘోర విపత్తు. ఇంత పెద్ద విపత్తు సంభవిస్తే ప్రధాని మోదీ కనీసం స్పందించలేదని మండిపడ్డారు. విజయవాడ వరదలు కేంద్రానికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఇక్కడి ఎంపీల మద్దతుతో ప్రధాని అయ్యాననే సంగతి మరిచారు. ఏపీ ప్రజల కష్టాలు మోదీకి కనిపించడంలేదు. వెంటనే స్పందించి జాతీయ విపత్తుగా ప్రకటించాలి. నష్టపోయిన ప్రతి ఇంటికి కనీసం రూ.లక్ష సాయం చేయాలని షర్మిల డిమాండ్ చేశారు.

# ఎపి ఉద్యోగ సంఘాలు విరాళం

(మొదటిపేజీ తరువాయి)

విరాళం ప్రకటించారు. ఉద్యోగుల సెప్టెంబర్ నెల జీతంలో ఒక రోజు బేసిక్ పే ద్వారా రూ.120 కోట్లు సీఎం సహాయనిధికి విరాళం ఇస్తున్నట్లు వెల్లడించారు. పెన్షనర్లు కూడా ఈ విరాళంలో భాగమైనట్లు పేర్కొన్నారు. ఈ మేరకు అంగీకార పత్రాన్ని జేఏసీ నేతలు కేవి శివారెడ్డి, విద్యాసాగర్ తదితరులు బుధవారం సీఎం చంద్రబాబును కలిసి అందజేశారు. వరద సహాయం నిమిత్తం మొత్తం 8 లక్షల మంది ఉద్యోగులు, పెన్షనర్లు విరాళం అందించారు.

# బాధితులను ఆదుకోవడంలో విఫలం..!

(మొదటిపేజీ తరువాయి)

నిరాశ్రయులైన వారిని తరలించడం కూడా జరగడం లేదని అన్నారు. ముఖ్యమంత్రి పదవిలో ఉండడానికి చంద్రబాబు అనర్హుడని అన్నారు. అధికారంలోకి వచ్చి 4 నెలలు అవుతున్నప్పటికీ.. అధికారులు అందరికీ తనకు నచ్చినట్లుగా పోస్టింగ్‌లు ఇచ్చుకున్నారని అన్నారు. అలాంటి అధికారులు తప్పు చేసేలా చంద్రబాబు ఎలా వ్యవహరించారని జగన్ ప్రశ్నించారు. విజయవాడ లోని న్యూ రాజరాజేశ్వరి పేటలో నీట మునిగిన కాలనీల్లో వైఎస్ జగన్ పర్యటించారు. అక్కడ వరద బాధితులతో మాట్లాడారు. ఆ తర్వాత మీడియాతో మాట్లాడారు. ఇది పూర్తిగా మ్యాన్ మేడ్ ఫ్లడ్స్ అని జగన్ మరోసారి పునరుద్ఘాటించారు. క్రిష్ణా నది కరకట్ట మీద ఉన్న చంద్రబాబు ఇంటిని ముంపు నుంచి కాపాడేందుకే క్రిష్ణాలోని నీటిని బుడమేరులోకి గేట్లు ఎత్తి వదిలారని జగన్ మరోసారి చెప్పారు. దాని వల్లనే బుడమేరు నుంచి వరద విజయవాడను ముంచెత్తిందని అన్నారు. గురువారమే వరద రాబోతోందని తెలిసినప్పుడు.. డ్యామ్ మేనేజ్‌మెంట్ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. అసలు ప్రణాళికబద్ధంగా వ్యవహరించి ఉంటే పరిస్థితి ఇలా ఉండేది కాదని జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. రాజరాజేశ్వరి పేట వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన ఆయన.. బాధితులను పరామర్శించారు. అనంతరం.. చంద్రబాబు సర్కార్ అలసత్వంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్షాలు, వరదల గురించి ముందస్తు సమాచారం ఉంది. అయినా కాస్తో కూస్తో ఆదుకునే ప్రయత్నమూ చేయలేదు. ఎక్కడా రిలీఫ్ క్యాంప్‌లు లేవు. ప్రజలపై చంద్రబాబుకు కనికరం లేదు. విజయవాడలో ఏ కాలనీకి వెళ్లినా.. ఇదే పరిస్థితి కనిపిస్తోంది. వరదతో చంద్రబాబు ఇల్లు మునిగిపోయింది. తన ఇంట్లో ఉండే పరిస్థితి లేదు కాబట్టే కలెక్టరేట్ కార్యాలయంలో ఉండి బిల్డప్ ఇస్తున్నారు.

# హెల్మెట్ ధరించండి

(మొదటిపేజీ తరువాయి)

ధర లేదా సహేతుకమైన ధరలకు హెల్మెట్లను అందించాలని కోరారు. బుధవారం దిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. "2022లో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో 50,029మంది హెల్మెట్ ధరించకపోవడం వల్లే ప్రాణాలు కోల్పోయారు. అందువల్ల, ద్విచక్ర వాహన తయారీదారులకు నా అభ్యర్థన ఏంటంటే.. వాహనం కొనుగోలు చేసేవారికి హెల్మెట్‌లపై కొంత డిస్కౌంట్ ఇవ్వగలిగితే ప్రజల ప్రాణాల్ని కాపాడగలం అనిపించింది" అన్నారు. పాఠశాల బస్సులకు కూడా పార్కింగ్ ఏర్పాటుకు సంబంధించి ఒక ప్లాన్ రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. మోటారు వాహనాల (సవరణ) చట్టం, 2019 ట్రాఫిక్ నేరాలపై భారీగా ఫైన్‌లను అమలు చేసిందన్న ఆయన.. నిజానికి దీన్ని సమర్థంగా అమలుచేయడం కూడా పెద్ద సవాల్‌గా ఉందన్నారు. దేశంలోని ప్రతి తాలుకాలో డ్రైవింగ్ స్కూల్ ప్రారంభించాలన్నది తన ఆశయమని తెలిపారు.

# వరద బాధితులకు ఎన్వీ రమణ సహాయం

(మొదటిపేజీ తరువాయి)

చేతనైనంత సాయం చేయాలని ఈ సందర్భంగా జస్టిస్ ఎన్వీ రమణ పిలుపు నిచ్చారు. సమాజం కోసం అందరూ ముందుకొచ్చి ఆదుకోవాలన్నారు. ఇద్దరు సీఎంల నిర్విరామ కృషికి మద్దతుగా నిలవ వలసిన అవసరం ఉందని జస్టిస్ ఎన్వీ రమణ తెలిపారు. కష్టాల్లో ఉన్న తెలుగు ప్రజలను ఆదుకోవాలని ప్రతి ఒక్కరినీ చేతులు జోడించి ప్రార్థిస్తున్నానన్నారు.

# ఆదిత్యనాథ్‌కి అఖిలేశ్ కౌంటర్

(మొదటిపేజీ తరువాయి)

సమాజ్‌వాది పార్టీపై నోరుపారేసుకున్న ఆ రాష్ట్ర సిఎం ఆదిత్యనాథ్‌పై అఖిలేశ్ యాదవ్ ఎదురుదాడికి దిగారు. 'ఆరోపణ చేసే ముందు దానికి సంబంధించి పూర్తి అర్థం తెలిసి ఉండాలి. డిఎన్ఎ కి పూర్తి అర్థం డియోక్సిరిబోన్యూక్లిక్ యాసిడ్. దీనర్థం నాకు తెలిసి కూడా నేను చెప్పలేకపోయాను' అని బుధవారం అఖిలేష్ తన ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. మంగళవారం యోగి ఆదిత్యనాథ్ సమాజ్ వాది పార్టీని విమర్శించారు. ఆ పార్టీ డిఎన్ఎలోనే 'అరాచకం, గూండాయిజం' ఉందని ఆరోపించారు. 2017 ముందు వరకు ఎస్‌పి అధికారంలో ఉంది. ఆ ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రంలో అల్లర్లు జరిగాయని ఆదిత్యనాథ్ విమర్శించారు. 2017 తర్వాత యుపిలో తమ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటి నుంచి రాష్ట్రంలో ఎలాంటి అల్లర్లు జరగలేదని అన్నారు. 'ఎస్‌పి అభివృద్ధి కోరుకోదు' అని యుపి సిఎం విమర్శించారు. కన్నౌజ్ జిల్లాలో మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడింది ఎస్‌పికి చెందిన నవాబ్ సింగ్ యాదవ్ అని, నివేదికలో ఆయన డిఎన్ఎ నమూనాలు అత్యాచార బాధితురాలితో సరిపోవడంతోనే అరెస్టయ్యారని ఆదిత్యనాథ్ విమర్శించిన విషయం తెలిసిందే.

# భారత్ బయోటెక్ సంస్థ రూ.కోటి విరాళం

**అమరావతి,సెప్టెంబరు 4 (ఆంధ్రపత్రిక):** ఏపీలో వరద బాధితుల సహాయార్థం భారత్ బయోటెక్ సంస్థ రూ.కోటి విరాళం ప్రకటించింది. ఈ మొత్తాన్ని ముఖ్యమంత్రి సహాయ నిధి ఖాతాకు జమచేసినట్టు భారత్ బయోటెక్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ డాక్టర్ కృష్ణ ఎల్ల, ఎండీ సుచిత్ర ఎల్ల ఓ ప్రకటనలో తెలిపారు.

# నిరంతరాయంగా ఆహారం,నీరు సరఫరా..

(మొదటిపేజీ తరువాయి)

చెప్పారు. ప్రతి సచివాలయంలో ఒక మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రతి కుటుంబానికి నిత్యావసరాలు అందజేయాలి. 25 కిలోల బియ్యం, లీటర్ పామాయిల్, 2 కిలోల ఉల్లిపాయలు, 2 కిలోల బంగాళదుంపలు, కిలో చక్కెర ఇవ్వాలి. మొబైల్ రైతుబజార్లు ఏర్పాటు చేసి తక్కువ ధరకు కూరగాయలు అందజేయాలి. ముంపు ప్రాంతాల్లో విస్తృతంగా చర్యలు చేపట్టి సాధారణ స్థితికి తీసుకొస్తున్నాం. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు పరిహారాన్ని ప్రభుత్వం తరపున అందించాలి. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయ చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయని సీఎం చంద్రబాబు తెలిపారు. సిబ్బంది నిరంతరాయంగా పనిచేస్తున్నారని, అధికారులు కూడా అక్కడే ఉండి పర్యవేక్షిస్తున్నారని అన్నారు. విజయవాడలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎక్కడ ఎలాంటి అవసరమొచ్చినా తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. బురద తొలగింపు పనులు ప్రారంభమయ్యాయని చెప్పారు. 62 మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 2,100 మంది పారిశుద్ధ్య సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వందకుపైగా ఫైరిరజన్లు సహాయక చర్యలో పాల్గొన్నాయని, పొక్లెయిన్లు, టిప్పర్ల ద్వారా వేస్టేజ్‌ను తరలిస్తున్నామని తెలిపారు. సహాయచర్యల్లో 32 మంది ఐఏఎస్‌లు పనిచేస్తున్నారు. 179 సచివాలయాలకు 179 సీనియర్ అధికారులకు ఇన్‌ఛార్జులుగా పెట్టాం. ఎవరైనా చనిపోతే మృతదేహాలను బంధువులకు అప్పగిస్తున్నాం. మృతుల కుటుంబాలకు రూ.5లక్షల పరిహారం అందించాలని ఆదేశాలిచ్చాం. మంగళవారం 9,09,191 ఆహార ప్యాకెట్లు పంపిణీ చేశాం. బుధవారం ఇప్పటి వరకు 6లక్షల ఆహార ప్యాకెట్లు పంపిణీ చేశాం. 8.50లక్షల వాటర్ బాటిళ్లు, 3లక్షల లీటర్ల పాలు, 5లక్షల బిస్కెట్ ప్యాకెట్లు అందించాం. 5లక్షల మందికి భోజన ఏర్పాట్లు చేశాం. గర్భిణిలకు ప్రత్యేక వైద్యం అందించాలని ఆదేశాలిచ్చామని వివరించారు. విజయవాడకు బుడమేరు ప్రధాన సమస్యగా తయారైందన్నారు. ప్రధానంగా ఆక్రమణల కారణంగా అది పంజా విసిరిందన్నారు. చిన్న చిన్న వాగులన్నీ కలిసి బుడమేరు పెద్దదిగా మారింది. అటు కృష్ణానది, ఇటు బుడమేరు కలిసి విజయవాడను ముంచెత్తాయి. బుడమేరును గత ప్రభుత్వం పట్టించుకోలేదు. ఐదేళ్లపాటు ఏం చేశారని వైకాపా నేతల్ని ప్రశ్నిస్తున్నాం. వాగులను కబ్జా చేయడమే ఈ దుస్థితికి కారణం. ఆఖరికి పోలవరం కాలువలోనూ మట్టిని తవ్వేశారు. బుడమేరు నీరు కొల్లేరు, కృష్ణానదికి వెళ్లేలా చర్యలు తీసుకుంటాం. బుడమేరు ప్రవాహ దారిలో కాలువలు, వాగుల్లో కబ్జాలు తొలగిస్తాం. ఇలాంటి విపత్తులను అందరూ సమష్టిగా ఎదుర్కోవాలి. వరద బాధితులు అందరికీ న్యాయం చేస్తాం. రేపు ఉదయానికి వరద పూర్తిగా తగ్గిపోతుందని చంద్రబాబు తెలిపారు. అమరావతి మునిగిపోయిందని తప్పుడు ప్రచారం చేయడం సరికాదన్నారు. ఇలాంటి రాజకీయ నేరస్తులను, తప్పుడు ప్రచారం చేసేవారిని సంఘ బహిష్కరణ చేయాలన్నారు.. వైకాపాలాంటి పార్టీకి రాష్ట్రంలో ఉండే అర్హత లేదు. సాయం చేయకపోగా నిందలేసి.. తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ప్రజల కోసం నేను యజ్ఞం చేస్తుంటే.. వైకాపా నేతలు రాక్షసుల్లా అడ్డం పడుతున్నారు. ప్రజలకు సేవ చేస్తూ.. రాక్షసులతో యుద్ధం చేయాల్సి వస్తోంది. ఇకనైనా బురద జల్లడం ఆపి ప్రజలకు క్షమాపణ చెప్పాలని అన్నారు. కేంద్రమంత్రి అమిత్ షాతో ఫోన్లో మాట్లాడాను. వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించాలని కోరా. విజయవాడ, అమరావతి ముంపు బారిన పడకుండా కార్యాచరణ రూపొందిస్తాం. వరద బాధితులను బోట్లలో తీసుకెళ్లడం కోసం డబ్బులు అడిగితే అరెస్టు చేసి కేసులు పెడతామని హెచ్చరించారు. ప్రైవేటు బోట్ల వాళ్లు కూడా డబ్బులు వసూలు చేయొద్దని చెప్పారు. నిత్యావసర వస్తువుల ధరలు పెంచుకుండా ఉండేలా ప్రణాళిక రూపొందించాం. కూరగాయల ధరలు ప్రభుత్వమే ఫిక్స్‌డ్ రేట్ పెడుతుంది. గురువారం నుంచి నిత్యవసర వస్తువుల పంపిణీ చేపడతాం.

# సింగపూర్ చేరుకున్న ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ,సెప్టెంబరు 4 :** భారతదేశం ఎల్లవేళలా సముచిత, ఆదర్శనీయ పెట్టుబడుల విడిది అవుతుందని ప్రధాని నరేంద్ర మోడీ చెప్పారు. మిత్రదేశం సింగపూర్‌లో రెండు రోజుల పర్యటనకు ప్రధాని మోడీ బుధవారం ఇక్కడికి వచ్చారు. ఇండియా సింగపూర్ వ్యూహాత్మక భాగస్వామ్యం, స్నేహం మరింత ఇనుమడింప చేసుకునేందుకు మోడీ ఈ పర్యటన తలపెట్టారు. భౌగోళికంగా అత్యంత కీలకమైన ఈ ఆగ్నేయాసియా దేశం నుంచి భారత్‌కు భారీ పెట్టుబడులను రాబట్టుకునేందుకు ప్రధాని యత్నిస్తారు. సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్ ఆహ్వానం మేరకు సింగపూర్‌లో పర్యటించే ప్రధాని మోడీ పలు కార్యక్రమాలలో పాల్గొంటారు. సింగపూర్‌లోని మూడు తరాల నాయకత్వ శ్రేణులతో ముచ్చటిస్తారని భారత అధికార వర్గాలు తెలిపాయి. సింగపూర్‌కు తన ఆగమనాన్ని ప్రధాని మోడీ సామాజిక మాధ్యమాల్లో ఫోటోతో పాటు పొందుపర్చారు. సింగపూర్‌కు మోడీ వెళ్లడం ఇది ఐదోసారి. భారతదేశంలో సంస్కరణలు, ప్రత్యేకించి యువశక్తి ప్రతిభాపాటవాలు , అపార మానవ వనరులు వంటివి భారత్‌ను సర్వదా పెట్టుబడుల కేంద్రం చేస్తున్నాయని మోడీ తెలియచేసుకున్నారు. ఇరు దేశాల మధ్య విస్తృత సాంస్కృతిక సంబంధాలను ఆశిస్తున్నట్లు వివరించారు. బ్రూనేలో తమ అధికారిక పర్యటనను ముగించుకుని, అక్కడి నుంచి మోడీ సింగపూర్‌లో వాలారు. లయన్ సిటీ సింగపూర్‌కు చేరిన ప్రధానికి అక్కడి హోం , న్యాయ వ్యవహారాల మంత్రి కె షణ్ముగం సాదర స్వాగతం పలికారు. ఇక్కడ ప్రధాని మోడీ ఉత్తేజభరిత కార్యాచరణ స్థాయి చర్చల అజెండా ఖరారు అయిందని ప్రధాన మంత్రి కార్యాలయ వర్గాలు తెలిపాయి. ఇక ప్రధాని మోడీకి గురువారం పార్లమెంట్ ఆవరణలో అధికారిక స్వాగతం పలుకుతారు. తరువాత ఆయన దేశాధ్యక్షులు ధర్మన్ శణ్ముగరత్నంను కలుసుకుంటారు. వీరి మధ్య చర్చలు జరుగుతాయి. గతంలో ప్రధాని మోడీ 2018లో సింగపూర్‌కు వెళ్లారు. ఇప్పుడు ప్రధాని వెంట విదేశాంగ మంత్రి జై శంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్ ఇతర సీనియర్ అధికారులు ఉన్నారు. సింగపూర్‌కు చెందిన సీనియర్ రాజకీయ నాయకులు లూంగ్, గో ఛోక్ టాంగ్‌ను కూడా ప్రధాని కలుస్తారు. మోడీ పర్యటన దశలో సెమీకండక్టరు రంగంలో మానవ వనరుల నైపుణ్యాభివృద్ధికి సంబంధించి ఎంఒయులపై సంతకాలు జరుగుతాయని విదేశాంగ శాఖ తెలిపింది. సింగపూర్‌కు చెందిన సంస్థల ద్వారా భారతీయ యువతకు సరైన నైపుణ్యం కల్పించడం, వారికి రిక్రూట్‌మెంట్లు ఉండటం వల్ల ఇకపై భారతీయ యువతరానికి సింగపూర్ ప్రధాన అవకాశాల వేదిక అవుతుందని ఆశాభావం వ్యక్తం అయింది.

# కశ్మీర్‌కు రాష్ట్ర హోదా తీసుకు వస్తాం

## ఎన్నికల ప్రచారంలో రాహుల్ హామీ



**శ్రీనగర్,సెప్టెంబరు 4 :** కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ జమ్మూ కాశ్మీర్‌లో తమ పార్టీ ఎన్నికల ప్రచారాన్ని బుధవారం ప్రారంభించారు. ఇండియా కూటమి సాయంతో తమ పార్టీ కేంద్ర పాలిత ప్రాంతానికి రాష్ట్ర ప్రతిపత్తి పునరుద్ధరణ జరిగేలా చూస్తుందని రాహుల్ హామీ ఇచ్చారు. 'అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు ముందే జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరించాలని ఆశించాం. కానీ బిజెపి సుముఖంగా లేదు. ఎన్నికలు ముందు నిర్వహించాలని బిజెపి కోరింది' అని ఆయన చెప్పారు. 'బిజెపి కోరుకున్నా, కోరుకోకపోయినా ఈ ప్రాంతానికి రాష్ట్ర హోదా తిరిగి వచ్చేలా చూస్తాం. రాష్ట్ర హోదా పునరుద్ధరణ జరిగేలా ఇండియా కూటమి పతాకం కింద ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాం' అని లోక్‌సభలోని ప్రతిపక్ష నాయకుడు రాహుల్ స్పష్టం చేశారు. రామ్‌బన్ జిల్లా బనీహాలల అసెంబ్లీ నియోజకవర్గంలోని సంగల్దాన్‌లో ఒక ఎన్నికల ర్యాలీలో రాహుల్ ప్రసంగించారు. ఈ నెల 18న తొలి విదతగా మరి 25 అసెంబ్లీ సెగ్మెంట్లతో పాటు బనీహాల్‌లో పోలింగ్ జరుగుతుంది. కాంగ్రెస్ తరపున వికార్ రసూల్ వనీ పోటీ చేస్తున్నారు.

# కంగనా రనౌత్ 'ఎమర్జెన్సీ' మూవీకి కష్టాలు

- సెన్సార్ సర్టిఫికెట్ ఇవ్వాలని ఆదేశించలేం
- స్పష్టం చేసిన బాంబే హైకోర్టు

**ముంబై,సెప్టెంబరు 4 :** కంగనా రనౌత్ 'ఎమర్జెన్సీ' మూవీకి కష్టాలు తప్పడం లేదు. సిక్కు సంస్థలు పెద్ద ఎత్తున ఈ సినిమాని వ్యతిరేకిస్తున్నాయి. విడుదల చేయొద్దని డిమాండ్ చేస్తున్నాయి. ఈ వివాదం కాస్త బాంబే హైకోర్టు వరకూ వెళ్లింది. కోర్టులో అయినా ఊరట వస్తుందని ఆశించిన కంగనా రనౌత్‌కి ఎదురు దెబ్బ తగిలింది. ఇప్పటికే మధ్యప్రదేశ్ హైకోర్టులో ఈ వివాదం కొనసాగుతోంది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్‌కి సెన్సార్ సర్టిఫికేట్ జారీ చేయాలని చెప్పలేమని మధ్యప్రదేశ్ కోర్టు తేల్చి చెప్పింది. ఇప్పుడు బాంబే హైకోర్టు కూడా ఇదే విషయం స్పష్టం చేసింది. మధ్యప్రదేశ్ కోర్టు తీర్పుని ఉల్లంఘించి సర్టిఫికేట్ ఇవ్వాలని ఆదేశించలేమని వెల్లడించింది. సెప్టెంబర్ 18వ తేదీలోగా ఈ సినిమాపై ఎలాంటి అభ్యంతరాలు ఉన్నాయో చెప్పాలని సెన్సార్‌బోర్డ్‌కి తేల్చి చెప్పింది. ఈ సినిమాకి కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్న బాంబే హైకోర్టులో పిటిషన్ వేయగా ఈ విచారణ జరిగింది. ఇద్దరు సభ్యులతో కూడిన ధర్మాసనం ఈ విచారణ చేపట్టింది. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జీవితం ఆధారంగా తెరకెక్కిన ఈ సినిమాని కంగనా రనౌత్ డైరెక్ట్ చేశారు. ప్రొడ్యూసర్ కూడా ఆమే. సెప్టెంబర్ 6వ తేదీనే సినిమా విడుదల కావాల్సి ఉన్నా సిక్కు సంఘాల ఆందోళనలతో వాయిదా పడుతూ వస్తోంది. సిక్కులను చూపించిన విధానం అభ్యంతరకరంగా ఉందని, చరిత్రను మార్చే ప్రయత్నం చేస్తున్నారని మండి పడుతున్నాయి ఆ సంఘాలు. ఈ క్రమంలోనే బాంబే హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. సెన్సార్ సర్టిఫికేట్ ఇవ్వాలని తాము ఆదేశించ లేమని తేల్చి చెప్పింది. మధ్యప్రదేశ్ హైకోర్టు కూడా సినిమాలోని అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోవాలని సెన్సార్ బోర్డ్‌కి సూచనలు చేసింది. 'ఇలాంటి విషయాల్లో ఓ కోర్టు అభిప్రాయాన్ని మరో కోర్టు విభేదించడం సరికాదు. పిటిషనర్లు కోరుకున్న విధంగా ఈ సినిమాకి సెన్సార్ సర్టిఫికేట్ ఇవ్వాలని మేం బోర్డ్‌ని ఆదేశించలేం. అలా అని ఈ పిటిషన్‌ని పక్కన పెట్టడం లేదు. అభ్యంతరాలు పరిగణనలోకి తీసుకోవాలని మాత్రం ఫిల్మ్ సర్టిఫికేషన్ బోర్డ్‌కి చెప్పగలం అని బాంబే హైకోర్టు వ్యాఖ్యానించింది. ఎంతో డబ్బు ఖర్చు పెట్టి సినిమాలు తీస్తారని, ఇలాంటి వివాదాలను గాలికి వదిలేయడం సరికాదని వ్యాఖ్యానించింది బాంబే హైకోర్టు. సీబీఎఫ్‌సీకి కొంత గడువు ఇచ్చింది. వినాయక చవితిని దృష్టిలో పెట్టుకుని వీలైనంత త్వరగా ఈ సమస్యని తేల్చాలని సూచించింది. ఈ విష యంలో ఇంకా ఆలస్యం చేయడం సరికాదని స్పష్టం చేసింది. ఇంత జరిగినా కంగనా రనౌత్ మాత్రం తనకు అనుకూలంగా పోస్ట్ పెట్టుకున్నారు. సినిమాకి సెన్సార్ చేయకపోవడాన్ని బాంబే హైకోర్టు తప్పుబట్టిందని అర్థం వచ్చేలా పోస్ట్ పెట్టారు.

# మరోమారు గోదావరికి వరదపోటు

**భద్రాచలం,సెప్టెంబరు 4 (ఆంధ్రపత్రిక):** ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో' భద్రాచలంలో గోదావరికి వరద పోటెత్తుతున్నది. గంట గంటకు వరధ ఉధృతి పెరుగుతున్నది. నీటి మట్టం 43.1 అడుగులు చేరడంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ఈ క్రమలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచించారు. వాగులు, చెరువులు వద్దకు ఎవరు సందర్శకులు వెళ్ల కూడదని, మత్స్యకారులు గోదావరి వద్దకు వెళ్లవద్దని అధికారులు హెచ్చరించారు. భారీ వర్షాలు కురుస్తున్నందున గోదావరి నీటిమట్టం పెరిగే అవకాశం ఉన్నది. కాగా, 48 అడుగులకు చేరితే రెండో ప్రమాద హెచ్చరిక, 53 అడుగులకు నీటి మట్టం చేరితే మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేస్తారు. ప్రస్తు తం వర్షాలు మహారాష్ట్ర, ఛత్తీసగఢ్‌తో పాటు గోదావరి పరీవాహక ప్రాంతంలో వర్షాలు దంచికొడుతున్నాయి.

# ఫిరాయింపు ఎమ్మెల్యేలకు షాక్

**సిమ్లా,సెప్టెంబరు 4 :** పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు ఇకపై పెన్షన్ నిలిపివేయనున్నారు. దీనికి సంబంధించిన బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదించారు. హిమాచల్ ప్రదేశ్‌లోని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ మేరకు కొత్త బిల్లు ప్రవేశపెట్టింది. ఎమ్మెల్యేల ఫిరాయింపులను అరికట్టేందుకు ఈ చర్యలు చేపట్టింది. హిమాచల్ ప్రదేశ్ శాసనసభ (సభ్యుల భత్యాలు, పెన్షన్) సవరణ బిల్లు 2024ను సీఎం సుఖ్‌విందర్ సింగ్ సుఖు మంగళవారం ఆ రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఫిరాయింపు నిరోధక చట్టాన్ని ఈ బిల్లులో ప్రస్తావించారు. 'రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ ప్రకారం ఏ సమయంలోనైనా అనర్హులుగా ఉన్నట్లయితే, చట్టం ప్రకారం ఒక వ్యక్తి పెన్షన్‌కు అర్హులు కాదు' అని ఆ బిల్లులో పేర్కొన్నారు. కాగా, హిమాచల్ ప్రదేశ్ అసెంబ్లీ ఆమోదించిన కొత్త బిల్లు ప్రకారం ఇతర పార్టీలకు ఫిరాయించిన ఎమ్మెల్యేలకు పెన్షన్ నిలిపివేస్తారు.

# బురద జల్లే కార్యక్రమం మానండి

(మొదటిపేజీ తరువాయి)



రాళ్లు వేయడం సులువని, పనిచేసేవారికి ఎంత కష్టపడుతున్నారో తెలుస్తుందని అన్నారు. అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బుడమేరులోని 90 శాతం ఆక్రమణలే విజయవాడకు శాపంగా మారాయని పవన్ అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో సీఎం చంద్రబాబు సమర్థంగా పనిచేస్తున్నారని కొనియాడారు. ఈ వయసులోనూ జేసీబీలు, ట్రాక్టర్లు ఎక్కి వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తున్నారన్నారు. ఆయన్ను అభినందించాల్సింది పోయి విమర్శలు చేయడం సరికాదని వైకాపా నేతలను ఉద్దేశించి హితవు పలికారు. వైకాపా నేతలు ముందు సహాయ కార్యక్రమాల్లో పాల్గొనాలని.. ఆ తర్వాతే ఆరోపణలు చేయాలన్నారు. వరద ప్రభావిత ప్రాంతాలకు వెళ్లడం లేదంటూ వైకాపా నేతలు చేస్తున్న విమర్శలపై పవన్ స్పందించారు. తాను వెళ్తే సహాయక చర్యలకు ఇబ్బంది కలుగుతుందన్నారు. అధికార యంత్రాంగానికి ఒత్తిడి ఉంటుందని చెప్పడంతో తాను వెళ్లలేదని చెప్పారు. ఇంకా విమర్శించాలనుకుంటే వైకాపా నేతలు నాతో పాటు ఎక్కడికైనా రావొచ్చు. నా కాన్వాయ్‌లోనే తీసుకెళ్తాను. నాతో నడవండి.. ఎలా ఉంటుందో చూడండి. అప్పుడు మీరే సలహా ఇస్తారు. ఇది రాష్ట్ర సమస్య. వైకాపా నేతలు సహాయం చేసి మాట్లాడాలి. ఇళ్లలో కూర్చొని విమర్శలు చేస్తే సరిపోదని పవన్ వ్యాఖ్యానించారు. సహాయ కార్యక్రమాల్లో పంచాయతీరాజ్ శాఖ సిబ్బంది పాల్గొంటున్నారని పవన్ తెలిపారు. 175 బృందాలు విజయవాడ అర్బన్‌లో పనిచేస్తున్నాయని అన్నారు. వరద ప్రభావం లేని జిల్లాల నుంచి వచ్చిన 900 మంది పారిశుద్ధ్య కార్మికులు ఈ కార్యక్రమాల్లో పాల్గొంటున్నట్లు వివరించారు. వరదలకు ఎక్కువగా ఎన్టీఆర్ జిల్లా దెబ్బతిందని తెలిపారు. 26 ఎన్డీఆర్ఎఫ్, 24 ఎస్డీఆర్ఎఫ్ బృందాలు పనిచేస్తున్నాయని తెలిపారు. నేవీ నుంచి 2, ఎయిర్‌ఫోర్స్ నుంచి 4 హెలికాప్టర్ల ద్వారా ఆహార పంపిణీ జరుగుతోందని చెప్పారు. ఇదిలావుంటే బాధితులను ఆదుకోవడ మంటే మాటలు చెప్పడం కాదని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నిరూపించారు. ఏకంగా రూ.4 కోట్ల వరద సాయాన్ని ఆయన ప్రకటించారు. వరద ప్రభావిత గ్రామాలకు ఆయన ఈ విరాళం అందించారు. మొత్తం 400 గ్రామ పంచాయతీలు వరద ముంపు బారిన పడ్డాయని, ఒక్కో పంచాయతీకి ఒక లక్ష రూపాయల చొప్పున నేరుగా పంచాయతీ ఖాతాకు విరాళం పంపిస్తానని ప్రకటించారు. రూ.4 కోట్లు మొత్తాన్ని ముంపు గ్రామ పంచాయతీలకు అందించాలని నిర్ణయించుకున్నట్టు ఆయన తెలిపారు. ఇక తెలంగాణ ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ. కోటి విరాళం అందించనున్నట్టు పవన్ కల్యాణ్ వెల్లడించారు. ఈ మేరకు పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయంలో బుధవారం ఆంధ్రప్రదేశ్ వరద పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు. వరద ప్రభావిత ప్రాంతాలలో నెలకొన్న పరిస్థితులు, గ్రామాలలో తాగు నీరు, ఆహారం సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు, ఎగువ నుంచి వస్తున్న వరద ప్రవాహం నేపథ్యంలో ఏలేరు జలాశయానికి వరద ముప్పు పొంచి ఉన్నందున ముంపునకు గురయ్యే గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలని కాకినాడ జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశించారు. ప్రజలకు నిత్యావసరాలు, ఆహారం, తాగు నీరు, ఔషధాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఏలేరు రిజర్వాయర్ పరిస్థితిపై ఆయన జిల్లా అధికార యంత్రాంగంతో మాట్లాడారు. లేరుకి వచ్చిన వరద నీరు, ఈ రోజు సాయంత్రం నుంచి నీటిని విడుదల చేయాల్సిన పరిస్థితులపై కలెక్టర్ వివరించారు. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకి ఏలేరు రిజర్వాయర్‌కి 20.2 టీఎంసీల నీరు చేరుకుందని, క్రమంగా నీరు వదలాల్సి ఉంటుందని వెల్లడించారు. బుధవారం 500 క్యూసెక్కుల నీరు దిగువకు వదులుతామని, పిఠాపురం, పెద్దాపురం నియోజక వర్గాల వైపు నీరు మళ్లుందని చెప్పారు. ముంపు గ్రామాల ప్రజలకు అవసరమైన ఆహారం, తాగు నీరు, ఔషధాలు సిద్ధం చేసే విషయంలో రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీరాజ్ అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.

## దగ్గుబాటి పురందేశ్వరిని కలిసిన గంకల కవిత అప్పారావు



**విశాఖపట్నం, సెప్టెంబర్ 4 (ఆంధ్రపత్రిక):** బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరిని బుధవారం నగరంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం శాసన సభ్యులు పెన్మత్స విష్ణు కుమార్ రాజు సమక్షంలో 48వ వార్డు కార్పొరేటర్,జీవీఎంసీ భారతీయ జనతా పార్టీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత అప్పారావు మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గంకల కవిత అప్పారావు మాట్లాడుతూ, విశాఖ నగరంలో కొండవాలు ప్రాంతంలో పలు సమస్యలు నెలకొని ఉన్నాయని వాటి పై సమస్యలు పరిష్కారం చూపాలని కోరారు. ఈ సందర్భంగా గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమం ద్వారా ప్రతి రోజు ఉదయం నుంచి రాత్రి వరకు వార్డులో పర్యటన చేస్తూ ప్రజా సమస్యలు పరిష్కారం కోసం జీవీఎంసీ కౌన్సిల్ లో గళం వినిపించి సమస్య పరిష్కారం చూపుతున్న గంకల కవిత అప్పారావుకు పురందేశ్వరి అభినందనలు తెలిపారు.

## విజయవాడ వరద బాధితులకు విశాఖ నుంచి సహాయం

**జిల్లా నుంచి 71,500 అల్పాహార ప్యాకెట్లు, 68వేల భోజనం ప్యాకెట్లు - లక్ష పాల ప్యాకెట్లు, 80 వేల వాటిర్ బాటిళ్లతో పాటు 48,500 రాత్రి భోజనం పార్శిళ్లు-ట్రక్కుల ద్వారా తరలింపు ప్రక్రియను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**



**విశాఖపట్టణం, సెప్టెంబర్ 4 (ఆంధ్రపత్రిక):**విజయవాడ వరద బాధితులకు విశాఖపట్టణం జిల్లా యంత్రాంగం బాసటగా నిలిచింది. వివిధ స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో అల్పాహారం, భోజనం, రాత్రి భోజనం, పులిహోర, పాలు, తాగునీరు, బిస్కెట్లు, రొట్టెలు, కొవ్వొత్తులు సమకూర్చి ప్రత్యేక వాహనాల ద్వారా విజయవాడ తరలించింది. పూర్తి ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పర్యవేక్షించారు. బాధితులకు అండగా నిలవాలని వివిధ సంస్థలకు, ప్రభుత్వ శాఖలకు సూచించగా చాలా మంది సానుకూలంగా స్పందించారు.3న సింహాచలం దేవస్థానం వారు 10వేల పులిహోర ప్యాకెట్లను సమకూర్చారు. మధ్యాహ్న భోజనానికి లెమన్ రైస్ 10వేల ప్యాకెట్లను, రాత్రి భోజనం కోసం మరొక 9వేల ప్యాకెట్లను అందజేశారు. కనకమహాలక్ష్మి దేవస్థానం నుంచి మధ్యాహ్న భోజనం 8వేల ప్యాకెట్లను పంపించారు. అలాగే గీతం యూనివర్శిటీ నిర్వాహకులు రాత్రి భోజనం కోసం 10వేల పులిహోర ప్యాకెట్లను సిద్ధం చేసి పంపించారు. సాయిరాం పార్లర్ నిర్వాహకులు అల్పాహారం నిమిత్తం 5వేల పొంగల్ ప్యాకెట్లను సమకూర్చగా.. ఎస్.కె.ఎం.ఎల్. సప్లైస్ వారు 21,500 టమోటా బాత్ ప్యాకెట్లను అందజేశారు. అక్షయ పాత్ర నిర్వాహకులు మధ్యాహ్న భోజనం నిమిత్తం 10వేలు, రాత్రి భోజనం నిమిత్తం మరొక 10వేల పులిహోర ప్యాకెట్లను సమకూర్చారు. ఎస్.కె.ఎం.ఎల్. మధ్యాహ్న భోజనం కోసం సాంబార్ రైస్ 20 వేల ప్యాకెట్లు, పెరుగన్నం 20వేల ప్యాకెట్లు, రాత్రి భోజనం నిమిత్తం 19,500 కిచిడీ ప్యాకెట్లను అందజేశారు.4న అవసరాలను దృష్టిలో పెట్టుకొని గీతం నిర్వాహకులు 10వేల పోహ ప్యాకెట్లను, అక్షయ పాత్ర వాళ్లు 10వేల పులిహోర ప్యాకెట్లను, సాయిరాం పార్లర్ వాళ్లు 5వేల ఉప్మా ప్యాకెట్లను, ఎస్.కె.ఎం.ఎల్. సప్లైస్, కృష్ణారెడ్డి క్యాటరింగ్ నిర్వాహకులు చెరొక 5వేల చొప్పున టమోటా బాత్ ప్యాకెట్లను అందజేశారు.

ఇదిలా ఉండగా డీఆర్డీఏ పరిధిలో 5వేల ఆహార పొట్లాలు, 1800 తాగునీటి బాటిళ్లు, 3వేల టెట్రా పాల ప్యాకెట్లు, 2000 బిస్కెట్ ప్యాకెట్లు రెండు లారీల సాయంతో విజయవాడ తరలించారు. అలాగే వివిధ సంస్థల సాయంతో నాలుగవ తేదీన జిల్లా నుంచి 20వేల తాగునీటి ప్యాకెట్లు, 80వేల వాటిర్ బాటిళ్లు, ఒక 1.3 లక్షల పాల ప్యాకెట్లు, 13వేల రొట్టెల ప్యాకెట్లు, 10వేల బిస్కెట్ ప్యాకెట్లు, 20వేల కొవ్వొత్తుల ప్యాకెట్లు, 20 వేల అగ్గిపెట్టల ప్యాకెట్లను జిల్లా యంత్రాంగం సమకూర్చి వివిధ ట్రక్కుల ద్వారా విజయవాడ తరలించింది. నాలుగో తేదీ సాయంత్రం కూడా కొన్ని సంస్థలు, అధికార యంత్రాంగం సాయంతో సమకూర్చిన పాలప్యాకెట్లను కూడా పంపించింది. ఈ ప్రక్రియనంతటినీ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశాల మేరకు జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్ పర్యవేక్షించారు.

## వరద సహాయక చర్యల్లో నిమగ్నమైన జీవీఎంసీ అధికార యంత్రాంగం



**విశాఖపట్నం, సెప్టెంబర్ 4 (ఆంధ్రపత్రిక):** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వరద సహాయక చర్యల్లో పాల్గొనేందుకు జీవీఎంసీ అధికారులు, ఉద్యోగులు, పారిశుధ్య కార్మికులు మంగళవారం అర్ధరాత్రి విజయవాడకు చేరుకొని బుధవారం వరద ముంపు ప్రాంతాల్లో పాల్గొని ప్రజలకు సేవలు అందిస్తున్నారని జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్ బుధవారం విజయవాడ నుండి తెలిపారు.

విజయవాడ 64 వార్డులో "నున్న" ప్రాంతం వద్ద గల కండ్రేగ ప్రదేశాలలో వరదల్లో చిక్కుకున్న ప్రజలకు ఆహార ప్యాకెట్లు, వాటర్ బాటిల్స్ జీవీఎంసీ ఉద్యోగులతో పంపిణీ చేసే కార్యక్రమాన్ని జీవీఎంసీ కమిషనర్ స్వయంగా నిర్వహిస్తు పర్యవేక్షణ చేస్తున్నానని తెలిపారు. జీవీఎంసీ అధికారులు, ఉద్యోగులు, పారిశుధ్య కార్మికులు విజయవాడలో గల 20వ వార్డు నుండి 64వ వార్డు వరకు పలుచోట్ల ప్రజలకు అందించే సహాయక చర్యలలో నిమగ్నమై ఉన్నారని, సహాయక చర్యల్లో ఇబ్బందులు కలుగకుండా ఉద్యోగులకు అధికారులకు మధ్య సమాచారం నిమిత్తం జీవీఎంసీ వైర్లెస్ వాకి టాకీ సెట్ ల ద్వారా సమాచారాన్ని అందించడంలో సులభతరం చేయడం జరిగిందని కమిషనర్ తెలిపారు.

తనతో పాటు చైల్డ్ వెల్ఫేర్ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి కూడా వరద ముంపు ప్రాంతాల్లో ఆహార పొట్లాలు పంపిణీ కార్యక్రమంలో సేవలందిస్తున్నారని కమిషనర్ తెలిపారు.

# బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్

### వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ, ఆహారం మరియు ప్రజా పంపిణీ



**విజయవాడ ,సెప్టెంబర్ 4 (ఆంధ్రపత్రిక) :** బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ వినియోగదారుల వ్యవహా రాలు, ఆహారం మరియు ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పని చేస్తున్నది, ఇది BIS చట్టం 2016 ప్రకారం ప్రామాణీకరణ, మార్కింగ్ మరియు నాణ్యత ధృవీకరణ కార్యకలాపాల సామరస్య అభివృద్ధి కోసం స్థాపించబడిన భారతదేశ జాతీయ ప్రామాణిక సంస్థ. ISI మార్క్) వస్తువుల, నిర్వహణ వ్యవస్థ ధృవీకరణ మరియు దానితో అనుసంధా నించబడిన లేదా దానికి సంబంధించిన విషయాల కోసం. సురక్షితమైన, నమ్మదగిన నాణ్యమైన వస్తువులను అందించే అనేక మార్గాల్లో జాతీయ ఆర్థిక వ్యవస్థకు ట్రేస్బిలిటీ మరియు టాంజిబిలిటీ ప్రయోజనాలను అందిస్తోందిబీ వినియోగదారులకు ఆరోగ్య ప్రమాదాలను తగ్గించడంబీ ఎగుమతులు మరియు దిగుమతుల ప్రత్యామ్నాయాన్ని ప్రోత్సహించడంబీ హాల్మార్కింగ్ ద్వారా రకాలు మొదలైన వాటి విస్తరణపై నియంత్రణ. ప్రమాణీకరణ, ధృవీకరణ మరియు పరీక్ష సమయంలో, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ వినియోగదారుల రక్షణ మరియు ఉత్పత్తుల నాణ్యతకు సంబంధించి హక్కుల గురించి చాలా శ్రద్ధ వహిస్తుంది మరియు అందువల్ల ప్రమాణాల క్లబ్ కార్యకలాపాలు, ప్రమాణీకరణ కోసం విద్యా వినియోగ కార్యక్రమాల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించడానికి వివిధ కార్యకలాపాలను క్రమం తప్పకుండా నిర్వహిస్తుంది. , వినియోగదారుల అవగాహన కార్యక్రమాలు, పరిశ్రమలకు బహిర్గత సందర్శనలు మొదలైనవి.పరిశ్రమ ప్రయోజనాల కోసం BIS "మనక్ మంథన్" పేరుతో కొత్త చర్చా-కార్యక్రమాలను నిర్వహించడం ప్రారంభించిందని మీకు తెలుసు, ఇది ప్రతి నెలా షెడ్యూల్ చేయబడుతుంది మరియు కొత్త ప్రమాణాలను ప్రారంభించడం మరియు ముఖ్యమైన పునర్విమర్శల సవరణలు మరియు విస్తృత సర్క్యులేషన్ డ్రాఫ్ట్లను స్థానికంగా పంచుకోవడం కోసం ఉద్దేశించబడింది. తయారీదారులు, ఇండస్ట్రియల్ మరియు ట్రేడ్ బాడీస్, ఛాంబర్స్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీ అసోసియేషన్లు, PSUలు లేదా అటువంటి ఉత్పత్తులను ఉపయోగించే సంస్థలు, ప్రభుత్వ విభాగాలు, నియంత్రణ సంస్థలు, లేబొరేటరీలు, పౌర సమాజ సమూహాలు మరియు విద్యాసంస్థలు.దీనికి సంబంధించి BIS, విజయవాడ, ఆంధ్రప్రదేశ్, మనక్ మంథన్ని 04 సెప్టెంబర్ 2023న అనంతపురంలోని హోటల్ మాసినేని గ్రాండ్లో నిర్వహించింది.భారతీయ ప్రమాణాల పునర్విమర్శ IS 12786: 2024-ఇరిగేషన్ ఎక్విప్మెంట్ - ఇరిగేషన్ లేటరల్స్ కోసం పాలిథిలిన్ పైపులు -స్పెసిఫికేషన్ (మొదటి పునర్విమర్శ)కార్యక్రమంలో, ఇండియన్ స్టాండర్డ్ గురించి చర్చలు జరిగాయి, 12 మిమీ నుండి 32 మిమీ వరకు బయటి వ్యాసం కలిగిన పాలిథిలిన్ పైపుల అవసరాలు నీటిపారుదల కోసం ఉపయోగించబడతాయి, అవి బ్రాంచ్ సప్లై లైన్లలో నేరుగా లేదా స్ప్రేయర్లు లేదా డ్రిప్పర్లు లేదా ఉద్గారకాలు అమర్చబడి ఉంటాయి. ఉత్పత్తి సమయంలో పైపులో ఏర్పడిన అమరిక యొక్క అర్థం.పైపుల వర్గీకరణ, పదార్థం, డైమెన్షనల్, పనితీరు, పరీక్ష మరియు ప్రమాణం యొక్క ఇతర అవసరాలు పాల్గొనేవారితో చర్చించబడ్డాయి.వివిధ పైపుల తయారీ కంపెనీలకు చెందిన 30 మంది క్వాలిటీ కంట్రోల్ సిబ్బంది ఈ శిక్షణకు హాజరయ్యారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మల్లెల రాజేష్ నాయుడు జన్మదిన వేడుకలు





**మెగా రక్తదాన శిబిరానికి స్పందన.. స్వచ్ఛందంగా తరలివచ్చి రక్తదానం చేసిన 72 మంది- చిలకలూరిపేట ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో 80 మంది రోగులకు బ్రెడ్లు పండ్లు పంపిణీ-బాపూజీ వృద్ధాశ్రమం సాయి ప్రశాంతి వృద్ధాశ్రమాలలో అన్నదానం-కొండ్రుపాడు రహదారి పక్కన నివసిస్తున్న ఎస్టి(యానాది) 250 మందికి అన్నదానం.. దుప్పట్ల పంపిణీ**

**చిలకలూరిపేట సెప్టెంబర్ 4 (ఆంధ్రపత్రిక):** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, ఎం ఆర్ ఫౌండేషన్ చైర్మన్ మల్లెల రాజేష్ నాయుడు పుట్టినరోజు వేడుకలు బుధవారం చిలకలూరిపేట లో ఘనంగా జరిగాయి. చిలకలూరిపేట పట్టణంలోని ఎన్నార్టీ సెంటర్లో ఉన్న శ్రీ శ్రీనివాస ఫంక్షన్ హాల్ లో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. 72 మంది స్వచ్ఛందంగా ఈ శిబిరంలో పాల్గొని రక్త దానం చేశారు. ముందుగా టీం ఎం.ఆర్.ఎన్ టీడీపీ ఆధ్వర్యంలో రాజేష్ నాయుడుకి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఏర్పాటుచేసిన కేకును పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, మల్లెల రాజేష్ నాయుడు అభిమానులు, కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నాయకులు చిలకలూరిపేట ఏరియా ప్రభుత్వ వైద్యశాలలో 80 మంది రోగులకు బ్రెడ్లు పండ్లు పంపిణీ చేశారు. పట్టణంలోని బాపూజీ వృద్ధాశ్రమం, సాయి ప్రశాంతి వృద్ధాశ్రమాలలో అన్నదాన కార్యక్రమాలు జరిగాయి నరసరావుపేట రోడ్డులో కొండ్రుపాడు వద్ద రోడ్డు పక్కన నివసిస్తున్న ఎస్టీ (యానాది) వాసులు 250 మందికి అన్నదానం చేశారు. మంగళవారం అర్ధరాత్రి కోట నాగపూర్ణ చంద్రరావు ఆధ్వర్యంలో కేక్ కటింగ్, దుప్పట్ల పంపిణీ జరిగింది. రక్త దాన శిబిరం వద్ద ఇంటూరి మణికంఠ ఆధ్వర్యంలో 300 మందికి బోజన సౌకర్యం ఏర్పాటు చేశారు. కార్యక్రమాల్లో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి పదో వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి, 15 వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, మల్లెల కోటేశ్వరరావు, కౌన్సిలర్లు షేక్ జమీలా, చెమిటిగంటి పార్వతీదేవి, షేక్ నసీమబేగం, నాగురా, బిట్రా రాజేంద్ర, గాలి బుచ్చయ్య , ఎం.వి రత్నారెడ్డి, గుంజి వీరాంజనేయులు, తోట బ్రహ్మాస్వాములు, యాదాల సుజాత, తిమ్మిశెట్టి కోటేశ్వరరావు, బొంతా రమణయ్య, బొంతా తిరుపతయ్య, నిశ్శంకర పిచేశ్వరరావు, గుంజి బాజీ, ఉప్పు గోపి, తోట సురేష్, మిరియాల సురేష్, అల్లం ఆంజనేయులు, కటకంశెట్టి వీరబ్రహ్మం, కటకంశెట్టి శ్రీనివాసరావు, రామిశెట్టి తాండవేశ్వరరావు, సయ్యద్ ఇక్బాల్, గౌస్, నాగూర్, షేక్ వలి, వడ్లాన అలెగ్జాండర్, చోటు సుభాని, తోట కోటి, శ్రీనివాసరావు, మాద కోటేశ్వరరావు, అల్లం సాంబశివరావు, ఎం.ఆర్.పి.ఎస్ నాయకులు అద్దంకి బాబు, ప్రత్తిపాటి కోటి , చిలకలూరిపేట పట్టణంతోపాటు నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు మల్లెల రాజేష్ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజయవాడ వరద బాధితులకు ధైర్యం చెబుతూ స్వయంగా భోజనం, త్రాగునీటిని అందిస్తున్న మంత్రి కందుల దుర్గేష్





**రాజమహేంద్రవరం సెప్టెంబర్ 4 (ఆంధ్రపత్రిక):** విజయవాడ నగరంలోని కొన్ని లోతట్టు ప్రాంతాలు నీట మునగటం వలన ప్రజలు చాలా ఇబ్బందికరమైన పరిస్థితులు ఎదుర్కొంటున్నారని ఇది చాలా బాధాకరమైన విషయమని, ముంపు బాధితులను ప్రభుత్వాన్ని విధాలు ఆదుకుంటుందని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రాఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. బుధవారం మంత్రి కందుల దుర్గేష్ విజయవాడ నగరంలోని వరద ముంపుకు గురైన విద్యాధరపురం, కబేల సెంటర్ లోని లోతట్టు ప్రాంతాలను సందర్శించి ప్రజల ఇబ్బందులు తెలుసుకుని ఆ ప్రాంత వరద బాధితులకు ఆహార పదార్థాలు, వాటర్ బాటిల్స్ అందజేస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలు వలన విజయవాడ నగరంలోని పలు ప్రాంతాలు గురికావడం చాలా బాధాకరమైన విషయం అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ముంపుకు గురైన లోతట్టు ప్రాంతాలను పరిశీలించి ప్రజలకు ధైర్యం చెబుతున్నారన్నారు. ప్రజలకు సహాయ సహకారాలు అందించే విధంగా ఎన్డీఆర్ఎఫ్ బలగాలు, ప్రభుత్వ యంత్రాంగం రంగంలోకి దిగి యుద్ధ ప్రాతిపదికన సహాయక పునరావాస కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేసామన్నారు. ఈ సందర్భంగా మంత్రి ముంపు గురైన భవాని ప్రాంతంలో ట్రాక్టర్ ట్రక్కులో నిలబడి ముంపు బాధితులకు మంత్రి కందుల దుర్గేష్ స్వయంగా ఆహార పదార్థాలను త్రాగునీటిని అందిస్తున్నారు. వరదల తగ్గిన వెంటనే ప్రభుత్వ యంత్రాంగం వరద ముంపు ప్రాంతాల్లోని ఇంటింటికి వెళ్లి ఎన్యుమరేషన్ చేసి బాధితులను ఆదుకుంటుందని మంత్రి తెలిపారు.

# నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

### కలెక్టర్ హరేంధిర ప్రసాద్



**విశాఖపట్నం, సెప్టెంబర్ 4 (ఆంధ్రపత్రిక):** యూపీఎస్సీకి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలని కలెక్టర్ హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. భీమిలి యూపీహెచ్సీని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ బుధవారం సందర్శించారు. చికిత్స నిమిత్తం వచ్చిన రోగులతో మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న సౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవలు, మందుల వివరాలు తెలుసుకున్న కలెక్టర్ వైద్యులు, ఇతర ఉద్యోగులతో మాట్లాడి ప్రజలకు నాణ్యమైన సేవలందించాలని సూచనలు, చేశారు. ఆయన వెంట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పి. జగదీశ్వరరావు, వైద్యాధికారులు, వైద్యులు సిబ్బంది ఉన్నారు.

## పశు జీవాలకు నష్టం జరగకుండా చర్యలు



**బాపట్ల ,సెప్టెంబర్ 4 (ఆంధ్రపత్రిక) :** పశు, జీవాలకు ఎలాంటి నష్టం జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి చెప్పారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువుల దాణా, ఔషధాల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ వెంకటమురళి, బాపట్ల పార్లమెంటు సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్, వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు కలిసి బుధవారం ప్రారంభించారు. వాహనాలను జెండా ఊపి లంక గ్రామాలకు పంపారు. పశువులకు టీకాలు వేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. పశువులకు ఎలాంటి వ్యాధులు రాకుండా ముందస్తుగా టీకాలు వేయాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. వరద విపత్తుతో నీట మునిగిన లంక గ్రామాల పశువులకు దాణా లేకుండా పోయిందన్నారు. జల దిగ్బంధంతో చిక్కుకున్న పశువులను కాపాడుకోవడానికి పశు పోషకులు ఇబ్బందులు పడుతున్నారని వివరిం చారు. ఈ నేపథ్యంలో రూ.15 లక్షల విలువైన 95 మెట్రిక్ టన్నుల సంపూర్ణ మిశ్రమ దాణా పంపిణీ చేస్తున్నామన్నారు. అలాగే పశువుల అత్యవసర ఔషధాల కొరకు రూ రెండు లక్షల విలువైన ఔషధాలు లంక గ్రామాలలోకి పంపుతున్నామన్నారు. మొబైల్ పశు వైద్యశాలను లంక గ్రామాలలో పశువులకు అందుబాటులో ఉంచుతున్నామన్నారు. ఈ కార్యక్ర మంలో నక్కా ఆనందబాబు, పశుసంవర్ధక శాఖ జెడి డాక్టర్ హను మంతరావు, పశు వైద్యాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైన అనపర్తి శ్యామల కుమారి



**ప్రత్తిపాడు,సెప్టెంబర్ 4 (ఆంధ్రపత్రిక) :** కాకినాడ జిల్లా.ఉత్తమ ఉపాధ్యాయినిగా ప్రత్తిపాడు మండలం ఏలూరు ఎంపీపీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయిని అన్నపర్తి శ్యామలాకుమారిని ఎంపిక చేసిన ఓట్టు ఎంఈవో రాజబాబు తెలిపారు .విద్యాకార్యక్రమాల అమలు, బోధన తదితర అంశాల్లో ఆమె విశిష్ట మైన సేవలు అందిస్తు న్నందుకు గాను మండలం నుంచి ఎంపిక చేశారు. కాకినాడలో గురుపూజోత్సవం నాడు ఆమె పురస్కా రాన్ని అందుకోనున్నారు. అనంతరం ప్రత్తిపాడు మండల పరిషత్తు, ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగే వేడుకలో శ్యామల టీచరును సన్మానం ఏర్పాటు చేసినట్లు యూటీఎఫ్ నాయకులు తెలిపారు.

## ఫుడ్ క్రాఫ్ట్ ఇనిస్టిట్యూట్‌లో డిప్లొమా ఇన్ బాంకెట్ మేనేజర్ కోర్సు




**విశాఖపట్నం, సెప్టెంబర్ 4( ఆంధ్రపత్రిక ):** స్థానిక ఫుడ్ క్రాఫ్ట్ ఇనిస్టిట్యూట్ లో 23వ బ్యాచ్ ఆఫ్ ప్రీ-రిలీజ్ కోర్సులు- డిప్లొమా ఇన్ బాంకెట్ మేనేజర్ కోర్సును ఇన్స్టిట్యూట్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు . అతిథి ప్రశాంత్ అవస్థి కీలకోపన్యాసం చేసారు. సాయుధ దళాల సిబ్బంది పౌర జీవితానికి మారడానికి సిద్ధమవుతున్నప్పుడు వారి వృత్తి పరమైన నైపుణ్యాలను పెంపొందించడంలో కోర్సు యొక్క ప్రాముఖ్యతను వివరించారు . ఈ కార్యక్రమంలో నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ రూపొందించిన పాఠ్యాంశాల ఔచిత్యాన్ని ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ ఉజ్వల్ కుమార్ ఘటక్ పాల్గొని తెలిపారు . ఫుడ్ క్రాఫ్ట్ ఇనిస్టిట్యూట్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. వెంకటరమణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం విజయవంతం చేయడంలో అపూర్వ సహకారం అందించిన ప్రముఖులు, అధ్యాపకులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## నేత్రదానంపై అవగాహన సదస్సు



**విశాఖపట్నం, సెప్టెంబర్ 4 (ఆంధ్రపత్రిక):** ప్రభుత్వ ప్రాంతీయ నేత్ర వైద్య శాల సూపరింటెండెంట్ డాక్టర్ వీ మీనాక్షి ఆధ్వర్యంలో నేత్ర దానం పై అవగాహన కార్యక్రమాన్ని రోగులకు, రోగుల భంధువులకి నిర్వహించారు. ఈ కార్యక్రమమ్ లో హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ ఆఫ్ ఆప్తాల్మాలజీ డాక్టర్ ప్రభాకర శాస్త్రి పాల్గొని మాట్లాడుతూ, నల్ల గుడ్డు అంధత్వం బారిన పడి అనేక మంది చూపు కోల్పోతున్నారని ప్రతి ఒక్కరూ నేత్ర దానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రొఫెసర్ డాక్టర్ జ్యోతిర్మయి మాట్లాడుతూ, ప్రజల్లో నేత్ర దానం పట్ల అనేక అపోహలు ఉన్నాయని, నివృత్తి చేసేలా జిల్లా అంధత్వ నివారణ సంస్థ అనేక అవగాహన కార్యక్రమాలు చేపట్టారని ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని చెప్పారు. ప్రాంతీయ నేత్ర వైద్య శాల ఆర్ ఏం ఓ డాక్టర్ నవీన్ కుమార్ కార్యక్రమానికి హాజరుయిన ప్రతి ఒక్కరితో ప్రతిజ్ఞ చేయించారు. రోగులకు వారితో వచ్చిన బంధువులకు కరపత్రాలు పంపిణీ చేసి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం లో హెడ్ నర్స్ రాజేశ్వరి పీ ఎం ఓ ఓ లు ఉమా శ్రీనివాస్, సురేష్, కౌన్సిలర్ లు పూర్ణిమ,సుజాత,పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్యులు, సిబ్బంది, ట్రీట్మెంట్ కోసం వచ్చిన రోగులు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో మాడుగుల ఎమ్మెల్యే బండారు



**కె.కోటపాడు సెప్టెంబర్4(ఆంధ్రపత్రిక):** మండలంలోని కింతాడ పంచాయతీ శివారు గొల్లలపాలెం గ్రామంలో బుధవారం భక్తి, శ్రద్ధలతో ఘనంగా జరిగిన శ్రీ కృష్ణా ష్టమి వేడుకల ముగింపు ఉత్సవంలో మాడు గుల శాసనసభ్యులు, రాష్ట్ర మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి, తెలుగుదే శం పార్టీ మాడుగుల నియోజకవర్గం నేత పైలా ప్రసాదరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ కృష్ణ భగవానుడిని సత్యనారాయణ మూర్తి, ప్రసాదరావు దర్శించుకుని పూజించారు. శ్రీకృష్ణ భగవానుడిని దర్శించుకున్న వారిలో కింతాడ ఎంపీటీసీ సభ్యురాలు పల్లా కన్నమ్మ, ఉపసర్పంచి బండారు ముత్యాలనాయుడు, మండల టిడిపి అధ్యక్షుడు రొంగలి మహేష్, క్లస్టర్ ఇంచార్జి కన్నూరు సూర్యనారాయణ, టిడిపి నాయకులు కశిరెడ్డి అప్పలనాయుడు, బత్తి వెంకట రమణ, బండారు నరసింహనాయుడు, జోగ దేముడు, ఒమ్మి వెంకటరావు, ఒమ్మి అప్పారావు, బొట్ట ముత్యాలనాయుడు, జూరెడ్డి రాము, పూడి నారాయణ మూర్తి, పూడి శ్రీనివాస్, పైల నారాయణమూర్తి, వి.ఎస్.నాయుడు, యడ్ల రమేష్, రొంగలి అప్పలనాయుడు తదితరులు ఉన్నారు.

# ధర్మగిరి వేద విజ్ఞాన పీఠంను తనిఖీ చేసిన అదనపు ఇఓ

తిరుమల, ఆంధ్రపత్రిక : తిరుమలలోని ధర్మగిరి వేద విజ్ఞాన పీఠాన్ని బుధవారం సాయంత్రం టీటీడీ అదనపు ఇఓ సి హెచ్ వెంకయ్య చౌదరి పరిశీలించారు. అందులో భాగంగా వేద విజ్ఞాన పీఠంలో వేద విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించి, టిటిడి కల్పిస్తున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఈ సత్యనారాయణ, ధర్మగిరి ప్రిన్సిపల్ అవధాని, విజిఓ రాంకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి భాధ్యత

## జన సేన పార్టీ సీనియర్ నేత దాసరి రవిశంకర్

**వేంపల్లి, సెప్టెంబర్ 4 (ఆంధ్రప్రత్రిక)::** రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా క్లీన్ఆంధ్ర–గ్రీన్ ఆంధ్ర అనే నినాదంతో పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు చక్రాయపేటలో డాక్టర్ రవిశంక ర్,కరీముల్లా,రఫీలు పచ్చని మొక్కలు నాటారు.ఒక ప్రభుత్వ కాలం ఐదు సం మనిషి సగటు జీవిత కాలం 67 నుంచి 70 సంవత్సరాలని చెప్పారు అంతే కాకుండా ఉసిరి, చింత 100 సంవత్సరాలని ,వేప చెట్టు 200 సం రావి చెట్టు సగటు జీవిత కాలాలు 2,500 సంవత్సరాలన్నారు తరాలు మారినా మనం నాటే ఒక మొక్క మరో రెండు తరాలకు ఆక్సిజన్,పండ్లు,ఔషధ ఫలాలు, పర్యావరణ సమతుల్యత అందిస్తూ,పర్యావరణాన్ని పరిరక్షిస్తుందని చెప్పారు జనసేన పార్టీ అధినేత ఎఉ పముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు మనమిచ్చే నిజమైన జన్మదిన బహుమతి భావితరాలకు స్వచ్ఛమైన ప్రకృతిని అందించడమేనని డాక్టర్ రవి శంకర్ తెలియజేశారు

# జిల్లా ఎస్పీకి శ్రీవారి పాదాల చిత్రపటం అందజేసిన రాయల్ గోపాల్



**హిందూపురం, సెప్టెంబర్ 4 (ఆంధ్రప్రత్రిక)** పట్టణంలో బుధవారం నిర్వహించిన వినాయక ఉత్సవాల శాంతి కమిటీ సమావేశానికి హాజరైన జిల్లా ఎస్పీ రత్నకు తిరుమల తిరుపతి శ్రీవారి పాదాల చిత్రపటాన్ని శ్రీ పేట వెంకటరమణ స్వామి దేవాలయ మాజీ చైర్మన్ రాయల్ గోపాల్ అందజేశారు. ఈ సందర్భంగా రాయల్ గోపాల్ మొట్టమొదటి సారి జిల్లా ఎస్పీ రత్నని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి శ్రీవారి పాదాల మెమెంటో అందజేశారు. వినాయక చవితి ఉత్సవాలు జయప్రదం చేయడానికి తమవంతు కృషి చేస్తామని ఎస్పీతో రాయల్ గోపాల్ పేర్కొన్నారు.

## 9న వ్యవసాయ కార్మిక సంఘం

# జిల్లా విస్తృత సమావేశం జయప్రదం చేయండి

**బద్వేలు సెప్టెంబర్ 4 (ఆంధ్రప్రత్రిక):** ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా విస్తృత సమావేశం ఈనెల తొమ్మిది తేదీ ఉదయం బద్వేలు పట్టణంలో నిర్వహిస్తున్నామని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి.అన్వేష్ తెలిపారు బుధవారం ఉదయం బద్వేలు పట్టణంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వికాస జిల్లా ప్రధాన కార్యదర్శి అన్వేష్ మాట్లాడుతూ జిల్లా విస్తృత సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు హాజరవుతున్నారు జిల్లా కమిటీ సభ్యులు మండల కమిటీ సభ్యులు గ్రామ కమిటీ సభ్యులు అందరూ సమావేశానికి వచ్చి జయప్రదం చేయాలని తెలిపారు.ఈ విస్తృత స్థాయి సమావేశంలో ప్రధానంగా భూ సమస్యలు ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహించాలని వ్యవసాయ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి గత ఎన్నికలలో టిడిపి పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారన్నారు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వ్యవసాయ కూలీలకు కూలి రెట్లు పెంచాలని అన్నారు వ్యవసాయతర పనులు చేసే కార్మికులకు ప్రభుత్వం బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు ఉపాధి హామీ పథకంలో కూలీలకు పనులు కల్పించాలన్నారు నేటి తరాలకు అనుగుణంగా 600 రూపాయలు ఇవ్వాలి ఏడాదికి 200 రోజులు పనులు కల్పిస్తే గ్రామాలలో వలసలు నివారించవచ్చు అన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దాసరి వెంకటేష్ అట్లూరు మండల అధ్యక్ష కార్యదర్శులు దుర్గమ్మ ఈ.రమణయ్య సుభద్రమ్మ తదితరులు పాల్గొన్నారు

# అంతర్ రాష్ట్ర గంజాయి ముఠా సభ్యులు అరెస్టు..

**7 కేజీల గంజాయి, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం...**

**-జిల్లాలో గంజాయి నిర్మూలించే విధంగా పోలీసుల పటిష్ట చర్యలు:జిల్లా ఎస్పీ రత్న**



**హిందూపురం, సెప్టెంబర్ 4 (ఆంధ్రప్రత్రిక)** అంతర్ రాష్ట్ర గంజాయి ముఠా సభ్యులు గంజాయి విక్రయిస్తుండగా వారి వద్ద నుండి ఏడు కేజీల గంజాయితో పాటు ఐదుగురిని అరెస్టు చేసి రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ వి.రత్న తెలిపారు. బుధవారం హిందూపురం రూరల్ పోలీస్ స్టేషన్లో బుధవారం మీడియా సమావేశంలో కేసు వివరాలను ఎస్పీ డీఎస్పీతో కలిసి విలేకరుల సమావేశంలో కేసు వివరాలు వెల్లడించారు. హిందూపురం రూరల్ మండలంలోని గోళ్ళాపురం ఇండస్ట్రియల్ ఏరియాలో అక్రమంగా గంజాయి సరపరా, అమ్ముతున్నారని సమాచారం మేరకు ఎస్పీ రత్న ఆదేశాల మేరకు శ్రీ సత్య సాయి జిల్లా ఏఎస్పీ అర్ల శ్రీనివాసుల పర్యవేక్షణలో హిందూపురం డిఎస్పీ కెవి మహేష్ ఆధ్వర్యంలో రూరల్ ఇన్స్పెక్టర్ ఆ%శీ%జనేయులు నేతృత్వంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి గంజాయి విక్రయిస్తున్న 5 గురు అంతర్రాష్ట్ర ముఠా సభ్యులను, 7 కేజీల గంజాయి పట్టుకోవడంతో పాటు, రెండు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. జిల్లాలో గంజాయి పూర్తిగా నిర్మూలించే విధంగా చర్యలు చేపట్టడమే గాక గంజాయి విక్రయదారులపై ఉక్కు పాదం మోపుతామని జిల్లా ఎస్పీ వి. రత్న హెచ్చరించారు.

# గురువును సన్మానించడం అనుభూతిని కలిగించింది

## ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి

**కడప, సెప్టెంబర్ 4(ఆంధ్రప్రత్రిక) :** గురుని పూజ లేక గురుతెట్లు కల్గునో అజుని కైన వాని యబ్బ కైన అంటూ బోధ వినక కోటి జన్మలెత్తి ఎంత చదువు తత్వమెరుక పడదు.. అంటూ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారు గురువు గొప్పతనాన్ని చెప్పారు.సెప్టెంబర్ 5 గురుపూజోత్సవ సందర్భంగా ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి తను దాదాపు 40 సంవత్సరాల కిందట కడప జిల్లా ఖాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్నప్పుడు గణితం బోధించిన బత్తెన మల్లారెడ్డి, ఆయన భార్య పుల్లమ్మ దంపతులను కలిసి పాదాభివందనం చేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు తాను విశ్వవిద్యాలయం ఆచార్య స్థాయికి వెళ్ళగలిగానంటే అది నాకు చిన్నప్పటినుండి గురువులు బోధించిన క్రమశిక్షణ కలిగిన విద్యేనని అన్నారు. అప్పట్లో తమ గురువు మల్లారెడ్డి విద్యార్థుల నందరిని సమాన స్థాయిలో చూసేవారని, ఏ ఒక్క రోజు ఆయన ఆదివారం తప్ప తరగతి గదిలో లేకుండా ఉండే రోజు లేదని, ఆయన పదవీ విరమణ చేసిన తర్వాత ప్రైవేటు పాఠశాలను నెలకొల్పి ఎన్నో వేల మంది విద్యార్థులకు, వందల మంది అధ్యాపకులకు మార్గ నిర్దేశకత్వం చేశారని చెప్పారు తెలుగు పద్యం అంటే ఆయనకు చాలా ఇష్టమని, నేడు కూడా ఎన్నో పద్యాలు ఆయనతో పాడించుకొని వినడం చాలా సంతోషం కలిగిందని, 92 సంవత్సరాల వయసులో కూడా పాతిక సంవత్సరాల యువకుని వలె ఆయన పద్యాన్ని పాడడం నిజంగా గొప్ప విషయమని అన్నారు. గురుపూజోత్సవానికి ఒకరోజు ముందుగా ఆయనతో గడపడం నా జీవితంలో మధురమైన అనుభూతిని కలిగించిందని చెప్పారు ఈ కార్యక్రమంలో తన ఆత్మీయ శిష్యుడు ఆంధ్రప్రదేశ్ పూర్వ అధికార భాష సభ్యులు డాక్టర్ తవ్వా వెంకటయ్య పాల్గొనడం విశేషం అన్నారు

# విభజన చట్టాన్ని అమలు చేసి ఉపాధి కల్పించాలి

## సిపిఎం నేత బి. మనోహర్

**కడప, సెప్టెంబర్ 4(ఆంధ్రప్రత్రిక):** విభజన చట్టంలో ఉన్న అంశాలను అమలు చేసి రాష్ట్ర ప్రజలకు ఉపాధి కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను సిపిఎం పార్టీ జమ్మలమడుగు ఇన్చార్జి బెల్లం మనోహర్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ఎన్జీవో కార్యాల యం నందు సిపిఎం పార్టీ రాజకీయ శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముందుగా మీడియాతో మనోహర్ మాట్లాడుతూ గత పది సంవత్సరాల కిందట విభజన చట్టంలో కడప జిల్లా జమ్మలమడుగు పట్టణం నందు స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి అనువైన స్థలమని చెప్పి ఇంతవరకు అమలు కాలేదన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై స్టీల్ ప్లాంట్ నిర్మాణం కోసం ఒత్తిడి తీసుకురావాలన్నారు. ఒకప్పుడు విశాఖపట్నంలో తొండలు కూడా గుడ్డు పెట్టని ప్రదేశమని అలాంటిది స్టీల్ ప్లాంట్ ఏర్పాటు తర్వాత ప్రత్యక్షంగా పరోక్షంగా లక్షకు పైగా ఉపాధి పొందుతున్నారన్నారు. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి బతికి ఉన్నప్పుడు ఉక్కు పరిశ్రమకు శంకుస్థాపన చేయడం ఆయన మరణానంతరం అది మరుగున పడటం జరిగిందన్నారు. ఆ తర్వాత వచ్చిన ఇప్పటి ముఖ్యమంత్రి నాడు కంబాలదిన్నెలో స్టీల్ ప్లాంట్ కోసం శంకుస్థాపన చేసి ఎలక్షన్లో ఓడిపోవడం అదే ఎన్నికలలో జగన్మోహన్ రెడ్డి గెలవడం సున్నపురాళ్లపల్లెలో ఒకసారి శంకుస్థాపన మరోసారి భూమి పూజ చేసి చేతులు దులుపుకున్నారన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి కడప జిల్లా ఉక్కు పరిశ్రమపై స్పష్టమైన ప్రకటన చేయాలన్నారు. అలాగే గండికోటను పర్యాటకంగా అభివృద్ధి చేయాలని కోరారు. జమ్మలమడుగు నియోజవర్గంలో సిమెంటు పరిశ్రమలు ఎక్కువగా వచ్చేందుకు అవకాశం ఉందన్నారు. రాజోలి బాధితులకు పరిహారం అందించి న్యాయం చేయాలని కోరారు. పేదరికంలో ఉన్న ప్రజలకు ఉపాధి కల్పించే ఏకైక మార్గం పరిశ్రమల నిర్మాణమేనని స్పష్టం చేశారు. వరద బాధితులను ఆదుకోవాలని తెలిపారు.కావున ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి ఏసుదాసు, , సిపిఎం కమిటీ సభ్యులు విజయ్, వినయ్ కుమార్, ఆదాము, రాజు ,నరేంద్ర ,హుస్సేన్ వల్లి,, తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలుగా లక్ష్మీ గంగాధర్

**హిందూపురం, సెప్టెంబర్ 4 (ఆంధ్రప్రత్రిక)** శ్రీ సత్య సాయి జిల్లా బిజెపి అధ్యక్షుడు జిఎం శేఖర్ ఆదేశాల మేరకు హిందూపురం పట్టణ బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలుగా లక్ష్మీ గంగాధర్ ను ఎంపిక చేసినట్లు పట్టణ బిజెపి అధ్యక్షుడు కరణం నగేష్ బాబు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా బిజెపి సిద్ధాంతాలకు కట్టుబడి పార్టీ బలోపేతానికి కృషి చేసే నాయకురాలు లక్ష్మీ గంగాధర్ ను పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలుగా నియమించడం జరిగిందని తెలిపారు. జిల్లా అధ్యక్షుడు జిఎం శేఖర్ చేతుల మీదుగా పట్టణ బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలుగా లక్ష్మి గంగాధర్ నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మీ గంగాధర్ మాట్లాడుతూ బిజెపి సిద్ధాంతాలకు కట్టుబడి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని లక్ష్మీ గంగాధర్ తెలిపారు. పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు జిల్లా పెద్దల సూచన మేరకు ఓ ప్రక్క పార్టీ బలోపేతానికి మరో ప్రక్క ప్రజా సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. పట్టణ బిజెపి మహిళా



మోర్చా అధ్యక్షురాలుగా ఎంపిక చేయడానికి కృషిచేసిన జిల్లా అధ్యక్షులు,పట్టణ అధ్యక్షులు,ఇతర బిజెపి నాయకులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

# అక్రమ మద్యం పట్టివేత



**నందికొట్కూర్ సెప్టెంబర్ 4 (ఆంధ్రప్రత్రిక),** నందికొట్కూరు మండల పరిధిలోని బ్రాహ్మణ కొట్కూరు పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం అక్రమ మద్యం పట్టుకున్నామని ఎస్సై తిరుపాలు తెలిపారు, అల్లూరు గ్రామంలోని కేసీ కెనాల్ వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా నందికొట్కూరు పట్టణానికి చెందిన ఈడిగ భాస్కర్ గౌడ్, తెలంగాణ మద్యం బాటిల్స్ బైక్ లో 20 కోటర్స్ బాటిల్స్, 10 వాట్ ఆఫ్ బాటిల్స్, దొరకాయ్ అన్నారు, వాటిని సీజ్ చేసి కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు,

## నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డిని

# ఎమ్మెల్యే గిత్త జయసూర్యను కలిసిన కమిషనర్ బేబీ



**నందికొట్కూర్, సెప్టెంబర్ 4 (ఆంధ్రప్రత్రిక)** నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్, మండ్ర శివానందరెడ్డిని, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య ను నూతనంగా బాధ్యతలు చేపట్టిన నందికొట్కూర్ కమిషనర్ బేబీ బుధవారంమర్యాదపూర్వకంగా కలిశారు,నందికొట్కూరు మున్సిపాలిటీ అభివృద్ధి చేసేందుకు తమ వంతుకృషి చేయాలని, ముఖ్యంగా పట్టణంలో త్రాగు నీటి సమస్య పరిష్కరించాలన్నారు, పట్టణంలో డ్రైనేజీ సమస్య, ప్రజలకు అంటువ్యాధులు ప్రబలకుండా ఉండేందుకుపరిశుద్ధ కార్యక్రమాలు,సక్రమంగా జరిగేలాచూడాలనివారు ఆదేశించారు,మున్సిపాలిటీ పరిధిలోప్రభుత్వ స్థలాలు, అక్రమనకు గురికాకుండా, చర్యలు తీసుకోవాలన్నారు, ముఖ్యంగా వర్షాకాలంలో ముంపు గురైన కాలనీల్లో డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని,కాలువలపై,అక్రమణాలను తొలగించాలని, తద్వారా కాలనీలో ముప్పు ప్రమాదం నుండి కాపాడవచ్చు అని, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించి మున్సిపాలిటీ అభివృద్ధి కోసం తమ వంతు కర్తవ్యం నెరవేర్చాలని ఆదేశించారు,

# అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న కస్తూర్బా గాంధీ ఎస్ఓపై చర్యలు తీసుకోవాలి

## ఎస్.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎద్దు రాహుల్, వీరపోగు రవి.

అట్లూరు సెప్టెంబర్ 4 (ఆంధ్రప్రత్రిక): కడప జిల్లా అట్లూరు మండలం కేంద్రంలోని ఉన్నటువంటి కస్తూర్బా గాంధీ విద్యాలయంలో విద్యార్థులు కడుపు కొడుతున్న ఎస్ఓ పై చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎద్దు రాహుల్ ,వీరపోగు రవి డిమాండ్ చేశారు. బుధవారం కడప కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఓ గంగాధర్ గౌడ్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాహుల్,రవి మాట్లాడుతూ మండల కేంద్రంలో ఉన్నటువంటి కస్తూర్బా గాంధీ పాఠశాలలో 285 మంది విద్యార్థినిలు అక్కడ చదువుకుంటున్నారని వారికి ప్రభుత్వం అందించే మెనూ సక్రమంగా అమలు చేయకుండా అవినీతి అక్రమాలకు పాల్పడుతూ చాలీ చాలనటువంటి భోజనం పెడుతూ విద్యార్థులు కడుపుకుంటున్నారని అటువంటి ఎస్ఓ ను విధుల నుండి తొలగించాలని వారు డిమాండ్ చేశారు. స్కూల్ వర్కింగ్ టైం లో విధులకు దుమ్మా కొట్టి రాజకీయ నాయకుల వద్దకు పాఠశాల సిబ్బంది అందరినీ తీసుకొనిపోయిన ఎస్.ఓ పై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. గత 15 రోజుల నుండి అన్ని పత్రికలలో శీర్షికలు వచ్చినప్పటికీ ఎటువంటి అధికారి కూడా స్పందించకపోవడం దుర్మార్గమన్నారు. విద్యార్థులు కడుపు కొడుతూ సంపాదనే ధ్యేయంగా వేలాది రూపాయలు అవినీతి అక్రమాలకు పాల్పడుతూ దొంగ బిల్లులు చేసుకుంటూ దొంగ రికార్డులు రాసుకుంటూ పిల్లల కడుపు కొడుతూ డబ్బు సంపాదించుకుంటూ ఉంటుంటే అలాంటి అధికారిని సంబంధిత అధికారులకు తెలియజేసినప్పటికీ ఆమెపైన చర్యలు తీసుకోవడం వెనక ఉన్న ఆంతర్యం ఏమిటని వారన్నారు. ఇప్పటికైనా జిల్లా నుంచి అధికారులు స్పందించి అక్కడున్నటువంటి కస్తూర్బా గాంధీని పాఠశాలను సందర్శించి ఎస్ ఓ పైన కఠిన చర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఎస్.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన పోరాటాలు చేపడతామని వారు హెచ్చరించారు కార్యక్రమంలో ఎస్. ఎఫ్.ఐ నగర కార్యదర్శి మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి వేడుకలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

**-హిందూపురం అంటే శాంతిపురంగా నిలపాలి.**

**-పీస్ కమిటీల సమావేశంలో జిల్లా ఎస్పీ రత్న..**



**హిందూపురం, సెప్టెంబర్ 4 ( ఆంధ్ర పత్రిక )** వినాయక చవితి వేడుకలను ప్రశాంతంగా నిర్వహించుకునే విధంగా అందరూ సహకరించాలని జిల్లా ఎస్పీ వి.రత్న సూచించారు. బుధవారం పట్టణంలోని కెవిఆర్ ఫంక్షన్ హాలులో అన్ని మతాల పీస్ కమిటీ సభ్యులు, వినాయక చవితి ఏర్పాట్ల నిర్వాహకులు, పుర ప్రముఖులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులతో ఎస్పీ వేడుకలపై సమావేశం నిర్వహించారు. వినాయక చవితి ఉత్సవాలను, ఏర్పాట్లు, నిమజ్జనం సమయంలో తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలపై డీఎస్పీ కెవి మహేష్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వి.రత్న మాట్లాడుతూ గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని వినాయక చవితి వేడుకలు అందరూ బాగా జరుపుకోవాలన్నారు. మన దేశ సంస్కృతి ఎంతో గొప్పదని అన్ని మతాలవారు కలిసి ఉండే దేశం అంటే ఒక భారత దేశమేనన్నారు. ఏ ప్రాంతానికి వెళ్లిన ఎక్కడికి వెళ్లినా అందరూ దేవుళ్ళు ఉంటారని, గతంలో పీర్ల పండగను అందరూ కలిసి చేసుకున్నట్లుగా ఇప్పుడు కూడా వినాయక చవితి పండుగ వేడుకలను చేసుకోవాలని ఎస్పీ కోరారు. వినాయక విగ్రహాల ఎత్తు పరిమితికి మించి ఏర్పాటు చేయకూడదని, నిమజ్జనం చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు.పండుగ సందర్భంగా డీజే లు వంటివి వాటివి నిర్వహించకుండా, మహిళలు, చిన్నారులు, యువతకు కల్చరల్, స్పోర్ట్స్ వంటి కార్యక్రమాలు చేపట్టాలని, వాటి వల్ల ఐకమత్యం చాటుకోవడం జరుగుతుందన్నారు.వినాయకుని ఏర్పాట్లు దగ్గరకరెంటు సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలన్నారు.

ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకొని నిబంధనల ప్రకారం అనుమతి పత్రాలు పొందాలన్నారు.ఫైర్, విద్యుత్, ఆర్ అండ్ బి, తదితర శాఖ అధికారులు అందరూ సహకరించాలని కోరారు. ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటిస్తూ వేడుకను చేసుకోవాలన్నారు. వేడుక సందర్భంగా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎక్కడా కూడా అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందన్నారు. విగ్రహాలు ఏర్పాటు చేసే ప్రతి ఒక్కరూ ఒక కమిటీని ఏర్పాటు చేసుకొని వారే పూర్తి బాధ్యత వహించే విధంగా చూసుకోవాలన్నారు. పోలీసు వారి నిబంధనలను పాటిస్తూ వినాయక ఏర్పాట్ల చేసే నిర్వాహకులు అందరూ పోలీసులకు సహకరించాలని ఎస్పీ కోరారు.గతంలో ఎలా ఉంటే అలా వినాయకుని ఏర్పాట్లు, ఊరేగింపు, నిమజ్జనం సమయం ప్రకారం నిర్వహించాలన్నారు.నిమజ్జనం సందర్భంగా ఎలాంటి సంఘటనలకు తావు లేకుండా హిందూపురం అంటే శాంతిపురంగా నిలపాలని ఎస్పీ సూచించారు.ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటిస్తూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా వినాయక వేడుకలను ఈ సంవత్సరం కూడా బాగా జరుపుకోవాలని ఎస్పీ కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు డిఎస్పీ కేవీ మహేష్, సెబ్ సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి,సిఐలు రాజగోపాల్ నాయుడు, ఆంజనేయులు, కరీం, అన్ని మతాల పీస్ కమిటీ సభ్యులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు సిబ్బంది పాల్గొన్నారు.

## నందికొట్కూరు మున్సిపాలిటీ కమిషనర్గా

# బేబీ బాధ్యతల స్వీకరణ



**నందికొట్కూర్, సెప్టెంబర్ 4 (ఆంధ్ర పత్రిక)** నందికొట్కూరు మున్సిపాలిటీకి నూతన కమిషనర్ గా బేబీ బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు, కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మున్సిపాలిటీలో రెవెన్యూ ఆఫీసర్ గా పనిచేస్తూ బదిలీపై నందికొట్కూరు కమిషనర్ గా ఇక్కడికి వచ్చారు, బాధ్యతలు స్వీకరించిన నూతన కమిషనర్ బేబీకి మున్సిపల్ కౌన్సిలర్లుజాకీర్ హుస్సేన్, మందడి వాణి, అశోక్ కుమార్, హౌసింగ్ బోర్డు టిడిపి ఇంచార్జి మందడి రవీంద్రారెడ్డి, కో ఆప్షన్ సభ్యులు, శ్రీనివాసులు,షాలుమియాతదితరులు మర్యాదపూర్వకంగా కలిసికమిషనర్ కు శుభాకాంక్షలు తెలిపారు,గతంలోనందికొట్కూరు మున్సిపాలిటీలో మేనేజర్ గా బాధ్యతలు నిర్వహించినానని, నందికొట్కూరు మున్సిపాలిటీ అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని, ఇందుకు కౌన్సిలర్లు ప్రజలు సహకరించాలనిఆమె కోరారు,

# బిజినవేముల గ్రామ వైసీపీ నాయకులు టిడిపిలో చేరిక



**నందికొట్కూర్, సెప్టెంబర్ 4 (ఆంధ్ర పత్రిక)** నందికొట్కూరు మండలం,బిజినవేముల గ్రామానికి చెందిన వైసిపి నాయకులు, నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి, ఎమ్మెల్యే గిత్త జయసూర్య గారి సమక్షంలో సర్పంచ్ మరియు నంది కొట్కూరు మండల వైసిపి పార్టీ అధ్యక్షుడు రవి కుమార్ యాదవ్ ,వార్డ్ మెంబర్స్ లలితమ్మ, మనోజ్ఞ, పద్మావతి, సరోజమ్మ, మహమ్మద్, రఫీ, మాసం, ఏసురత్నం, మరియమ్మ, చికెన్ శ్రీనివాసులు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు గ్రామాల అభివృద్ధి టిడిపి ప్రభుత్వంతోనే సాధ్యమని వారుఅన్నారు, వైకాపా నాయకులు సురేష్, బాలు, నాగ శేఖర్, శ్రీను,విజయ్, రాఘవేంద్ర,నాగరాజు, బాలేశ్వరయ్య, చిన్నబాబు, తిరుపతయ్య, వీరేష్, పెద్ద లింగన్న, మాలయ్య, వెంకటరమణ, రామ్ పుల్లయ్య, చిట్టెన్న, వీరశేఖర్, చాకలి కృష్ణ, రఘునాథ్, హుస్సేన్, నరసింహ, జయరాజు, జానీ,సూరి, వెంకటేశ్వర్లు, సుధాకర్, విక్టర్ పాల్, హుస్సేన్,చాకలి శేఖర్,మగ్బూల్, చంద్ర గౌడ్, నాగన్న, మల్లయ్య, యాకోబు, దశరథుడు, నరసింహారెడ్డి, షబ్బీర్, ఖాసిం, సలావుద్దీన్, లోకేష్,చంద్రమోహన్, ఆచారి, నరసింహ, హరీష్ ,జంగాలి శ్రీనివాసులు, పుల్లయ్య గౌడ్, మల్లికార్జున, రంగన్న ,రాజేష్, సర్వేశ్, సుదర్శన్, షాలు, మధు, సుభాన్, అన్వర్, మల్యాల కృష్ణ, సద్దాం, నరేష్, బాలకృష్ణ, శ్రీనివాసులు, వెంకటరమణ, నాగరాజు, రాగం, ఆటో నాగరాజు, నాగ శేఖర్, జంబులయ్య,ఈడిగ శంకర్, గఫూర్, బాబు, గొల్ల బిచ్చన్న, రాజు ,బ్రాహ్మణకొట్కూరు రాజు తదితరులు దాదాపు 200 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగినది.

# నిత్యవసర సరుకుల ధరలు తగ్గించాలి

## కలెక్టర్ రేట్ ముట్టడి జయపదం చేయండి: సిపిఐ

**దేవనకొండ సెప్టెంబర్ 4 (ఆంధ్రప్రత్రిక)** సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు నిత్యావసర సరుకులు ధరలు తగ్గించాలని బుధవారం సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి వి. రాజశేఖర్ అధ్యక్షతన మండల ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి ఎం నరసరావు మాట్లాడుతూ రాష్ట్ర సమితి పిలుపుమేరకు నిత్యవసర వస్తువులు ధరలు తగ్గించాలని ,అధిక వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, ప్రజా పంపిణీ వ్యవస్థ ను





పటిష్టం చేయాలని, అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డు ఇవ్వాలని ,కొత్త పెన్షన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని ఆరోపించారు . పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరల తగ్గింపునకై ఈనెల ఆరవ తారీఖున జిల్లా కలెక్టర్ కార్యాలయ ముట్టడికి పిలుపునివ్వడం జరిగిందని ఈ కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని "మండల తహసిల్దార్ వెంకటేశ్వర్లు" ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం మండల గౌరవ అధ్యక్షులు వై. కందప్ప, పట్టణ సహాయ కార్యదర్శి కృష్ణ, ప్రజాసంఘాల నాయకులు వీరాంజనేయులు, నరసింహ, శ్రీను, కోదండ, నరేష్, మహబూబ్, రమేష్, నాయుడు, లోకేష్, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రతతో అంటువ్యాధులకు దూరం



**చౌడేపల్లి,సెప్టెంబర్04(ఆంధ్రపత్రిక)**వ్యక్తిగత పరిశుభ్రతతో అంటువ్యాధులకు దూరంగా ఉండవచ్చునని ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి నవీన్ తేజ రాయల్ అన్నారు. బుధవారం స్థానిక ఎస్సీ బాలుర వసతి గృహంలో అంటువ్యాధుల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. దోమలు కుట్టకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. దోమలు మృతి చెందకుండా చేపట్టాల్సిన చర్యలపై వివరించారు. కాలానుగుణ వ్యాధుల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచనలు ఇచ్చారు. అనంతరం వైద్య శిబిరం ఏర్పాటు చేసి పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. సూపర్వైజర్ బహుద్దిన్, ఆరోగ్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## 108 లో ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం




**చౌడేపల్లి,సెప్టెంబర్04(ఆంధ్రపత్రిక)** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుపరచుతున్న 108 లో ఈ ఎం టి ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకోవాలని 108 జిల్లా మేనేజర్ మోహన్ బాబు, తెలిపారు. స్థానిక ఆరోగ్య కేంద్రంలో ఆయన మాట్లాడుతూ. చిత్తూరు జిల్లా పరిధిలోని చౌడేపల్లి, సోమల, సదుం, రొంపిచర్ల, పులిచెర్ల, మండలాల్లో ఖాళీగా ఉన్న ఈఎంటి పోస్టులకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. బిఎస్సి నర్సింగ్, లైఫ్ సైన్స్ జిఎన్ఎం ( ఎం ఎల్ టిగా ఐదు సంవత్సరాల అనుభవం ) చదివిన వారు అర్హులు అన్నారు. అర్హులైన అభ్యర్థులు ఈనెల 15వ తేదీ లోపు 108 ఆఫీస్ చిత్తూరులో అభ్యర్థులు బయోడేటా అందించాలన్నారు. మరిన్ని వివరాలకు 9742496802, 8019814684,9502214614 నంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు.

## బర్డ్‌లో అత్యున్నత వైద్యప్రమాణాలు

**- ఎక్కువ మంది రోగులు వినియోగించుకోవాలి**

**- టీటీడీ ఇఓ జె.శ్యామలరావు**

**తిరుమల, సెప్టెంబర్ 04: (ఆంధ్రపత్రిక)** : బర్డ్ ఆసుపత్రిలో అత్యున్నత వైద్య ప్రమాణాలు అమలవుతున్నాయని, దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి ఆర్థోపెడిక్స్ సంబంధిత సమస్యలతో ఇబ్బంది పడుతున్న రోగులు ఇక్కడికి విచ్చేసి మెరుగైన చికిత్సలు పొందాలని టీటీడీ ఇఓ జె.శ్యామలరావు చెప్పారు. బుధవారం ఇఓ అధికారులతో కలిసి బర్డ్ ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా ఇఓ మాట్లాడుతూ, బర్డ్ ఆసుపత్రిలో కార్పొరేట్ ఆసుపత్రుల స్థాయిలో వైద్య చికిత్సలు అందిస్తున్నట్లు చెప్పారు. రోగులకు ఓపి, ఆపరేషన్లు, కృత్రిమ అవయవాల అమరిక వేగవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మోకీలు మార్పిడి, తుంటి మార్పిడికి సంబంధించి బర్డ్ ఆసుపత్రిలో అత్యుత్తమ వైద్య సేవలు అందుతున్నాయన్నారు. అనంతరం బర్డ్ ఆసుపత్రిలో రోగులు, వారి సహాయకులకు అందుతున్న సదుపాయాలు, వైద్య సేవలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అత్యవసర వార్డు, జనరల్ వార్డు, ఎక్సరే, స్కానింగ్, ఓపి వార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఆస్పత్రిలో అందిస్తున్న వైద్య సేవలు, అన్నప్రసాదాల నాణ్యత గురించి రోగులతో మాట్లాడి వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రోగులు టిటిడి అందిస్తున్న సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. అంతకుముందు బర్డ్ వైద్యులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ (పిపిటి) ద్వారా బర్డ్ లో అందిస్తున్న వైద్య సేవలను ఈవోకు వివరించారు. తర్వాత బర్డ్ డాక్టర్లు, పారామెడికల్ సిబ్బందితో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెఇఓలు గౌతమి, వీరబ్రహ్మం, సిఈ సత్యనారాయణ, డాక్టర్లు, సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రేపు డయల్ యువర్ ఇఓ

**తిరుమల, సెప్టెంబర్ 04: (ఆంధ్రపత్రిక)** : డయల్ యువర్ ఇఓ కార్యక్రమం సెప్టెంబరు 6వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం 2 నుండి 2.50 గంటల వరకు తిరుమల అన్నమయ్య భవనంలో జరుగనుంది. ఈ కార్యక్రమాన్ని శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్ ప్రత్యక్ష ప్రసారం చేస్తుంది. ఈ కార్యక్రమంలో భక్తులు తమ సందేహాలను, సూచనలను టిటిడి ఇఓ జె.శ్యామలరావు కి ఫోన్ ద్వారా నేరుగా మాట్లాడి తెలుపవచ్చునని టిటిడి ఒక ప్రకటనలో తెలిపింది. ఇందుకు భక్తులు నెంబరు 0877-2263261 ను సంప్రదించవలసి ఉంటుంది.

# ఆదోని మెడికల్ కాలేజీ నిర్మాణాన్ని ఆపడాన్నిఉపసంహరించుకోవాలి:సిపిఎం



**ఎమ్మిగనూరు సెప్టెంబర్ 4(ఆంధ్ర పత్రిక)** కర్నూలు జిల్లాలో గత ప్రభుత్వం ఆదోని మెడికల్ కాలేజీ నిర్మాణాన్ని ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఆదోని మెడికల్ కాలేజీ నిర్మాణాన్ని ఆపాలని నిర్ణయించడం తక్షణమే ఉపసంహరించుకోవాలని సిపిఎం జిల్లా నాయకులు గోవిందు డిమాండ్ చేశారు. బుధవారం రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోనిఆదోని , పెనుగొండలో నిర్మిస్తున్న మెడికల్ కాలేజ్ ల నిర్మాణాన్ని తక్షణమే ఆపాలని ప్రభుత్వం ఆగస్టు 30వ తేదీన ఇచ్చిన మెమోను తక్షణమే ఉపసంహరించు కోవాలన్నారు.కర్నూలు జిల్లాలో అత్యంత వెనుకబడిన ప్రాంతమైన ఆదోనిలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ వచ్చినందుకు ప్రజలందరూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఇక్కడ మెడికల్ కాలేజీ నిర్మిస్తే దానికి అనుబంధంగా ఆసుపత్రి కూడా నిర్మాణం జరుగుతుందని దీని ద్వారా ఆదోని ఎమ్మిగనూర్ మంత్రాలయం ఆలూరు పత్తికొండ తాలూకాలోని అనేక ప్రాంతాలు ప్రజలకు వైద్యం అందే పరిస్థితి ఉండేది. కానీ ఆ ఆనందం ప్రజలకు ఎంతోకాలం నిలువ లేదనేది స్పష్టంగా అర్థం అవుతుందని ఆయన తెలిపారు. మా ప్రాంతంలో మెడికల్ కాలేజ్ వచ్చింది ఎలాగైనా డాక్టర్లు అవుతామని ఎంతో కష్టపడి నీటి పరీక్షలు రాసిన విద్యార్థులకు ప్రభుత్వం ఇచ్చిన మెమో నిరాశపరిచిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆగిపోయిన పనులు త్వరగా పూర్తి అవుతాయని ఆశించిన ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన జీవో నిరాశపరిచిందని ఆయన తెలిపారు. నీట్ పరీక్షలో తమకు మంచిర్యాంకులు వస్తే తామున్నచోటనే డాక్టర్ చదువును చదవచ్చని చాలామంది విద్యార్థులు ఆశ పెట్టుకున్నారని వారి ఆశలన్నీ అడియాశలవుతాయని అయన ఆందోళన వ్యక్తం చేశారు. మెడికల్ కాలేజల తక్షణమే ఆపాలని ఇచ్చిన మెమోను వెంటనే ఉపశమహరించుకోవాలని, ఆగిపోయిన పనులను త్వరగా పూర్తి చేయాలనీ అయన డిమాండ్ చేశారు .

# ఇంటింటికి సర్వే పకడ్బందీగా చేయండి

### బిఎల్‌వోలకు సూచించిన తహసిల్దార్

**బంగారుపాల్యం,సెప్టెంబర్ 4(ఆంధ్రపత్రిక)**..చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండల తహసిల్దార్ కార్యాలయంలో బుధవారం బిఎల్వోలతో మండల తాసిల్దార్ బాబు రాజేంద్రప్రసాద్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తాసిల్దార్ బాబు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ,ఇంటింటికి సర్వే పగడ్బందీగా చేయాలని, 17 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరూ కొత్తగా ఓటు నమోదు చేసుకోవాలన్నారు.

బూత్ స్థాయి అధికారులు బిఎల్ఏ సహకారంతో తప్పనిసరిగా ఇంటింటికి వెళ్లి పరిశీలించి కొత్త ఓటు నమోదు చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ అవకాశాన్ని మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో 17 ఏళ్ల నిండిన యువతీ యువకులు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు ఇబ్రహీం,లావణ్య,ఎలక్షన్ ఆపరేటర్ దుర్గ తదితరలు పాల్గొన్నారు.



# మండలం నుంచి ఉత్తమ సేవ పురస్కారాలకు ఎంపికైన ఉపాధ్యాయులకు పిఆర్‌టియు హర్షం



**యాదమరి , సెప్టెంబర్ 04: (ఆంధ్రపత్రిక )**:మండల పరిధిలోని పలువురు ఉపాధ్యాయులు జిల్లాస్థాయి ఉత్తమ అవార్డులకు ఎంపికయ్యారు. ఈ మేరకు బుధవారం ప్రభుత్వం ప్రకటించిన జిల్లాస్థాయి ఉత్తమ అవార్డులను మండల పరిధిలోని 14 కండ్రిగ ఉర్దూ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న పూజారి భాస్కర రావు,యాదమరి ఉన్నత పాఠశాలలో గణిత బోధించే జగన్నాథ రెడ్డి, పెరియం బాడీ ఎంపీపీ ఎస్ స్కూల్ నుండి ఎం,ఎన్, శేఖర్, కాశిరాల ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ త్రివేణి, మండల పరిధిలోని కొటాల ఎం పీ పీ ఎస్ పాఠశాలలో సెకండ్ గ్రేట్ టీచర్ గా విధులు నిర్వహిస్తున్న సుశీల, జానకి, జయశ్రీ ఉత్తమ అవార్డుకు ఎంపికయ్యారు. ఉత్తమ అవార్డులు ఎంపికైన ఉపాధ్యాయులకు ఎం ఈ ఓ లు రుక్మిణమ్మ, ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు గిరి రాజా,లలిత, తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులు .పి ఆర్ టి యు సంఘం తరపున రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కనకాచారి,శివప్రసాద్, సురేష్, హిమబిందు, సహనాజ్, విశ్వనాథ్, మోహన్, లతా, రమణి తదితరులు హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు.



# శ్రీవారి భక్తులకు మరింత రుచికరమైన లడ్డూ ప్రసాదాలు

**- నాణ్యమైన ఆవు నెయ్యి కొనుగోలు**

**- టీటీడీ ఇఓ జె.శ్యామలరావు**

**తిరుమల, సెప్టెంబర్ 04: (ఆంధ్రపత్రిక)**శ్రీవారి భక్తులకు మరింత రుచికరమైన లడ్డూ ప్రసాదాలు అందించేందుకు నాణ్యమైన ఆవు నెయ్యి కొనుగోలు చేస్తున్నట్లు టీటీడీ ఇఓ జె.శ్యామలరావు చెప్పారు. తిరుపతిలోని టీటీడీ మార్కెటింగ్ గోడౌన్ వద్ద బెంగుళూరుకు చెందిన కర్ణాటక కోపరేటివ్ మిల్క్ ప్రొడ్యూసర్స్ ఫెడరేషన్ లిమిటెడ్ (కెఎంఎఫ్) నుండి కొనుగోలు చేసిన నెయ్యి లారీ తిరుపతి నుండి తిరుమలకు బయలుదేరింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో ఇఓ జె.శ్యామలరావు అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇఓ మీడియాతో మాట్లాడుతూ, లడ్డూ నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టామని, నాణ్యమైన నెయ్యి ద్వారా లడ్డూ నాణ్యత పెరుగుతుందని నిపుణులు తెలిపారన్నారు. గతంలో నెయ్యి సరఫరాదారులు నాణ్యత, రుచి, వాసన లేని ఆవు నెయ్యి సరఫరా చేశారన్నారు. టీటీడీలో నెయ్యి నాణ్యత పరిశీలించేందుకు సరైన ల్యాబరెటరీ లేదని, ప్రయివేటు ల్యాబరెటరీ సౌకర్యం ఉన్న పరిశీలించలేదన్నారు. టీటీడీలో నూతనంగా అత్యాధునిక ల్యాబరెటరీ ఏర్పాటు చేస్తునట్లు తెలిపారు. ఇందులోని సిబందికి మైసూర్ లో శిక్షణ ఇస్తున్నామన్నారు. నాణ్యమైన నెయ్యి కొనుగోలుకు సంబంధించి నలుగురు ప్రముఖ డైరీ నిపుణులతో కమిటీ ఏర్పాటు చేశామన్నారు. ఇందులో ఎన్ డిఆర్ఏ విశ్రాంత ఆచార్యులు డా.సురేంద్రనాథ్, హైదరాబాద్ కు చెందిన డా.విజయ భాస్కర్ రెడ్డి, ప్రొ.స్వర్ణ లత, బెంగుళూరుకు చెందిన డా.మహదేవన్ ఉన్నారన్నారు. ఈ కమిటీ నాణ్యమైన నెయ్యి కోసం టెండర్ లో ఎలాంటి అంశాలు చేర్చాలని దిశ నిర్దేశం చేసిందన్నారు. కమిటీ సూచనలతో గతంలో నెయ్యి సరఫరా చేస్తున్న ఐదుగురు సరఫరాదారులలో ఒకరు అందించిన నెయ్యి నాణ్యత ప్రమాణాలు సరిపోలడం లేదని మరియు కల్తీ నెయ్యిని సరఫరా చేస్తున్నట్లు పరీక్షల్లో నిర్ధారణ అయినట్లు చెప్పారు. ఈ కారణంగా నెయ్యి నాణ్యత, రుచిని మెరుగుపరచడానికి టెండర్ షరతులను సవరించినట్లు తెలిపారు. కొత్త టెండర్ షరతు ప్రకారం, డెయిరీలు నెయ్యిలో ఉదకబెట్టడానికి ముందు కొన్ని గంటలపాటు ఎంపిక చేసిన స్టార్టర్ కల్చర్‌తో వెన్నని పక్వానికి తీసుకురావాలన్నారు. ఇంకా డెయిరీలు కావాల్సిన రుచిని పొందడానికి వెన్నను 120 డిగ్రీలు సెంటిగ్రేడ్ లో 2 -5 నిమిషాలు వేడి చేయాలని చెప్పారు. కర్నాటక కోపరేటివ్ మిల్క్ ప్రాడెక్ట్ (నందిని నెయ్యి) ని ఆమోదించి, నేరుగా కంపెనీ నుండి నెయ్యిని కొనుగోలు చేస్తున్నట్లు ఈవో వివరించారు. అదేవిధంగా,



విజయవాడ, హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా తిరుమల శ్రీవారి దర్శనానికి విచ్చేసే భక్తుల సంఖ్య గణనీయంగా తగ్గిందన్నారు. భక్తుల విజ్ఞప్తి మేరకు టీటీడీ స్థానిక ఆలయాలు, సమాచార కేంద్రాలలో కూడా శ్రీవారి లడ్డూ ప్రసాదాలను విక్రయిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా టీటీడీ స్థానికాలయాలైన తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం, తిరుపతిలోని శ్రీ కోదండరామ స్వామివారి ఆలయం, శ్రీ గోవిందరాజ స్వామివారి ఆలయం, శ్రీనివాసమంగాపురం శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామివారి ఆలయం, అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి ఆలయం, ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామివారి ఆలయం, దేవుని కడప, హైదరాబాద్ లోని హిమాయత్ నగర్, జూబ్లీహిల్స్, అమరావతి, విజయవాడ, రాజమండ్రి, పిఠాపురం, విశాఖపట్నం, రంపచోడవరం, చెన్నైలోని శ్రీవారి ఆలయాలలో, బెంగుళూరు, వేలూరులలోని సమాచార కేంద్రాలలో సెప్టెంబర్ 2వ తేదీ 50 వేలు, సెప్టెంబర్ 3వ తేదీ 13 వేలు సెప్టెంబర్ 4వ తేదీ 9,500 లడ్డూలు విక్రయించినట్లు ఇఓ తెలిపారు. కావున భక్తులు టీటీడీ స్థానిక ఆలయాలు, సమాచార కేంద్రాలలో కూడా శ్రీవారి లడ్డూ ప్రసాదాలు పొందవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు ఇఓ సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈఓ గౌతమి, సివిఎస్వో శ్రీధర్, డిప్యూటీ ఇఓ పద్మావతి, నందిని డైరీ లైజనింగ్ ఆఫీసర్ మల్లికార్జున్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఇన్చార్జ్ గొట్టిపాటి లక్ష్మి కృషి

### విద్యార్థులకు స్పెషల్ బస్ ఏర్పాటు

**దర్శి సెప్టెంబర్ 4 (ఆంధ్రపత్రిక)**:టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ కృషితో ముండ్లమూరు మండలం మారేళ్ళ నుండి మక్కెనవారిపాలెం వరకు స్టూడెంట్స్ కు స్పెషల్ బస్ ఏర్పాటు చేశారు. మారేళ్ళ జడ్పీ హైస్కూల్లో చదువు కుంటున్న విద్యార్థులకు సరైన వేళలలో బస్ సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నారని గ్రామస్తులు టిడిపి ఇంచార్జి గొట్టిపాటి లక్ష్మీ దృష్టికి తీసుకువచ్చారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్





సహకారంతో, ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మి అద్దంకి డిపో మేనేజర్ తో ఇటీవల మాట్లాడగా, బస్ సౌకర్యం కల్పించి మారేళ్ళ నుండి బుధవారం నుండి విద్యార్థులకు స్పెషల్ బస్ ప్రారంభించారు. దీంతో ఏళ్ల తరబడి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యకు శాశ్వత పరిష్కారం దొరికిందంటూ గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. బస్ సౌకర్యం కల్పించిన ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మి, యువ నాయకులు లలిత్ సాగర్ లకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ మట్ట సుబ్బారెడ్డి, ఆర్యవైశ్య నాయకుడు హనుమంతరావు, టిడిపి నియోజకవర్గ కన్వీనర్ పూరి మెట్ల ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## హెచ్.ఐ.వి .గురించి అవగాహన కార్యక్రమం

**అచ్యుతాపురం, సెప్టెంబర్ 4, (ఆంధ్రపత్రిక)** ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ మరియు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాలు మేరకు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో బుదవారం "మీకు తెలుసా" కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో లింక్ వర్కర్ యం.సరస్వతి మాట్లాడుతూ హెచ్.ఐ.వి మరియు లైంగికంగా సంక్రమించే అంటువ్యాధుల గురించి సమాచారాన్ని అందించేందుకు, ప్రజల్లో అవగాహన పెంపొందించెందుకు రెండు నెలల పాటు నాకో నేతృత్వంలో "మీకు తెలుసా" జిల్లా స్థాయి ఇంటెన్సిఫైడ్ ఐ.ఇ.సి క్యాంపెయిన్ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతోంది. జిల్లా స్థాయి కార్యక్రమంలో భాగంగా జనాభాలో హెచ్ఐవి మరియు సుఖవ్యాధులు ఎస్టీ.ఐ.ల గురించి పరిజ్ఞానం, అవగాహన మరియు హెచ్.ఐ.వి. ఉన్నవారి పట్ల వివక్ష తగ్గించేందుకు, ప్రజల్లో అవగాహన కలిగించి తద్వారా ఎక్కువ మంది హెచ్.ఐ.వి పరీక్షలు చేసుకునేందుకు ముందుకొచ్చేలా నేకో ఆదేశాలకనుగుణంగా, హెచ్ఐవి మరియు ఎయిడ్స్ (ప్రివెన్షన్ కంట్రోల్) యాక్టు -2017 గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో అచ్చుతాపురం మండలంలో తిమ్మారాజుపేట, నరేంద్రపురం గ్రామాలలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ శివ బాబూ, హెల్త్ స్టాఫ్ ఎ.ఎన్.ఎమ్ దివ్య, ఆశ వర్కర్లు, గ్రామ సచివాల సిబ్బంది, గ్రామస్తులు యూత్, అంగన్వాడి టీచర్స్ జయలక్ష్మి, వెంకట లక్ష్మి తదితరులు పాల్గొనడం జరిగింది.

## ప్రతీ విద్యార్థికి వైద్య పరీక్షలు



**మునగపాక, సెప్టెంబర్ 4, (ఆంధ్రపత్రిక)**మునగపాక మండలం పాటిపల్లిలో గల ఏపీ మోడల్ స్కూల్ నందు ప్రతి ఒక్క విద్యార్థికి వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్యం మీద అవగాహన వచ్చేలా గైనకాలజిస్ట్ డాక్టర్ కె.మౌనిక బుదవారంఅవగాహనా కార్యక్రమం నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రత, ఆడ పిల్లలకి గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురుంచి వివరించారు. ఈ కార్యక్రమంలో మునగపాక ఎం.ఓ బి.దుర్గా ప్రవల్లిక, సిహెచ్ఓ ఆర్.దేవకాంత, హెల్త్ సూపర్వైజర్ ఎం.నాగేశ్వరరావు, ప్రిన్సిపల్ పి.పి.ఎస్.శ్రీలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ వి.జగన్నాథం, జ్యోతిలాల్, ఎం.ఎల్.హెచ్ పీ.దుర్గ, ఏ.ఎన్.ఎం పి.సుజాత, ఆశా వర్కర్ సీ. హెచ్. వెంకటలక్ష్మి, కె. చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణుడు నిమజ్జనం సందర్భంగా భారీ అన్నసమారాధన



**అచ్యుతాపురం, సెప్టెంబర్ 4, (ఆంధ్రపత్రిక)** అచ్యుతాపురం మండలం వెదురువాడ గ్రామములో శ్రీకృష్ణుడు జన్మదిన వేడుకలు భాగముగా బుదవారం నిమజ్జనం మరియు మధ్యాహం 12 గంటల నుండి భారీ అన్నసమారాధన మరియు సాయంత్రం ఉట్టు కొట్టు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొయ్య శ్రీనివాస్, వైస్ సర్పంచ్ రాజేష్, మాజీ ఎంపీటీసీ శీర శ్రీనివాస్, కొయ్య మహాలక్ష్మి నాయుడు, శీర చిరంజీవి, కూటమి నాయకులు మరియు గ్రామ యూత్ పాల్గొన్నారు.

# బుడమేరు గండి పూడ్చే పనులు పరిశీలించిన మంత్రులు నారా లోకేష్, నిమ్మల రామానాయుడు







**విజయవాడ, సెప్టెంబర్ 04: (ఆంధ్రపత్రిక)** : మొదటి గండిని పూడ్చిన అధికారులు. మొత్తం ఎన్ని గండ్లు పడ్డాయి, వాటి తీవ్రత, ఎప్పటి లోగా గండ్లు పూడ్చగలం అని అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్న మంత్రులు లోకేష్, రామానాయుడు.గత ఐదేళ్లలో కనీస మరమ్మత్తుల పనులు కూడా చెయ్యకపోవడమే గండ్లు పడటానికి ప్రధాన కారణమని మంత్రులకు వివరించిన అధికారులు.మరింత వేగవంతంగా గండ్లు పూడ్చేందుకు తీసుకోవాల్సిన చర్యల పై అధికారులతో చర్చించిన మంత్రులు.సమాంతరంగా అన్ని గండ్లు ఉన్న చోట్లా పనులు నిర్వహించాలని అందుకు అవసరమైన మార్గాన్ని వేగవంతంగా పూర్తి చెయ్యాలని ఆదేశించిన నారా లోకేష్.అవసరమైన యంత్రాలు, సామాగ్రిని యుద్ధప్రాతిపదికన తరలించేందుకు ఏర్పాట్లు.గంట గంటకు తాను నేరుగా సమీక్ష చేస్తానని ప్రతి గంటకి ఎంత పని జరిగిందో తనకు నివేదించాలని అధికారులను కోరిన నారా లోకేష్.డ్రోన్ ద్వారా జరుగుతున్న పనులను ప్రతి గంటకు పర్యవేక్షిస్తానని అధికారులకు చెప్పిన నారా లోకేష్.గండ్లు పూడ్చి పెట్టే పనులు పూర్తి అయ్యే వరకూ క్షేత్ర స్థాయిలో ఉండి పనులు పర్యవేక్షించనున్న మంత్రి రామానాయుడు.

## యువత ఉపాధి కోసమే సత్యా ఏర్పాటు

### ఎం డి జాన్సన్ అసారియా

**కడప సెప్టెంబర్ 4(ఆంధ్ర పత్రిక) :** సత్యా అంటే సంతోషమని ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకుంటు న్నానని సత్యా షాపింగ్ మాల్ ఎం డి జాన్సన్ అసారియా అన్నారు బుధవారం స్థానిక ఎర్రముక్కపల్లె లోని పెట్రోల్ బంక్ పక్కన చర్చి పాస్టర్ చేతులు మీదుగా లాంఛనంగా ప్రారంభించారు ఈ ఎం డి మాట్లాడుతూ వ్యాపారం కంటే యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు మా వద్ద హెూం నీడ్స్ సరసమైన ధరలకు లభిస్తాయని చెప్పారు ప్రతి వస్తువు పై తగ్గింపు ధర ఉంటుందని చెప్పారు నేడు కడప నగరంలో ఏర్పాటు చేయడం తమకు గర్వంగా ఉందని చెప్పారు నగర ప్రజలు ఒక సారి తమ షాపును సందర్శించి తమ ఉపయోగ పడే వస్తువును కొనుగోలు చేయవచ్చని తెలిపారు ఈ కార్యక్రమం లో జనరల్ మేనేజర్ సెంథిల్ కుమార్ , మేనేజర్ వాసు తదితరులు పాల్గొన్నారు

## రూట్ మ్యాప్, నిమజ్జన ప్రాంతాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ



**హిందూపురం, సెప్టెంబర్ 4 (ఆంధ్ర పత్రిక) :**పట్టణంలో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసే కాలనీలతో పాటు నిమజ్జన సమయంలో విగ్రహాలు వచ్చే ప్రధాన రహదారులు నిమజ్జన ప్రాంతాలను జిల్లా ఎస్పీ వి. రత్న పోలీస్ అధికారులతో కలిసి రూట్ మ్యాప్ ను స్వయంగా పరిశీలించారు. బుధవారం పట్టణంలోని రహమత్ పురం, బాలాజీ సర్కిల్, ఎన్టీఆర్ సర్కిల్, ,అంబేద్కర్ సర్కిల్, పరిగి బస్టాండ్,ఎం. ఎఫ్. రోడ్డు, ఆర్.పి.జి.టి రోడ్ నిమజ్జనం చేసే ప్రాంతాలను ఎస్పీ సందర్శించి అక్కడ చేపట్టే భద్రత, బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఏ ఏ ప్రాంతాలలో విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నారు. నిమజ్జనాలను ఊరేగింపుగా ఏ దారి నుండి తీసుకువస్తారు, ఆ సమయాలలో ట్రాఫిక్ కు అంతరాయాలు కలగకుండా ఏ విధమైనటువంటి భద్రతాపరమైన చర్యలు చేపట్టాలి, ఆయా ప్రాంతాలలో తీసుకోవలసిన భద్రతా చర్యల గురించి పోలీస్ అధికారులకు ఎస్పీ దిశా నిర్దేశం చేశారు. ఎస్పీ వెంట డిఎస్పి కె.వి మహేష్, సిఐలు, ఎస్ఐలు ఉన్నారు.

## విజయవాడ వరద బాధితులకు స్వచ్ఛంద సంస్థ ల చేయూత అభినందనీయం

### - గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్



**గూడూరు సెప్టెంబర్ 4 (ఆంధ్ర పత్రిక)** విజయవాడ వరద బాధితులకు సహాయార్థం గూడూరు పట్టణంలోని శ్రీ షిరిడి సాయిబాబా మందిర కమిటీ ,లక్ష రూపాయలు ,చార్టెడ్ అకౌంటెంట్ శ్రీకంటి రామ్మోహన్ రావు 50 వేల రూపాయలు ,రోటరీ క్లబ్ వేస్ట్ 50 వేల రూపాయలు మొత్తం 2 లక్షల రూపాయల ఆర్థిక సహాయ చెక్కులను ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ కు దాతలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ విజయవాడలో తీవ్రమైన వరదలతో ఇబ్బంది పడుతున్న వారికి సహాయం అందించేందుకు పట్టణానికి చెందిన స్వచ్ఛంద సంస్థల ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. సాధారణ పరిస్థితులు తీసుకువచ్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిరంతరం శ్రమిస్తున్నారని వరద బాధితుల సహాయార్థం నా వంతుగా ఒక నెల జీతం 1,50,000 విరాళంగా అందిస్తామని వెల్లడించారు. వరదలతో నష్టపోయిన వారందరినీ ప్రభుత్వం ఆదుకుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ కంటి రామ్మోహన్ రావు ,ధనుంజయ రెడ్డి ,పాదర్తి ప్రసాద్ ,పి.వి.కృష్ణయ్య , సోమి శెట్టిచెంచురామయ్య,గిరిబాబు ,సనత్ కుమార్ ఉమా శంకర్ ,తదితరులు పాల్గొన్నారు .

## ఉచిత ఇసుక అందరికీ అందుబాటులోకి తెస్తాం

### ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్



**గూడూరు సెప్టెంబర్ 4 (ఆంధ్రపత్రిక)** గూడూరు పట్టణంలోని భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు , ప్రజాసంఘాల నాయకులు బుధవారం ఉచిత ఇసుక పై స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ ని ఇసుక అందుబాటులో లేకపోవడంతో కార్మికులు నానా ఇబ్బందులకు గురి అవుతూ పస్తువులు ఉండాల్సిన పరిస్థితి కొనసాగుతూ ఉందని, ఇతర ప్రాంతాలలో ఇసుక అందుబాటులో ఉంటూ ఉందని ఒక్క గూడూరు డివిజన్ లో మాత్రమే ఇసుక అందుబాటులోకి రావడం లేదని పై విషయమై ఆర్డిఓ, ఎం.కిరణ్ కుమార్, అలాగే ఎమ్మార్వో ని పలు మార్లు కలిసి ఉచిత ఇసుక అందుబాటులోకి తీసుకురావాలని పలు దపాలు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు.

వారు పొంతన లేని సమాధానాలు చెప్పి దాటవేస్తుండడంతో, పనులు లేక ఇంటి బాడుగలు కట్టలేక, పిల్లలను చదివించుకోలేక, నానా ఇబ్బందులకి గురి అవుతున్నారానిఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. వెంటనే ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ స్పందిస్తూ ఉచిత ఇసుక అందరికీ అందుబాటులోకి త్వరలో తీసుకువస్తామని భరోసా కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ సీనియర్ నాయకులు పుట్టా శంకరయ్య,. రఫీ, సేలం శేఖరాచారి, గూడూరు పట్టణ శాఖ కార్యదర్శి జోగి శివకుమార్, గూడూరు పట్టణ సి.ఐ.టి.యు నాయకులు బి.వి.రమణయ్య, ఎస్.సురేష్, నాయకులు అడపాల ప్రసాద్, బల్లవోలు నారాయణ, జిలాని భాష, అబ్దుల్లా మేస్త్రి, బండి కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలి




**దేవరకొండ సెప్టెంబర్ 4 (ఆంధ్ర పత్రిక):**దేవనకొండ జూనియర్ కళాశాలలో జనరల్ బాడీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జిల్లా ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజన లేక విద్యార్థులు చాలామంది పస్థులతో ఇబ్బందులు పడుతున్నారని. దేవనకొండ మండలంలో వివిధ గ్రామాల నుండి విధ్య కోసం కాలేజీలో చదువుకుంటున్నారని వాళ్లు ఉదయాన్నే కాలేజీకు బయలు దేరే ముందు చాలామంది విద్యార్థులు భోజనం తెచ్చుకోలేక మధ్యాహ్నం అర్ధాకలితో కడుపు కాల్చుకొనే దుస్తుతి నెలకొందని వాపోయారు. గత వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మధ్యాహ్నం భోజనం పథకం నిలిపివేసిందని కానీ టిడిపి ప్రభుత్వం ఎన్నికల ముందు మేము అధికారంలోకి వచ్చిన వెంటనే ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం పథకం అమలు చేస్తామని హామీ ఇచ్చిందని కానీ అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు అవుతున్న ఇంతవరకు అమలు చేయలేదని కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఇంటర్ విద్యార్థులకు నాణ్యమైన విద్య ను అందిస్తూ మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని అదే విధంగా ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులు భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం దేవనకొండ నూతన మండల కమిటీని 18 మందితో ఎన్ని కోవడం జరిగింది నూతన అధ్యక్ష కార్యదర్శులుగా సంతోష్ రవితేజ ఉపాధ్యక్షులుగా రాకేష్ రంజిత్ సహాయ కార్యదర్శులుగా సిద్దు సాయికుమార్ శివశంకర్ లను ఎన్నుకోవడం జరిగింది.

## రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే ఆదేశాలు



**ఎమ్మిగనూరు. సెప్టెంబర్ 4 (ఆంధ్ర పత్రిక)** నందవరం మండల కేంద్రంలో రాకపోకల రహదారి గుంతల గుంతల మయంగా దుర్భరంగా మారిన రోడ్లు నిర్మాణా పనులకు శ్రీకారం చుట్టేందుకు సంబందిత అధికారులకు ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వర రెడ్డి ఆదేశాలు జారీ చేయడం గ్రామస్తులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. అస్తవ్యస్తంగా ప్రమాదకరంగా రాకపోకల రహదారి వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. గతంలో ముగ్గురు ప్రయాణికులు మృతి చెందడం జరిగింది. నిన్న గురురాజ్ దేశాయ్ రోడ్డు స్థితిగతులు పరిస్థితిని పరిశీలించారు. వెంటనే ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడం తో స్పందించిన ఎమ్మెల్యే సంబందిత అధికారులకు ఆదేశించారు. ప్రజల మమేకంతో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఏకైక నాయకుడు గురురాజ్ దేశాయ్ అని గ్రామస్తులు కొనియాడారు. నిరంతరం ప్రజా సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వర రెడ్డి కి ప్రత్యేకంగా గురురాజ్ దేశాయ్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు రామన్న గౌడు, ఎంబి చర్చి సంఘ పెద్ద కె శివ, వడ్డె గోపాలు, సలీం, జెసిపి రాజు, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలకు సామూహిక సీమంతాలు



**గూడూరు సెప్టెంబర్ 4 (ఆంధ్ర పత్రిక) :** గూడూరు పట్టణంలోని వెలుగు కార్యాలయంలో పోషకాహార మాసోత్సవాలు ఘనంగా జరిగాయి. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అద్వర్యంలో పట్టణం, గ్రామీణ మండలానికి సంబంధించిన గర్భవతులకు ఘనంగా సీమంతాలు నిర్వహించారు. సాంప్రదాయ బద్ధంగా సీమంతాలను ఐసిడిఎస్ అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ మెహబూబి మాట్లాడుతూ..గర్భవతులు బలవర్ధకమైన ఆహారం తీసుకుంటే తల్లీ బిడ్డ ఆరోగ్యంగా ఉంటారన్నారు. తాజా కూరగాయల్లో పోషక విలువలు ఎక్కువగా ఉంటాయని,అలాంటి ఆహారాన్ని తీసుకోవాలన్నారు. క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ సీడీపీవో జ్యోతి కిరణ్, వెలుగు అధికారిణి బుజ్జమ్మ,సూపర్ వైజర్లు స్వరూపా రాణి, చెంచులక్ష్మి , హైమావతి, రేణుక, శివజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# గుడెకల్ కొండల్లో చిరుత పులి సంచారం

## గాలింపు చర్యలు చేపట్టాలి

**ఎమ్మిగనూరు. సెప్టెంబర్ 4 (ఆంధ్ర పత్రిక)** గుడెకల్లు శివారులోని సుశీలమ్మ కొండల్లో మూడు రోజుల క్రితం చిరుత పులి సంచారం చేస్తూ ఒక మేకను సంహరించడం తో భయం గుప్పట్లో గొర్రెల కాపరులు జనజీవనం సాగిస్తున్నారని గ్రామస్తులు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిరుత పులి రోడ్డు పై లేదా జనజీవనం లోకి వచ్చే అవకాశం ఉంది కాబట్టి అటవి శాఖ అధికారులు సుశీలమ్మ కొండల్లో ప్రాంతం అంతా గాలింపు చర్యలు చేపట్టి సురక్షిత ప్రాంతానికి తరలించాలన్నారు. గత సంవత్సరం క్రితం గుడెకల్లు కొండల్లో చిరుత పులి సంచరించడంతో గొర్రెల కాపరులు చిరుత పులి వలవేసి పులిని బంధించినందుకు గొర్రెల కాపరులపై చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అటు తర్వాత కొన్ని నెలలకు సుశీలమ్మ కొండల్లో రెండు పులులు సంచరిస్తున్నాయని గొర్రెల కాపరులు పసిగట్టారు. కాని వారిపై అటవీ శాఖ అధికారులు కేసులు నమోదు చేస్తారని భయపడి సమాచారం ఇవ్వకుండా వుండి పోవాల్సి వచ్చిందన్నారు. సోషల్ మీడియా ద్వారా సుశీలమ్మ కొండల్లో రెండు పులులు సంచరిస్తున్నాయని వాటిని బంధించి సంరక్షించాలని అటవీశాఖ అధికారులకు ముందస్తుగా సమాచారం అందించినా ప్రయోజనం లేకపోయిందని కోనేరు నాగేంద్రప్రసాద్ దుయ్యబట్టారు. అటవీశాఖ అధికారులు నిర్లక్ష్యంతో ఎటువంటి చర్యలు తీసుకోక పోవడం వల్ల కొన్ని రోజుల్లోనే నిర్దాక్షిణ్యంగా చిరుత పులి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. ఇది కేవలం అటవీశాఖ అధికారులు నిర్లక్ష్యమే కారణమని భావిస్తున్నారు.



## వినాయక మండపానికి ప్రభుత్వ అనుమతి తప్పనిసరి



**బంగారుపాళ్యం-సెప్టెంబర్ 4(ఆంధ్రపత్రిక)..**చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండల పరిధిలో వినాయక చవితి సంధర్భంగా వినాయక మండపాలు ఏర్పాటు చేసుకివాలంటే తప్పనిసరి అధికారుల అనుమతి తీసుకోవాలని త్రిసభ్య కమిటీ సభ్యులు తెలిపారు. తహసిల్దార్ బాబు రాజేంద్రప్రసాద్,సిఐ శ్రీనివాసులు,ఎంపీడీవో శివశంకర్ బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వినాయక మండపం కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో వినాయక విగ్రహాలు ఏర్పాటు అనుమతి కోరేటప్పుడు ఎప్పుడు నిమజ్జనం కార్యక్రమం చేస్తారో వాటి పూర్తి వివరాలను స్థానిక పోలీస్ స్టేషన్లో తెలపాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగరాదన్నారు. ప్రశాంత వాతావరణంలో పండుగను జరుపుకోవాలని వారు తెలిపారు.

## బోటిక శ్రీనివాసులు కుటుంబాన్ని పరామర్శించిన కె.వి.పి.ఎస్ జిల్లా సహాయ కార్యదర్శి

### ఆత్మకూరు నాగయ్య, ఆర్పిఎస్ సీనియర్ నాయకులు సూర్య రమణయ్య





**మద్రిపాడు. సెప్టెంబర్ 4 (ఆంధ్ర పత్రిక)** మద్రిపాడు మండలం చుంచులూరు గ్రామానికి చెందిన బోటిక శ్రీనివాసులు కుటుంబాన్ని బుధవారం కుల వివక్ష పోరాట సమితి (కె.వి.పి.ఎస్) జిల్లా సహాయ కార్యదర్శి ఆత్మకూరు నాగయ్య, ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు కన్నె మరకల రమణయ్య పరామర్శించారు. వారి కుటుంబాన్ని ఓదార్చారు శీను కుమారుడికి దైర్యం చెప్పారు. ఆపద సమయంలో గుండె నిబ్బరం కలిగి సహనం లోపించకుండా దైర్యం కలిగి ఉండాలని తెలిపారు. కాగా ఇటీవల బోటిక శ్రీనివాసులు భార్య కుమారుడుతో కలిసి వివాహానికి హాజరు కావాలని బెంగులూరు నుంచి సొంత గ్రామం చుంచులూరు కు కారులో వస్తూ రోడ్డు ప్రమాదం లో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తులు మృతి చెందడంతో గ్రామంలో విషాదం నేలకొన్న విషయం తెలిసిందే మృతులు బోటిక శ్రీను, పుష్ప (చిలకమ్మ ), కుమారుడు శ్రీకాంత్ ల ఆత్మలకు శాంతి చెకూరాలని నాగయ్య ఆకాంక్షించారు. ఆత్మకూరు నాగయ్య చుంచులూరు అల్లుడు కావడం విశేషం...

## పాము కాటుతో వ్యక్తి మృతి



**చౌడేపల్లి,సెప్టెంబర్04(ఆంధ్రపత్రిక)** పాము కాటుకు గురై ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం చౌడేపల్లి మండలంలో చోటుచేసుకుంది. బాధిత కుటుంబ సభ్యుల కథనం మేరకు... మండలంలోని చారాల పంచాయతీ కురపల్లి కి చెందిన రెడ్డప్ప (30) టైలరింగ్ చేసుకుంటూ జీవిస్తున్నారు. ఈ క్రమంలో బుధవారం ఉదయాన్నే ఇంట్లో నిద్రిస్తుండగా విషసర్పం కాటేసింది. అపస్మార క స్థితిలో పడి ఉన్న అతన్ని కుటుంబ సభ్యులు పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ రెడ్డప్ప మృతి చెందాడు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు తగదు



**గూడూరు సెప్టెంబర్ 4 (ఆంధ్రపత్రిక) :** ఎన్డీఏ కూటమి గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ని విమర్శించే స్థాయి ఎమ్మెల్సీ మేరిగ మురళీకి లేదని జనసేన పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావు అన్నారు. గూడూరు జనసేన పార్టీ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గూడూరులో నివాసం ఉంటూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతున్న సునీల్ కుమార్ పై విమర్శలు తగదన్నారు. ప్రజల కోసం పని చేసే వారిని విమర్శించే ముందు మీ పరిస్థితి ఏమిటో తెలుసుకోవాలని పేర్కొన్నారు. జగన్ మోహనరెడ్డి వైసిపి ప్రభుత్వంలో సజ్జల రామకృష్ణారెడ్డి, విజయ సాయిరెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి, వైవి సుబ్బారెడ్డిలను సామంతరాజులుగా చేసి నియోజకవర్గాల్లో ఎంఎల్ఏలకు షాడోలుగా వ్యవహరించి పేద,మధ్య తరగతి ప్రజల్ని ఇబ్బందులకు గురిచేయడం పాటుగా, ప్రకృతి వనరులను ఎలా దోచుకున్నారాన్న విషయం రాష్ట్ర ప్రజలకు తెలుసు కాబట్టే రాష్ట్రంలో కూటమి విజయం సాధించిందన్నారు. ఎమ్మెల్సీగా ఉండి గూడూరు అభివృద్ధికి మేరిగ మురళీ ఏమిచేసారో ప్రజలకు తెలుసు కాబట్టే కూటమి అభ్యర్థి సునీల్ కుమార్ ను ప్రజలు గెలిపించారన్నారు. ఇకనైనా నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడాలని హితవు పలికారు. ఈ సమావేశంలో పీఓసీ మోహన్, లీగల్ సెల్ సుమన్ పట్టణ కార్యదర్శులు సాయి కిరణ్, సనత్, చిల్లకూరు నాయకులు మనోజ్ కుమార్, ఓంకార్,వంశీ, తిరుపాలు, సాయి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు ఒకటవ పట్టణ, రూరల్ సీఐలను కలిసిన టీడీపీ నాయకులు



**గూడూరు సెప్టెంబర్ 4 (ఆంధ్రపత్రిక)** ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సాధారణ బదిలీలలో భాగంగా బదిలీ అయి బాధ్యతలు చేపట్టిన గూడూరు ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శేఖర్ బాబు , గూడూరు రూరల్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ కిషోర్ బాబు ని గూడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలసి, ఆయా స్టేషన్ ల పరిధిలోని పలు సమస్యలను సర్కిల్ ఇన్స్పెక్టర్ల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్, తిరుపతి పార్లమెంటు అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య, మాజీ కౌన్సిలర్, తిరుపతి పార్లమెంట్ క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు తాతపూడి ఇశ్రాయేల్ కుమార్ , గూడూరు నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎం.డి. అబ్దుల్ రహీం, గూడూరు పట్టణ ఉపాధ్యక్షుడు అరికట్ల మస్తాన్ నాయుడు, గూడూరు పట్టణ కోశాధికారి తక్కెళ్ళపాటి చంద్రమౌళి,గూడూరు పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పల్లి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం




**గూడూరు సెప్టెంబర్ 4 (ఆంధ్రపత్రిక):** గూడూరు పట్టణంలోని నారాయణ ఇంజనీరింగ్ కళాశాల లో గూడూరు ఎన్.ఎస్.ఎస్ యూనిట్ , స్మార్ట్ విజన్ నెల్లూరు వారి సహకారంతో మెగా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కంటి వైద్యుడు సందీప్ మాట్లాడుతూ మానవుని నిత్య జీవితంలో జ్ఞానేంద్రియలు చాలా ముఖ్యమైనవి అన్నారు.

వాటిలో కళ్ళు చాలా ప్రధానమైనవి పేర్కొన్నారు. రెగ్యులర్ గా కంటి పరీక్షలు చేసుకోవడం వలన కంటి సమస్యలను ప్రారంభంలోనే గుర్తించడంలో సహాయపడతాయన్నారు. కళాశాలలో 200 అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది , విద్యార్థిని, విద్యార్థులకి కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ . వి. రవిప్రసాద్, డీన్ కె. విశ్వక్సేన రెడ్డి, కళాశాల ఎన్.ఎస్.ఎస్ అధికారి. కోటేశ్వర్ రావు , ఏవో కొండారెడ్డి స్మార్ట్ విజన్ ఉద్యోగ బృందం , కళాశాల ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్స్ పాల్గొన్నారు.



# తగ్గుముఖం పట్టిన వరద

- అతడే ఓ సైనికుడు... అతనంటే ఓ భరోసా... అతనంటే ఓ ధైర్యం... అతనంటే ఓ నమ్మకం...
- ఆపదలో ఉన్న ప్రజల కోసం ఎందాకైనా వెళ్తాడనే ధీమా...
- వరద నీటిలో కూడా ఆగని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు అడుగులు
- ప్రజలకు సేవలను అందించే క్రమంలో రాజీలేని తత్వం
- అన్నార్తులకు అపన్న హస్తాలు అందించే మీ దానగుణం
- నిరంతరం ప్రజాసేవకే అంకితమైన మీ ప్రయాణం
- ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావుదే...

## అన్నార్తులకు అండగా..



**ఒక ఉన్నత విద్యావంతుడు ఒక సామాజిక ఉద్యమకారుడు ఎమ్మెల్యే అయితే ఎలా ఉంటుందో తిరువూరు నియోజకవర్గ ప్రజలకు ప్రత్యక్షంగా చూపిస్తున్న ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు**





**విజయవాడ, సెప్టెంబరు 4 (ఆంధ్రపత్రిక):** తిరువూరు నియోజకవర్గంలో ఎన్డీయే కూటమి అభ్యర్థిగా ఎన్నికైన నాటి నుండి నేటి వరకు ప్రజా సమస్యల పరిష్కారానికే సమయాన్ని వెచ్చిస్తూ పగలనకారేయి అనక శ్రమిస్తున్న ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస రావు నియోజకవర్గంలోని అంతర్గత రహదారులకు డ్రైనేజీ సౌకర్యం తిరువూరు పట్టణంలోని రోడ్ల విస్తరణ కార్యక్రమం చేపట్టి వరద నీరు ప్రవహించే విధంగా చర్యలు చేపట్టడం. పంట పొలాల కాల్వలకు పూడికతీత పనులు చేపట్టి రైతుల కష్టాలను తీర్చడంలోనూ విద్యార్థినీ విద్యార్థుల ఉన్నత చదువులకు ఆర్థిక సహాయం అందించడంలోనూ నిరుపేద విద్యార్థులకు ల్యాబ్ ట్యాబ్ లు పంపిణీ చేసి వారి జీవితాల్లో కాంతి రేఖలు నింపుతున్న మహోన్నత వ్యక్తిత్వం తో గొప్ప మనస్సు ఉన్న మానవ మూర్తిగా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా అభివృద్ధిపై నిరంతరం శ్రమిస్తున్న వ్యక్తిగా పేరు ప్రఖ్యాతులు గడిస్తున్నారు. తిరువూరు నియోజకవర్గంలో ఎందరో ప్రజా ప్రతినిధులు మంత్రులు పనిచేసినప్పటికీ వారి స్వలాభం వారి స్వార్థ ప్రయోజనాల కోసం మాత్రమే పనిచేశారు తప్ప నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారించకపోవడం వల్లనే నేడు తిరువూరు పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. అలాంటి పరిస్థితుల్లో తిరువూరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాను అంటూ కంకణం కట్టుకొని అనునిత్యం ప్రజాసేవలో నేనిమగ్నమై నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారిస్తూ నియోజకవర్గ రూపురేఖల్ని మారుస్తూ ప్రజలందరూ బాగుండాలి అందులో నేనుండాలి అనే మనస్తత్వంతో అభివృద్ధికి బాటలు వేస్తున్న ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస రావు బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణివల్ల కురిసిన భారీవర్షాల వల్ల జనజీవనం అస్తవ్యస్తంగా మారిపోయిన వేళలో వాగులు వంకలు చెరువులు 7పొంగి ప్రవహించే వేళల్లో రోడ్లపై నిలిచిపోయిన నీటిని జెసిబి సహాయంతో గ్రామాల్లో నిలిచిపోయిననీటిని బయటకు పంపించే ఏర్పాట్లు చేయడంలో ముంపు ప్రాంతాల్లో నీట మునిగిన ఇళ్లలోరాశ్రులైన ప్రజలకు పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి వారికి భోజన ప్యాకెట్లు మంచినీటి సౌకర్యం కల్పించి ఎప్పటికప్పుడు అధికారుల నుండి సమాచారాన్ని తెలుసుకొని అన్ని విధాలుగా ఆదుకోవడంలో ఆయనకు ఆయనే సాటి గత మూడు రోజుల నుండి విజయవాడలో ముంపు ప్రాంతాల్ని సందర్శించి అందులో పాల్గొని నిరాశ్రులైన బాధిత ప్రజలకు చేదోడు వాదోడుగా ఉండి వారికి బోజన ప్యాకెట్లు మంచినీటి ప్యాకెట్లు పాల ప్యాకెట్లు అందించి ఎందరో బాదితప్రజల మన్ననలు పొందారు. తిరువూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధికి బాటలు వేయడానికి రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి సరైన సమయంలో సరైన ఎమ్మెల్యే కొలికపూడి పూడి శ్రీనివాసరావు రావడంతో ప్రజలు ఆనందోత్సవాలు వ్యక్తం చేస్తున్నారు.

## బుడమేరుకు మళ్లీ పెరుగుతున్న వరద



**విజయవాడ, సెప్టెంబరు 9 (ఆంధ్రపత్రిక):** బుడమేరుకు మళ్లీ క్రమంగా వరద పెరుగుతోంది. మంగళ వారం సుమారు వెయ్యి క్యూసెక్కుల ప్రవాహం కొనసాగింది. కానీ బుధవారం ఎగువ ప్రాంతం నుంచి 8 వేల క్యూసెక్కుల వరద వస్తుందని అంచనా వేస్తున్నారు. దీంతో మరో అడుగు పెరగొచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. గండి పడిన చోట ప్రస్తుతం బుడమేరు ప్రవాహం 3 అడుగులకు చేరింది. ఇప్పటికే మొదటి గండిని పూడ్చారు. మిగతా 2 గండ్లు పూడ్చేలా పనులు జరుగుతున్నాయి. పెరుగుతున్న వరద ప్రవాహంతో పనులకు ఆటకం కలుగుతోంది. మంత్రులు నారా లోకేశ్, నిమ్మల రామానాయుడు దగ్గరుండి పనులను పర్యవేక్షిస్తున్నారు. మళ్లీ ప్రవాహం పెరుగుతుందని స్థానికులను అధికారులు అప్రమత్తం చేస్తున్నారు. మిగిలిన గండ్లు పూడ్చే ప్రక్రియను పర్యవేక్షించాలని నిమ్మల రామానాయుడిని లోకేశ్ కోరారు. క్షేత్రస్థాయిలోనే ఉండి పర్యవేక్షించాలన్నారు.

## అమరావతిపై వైసీపీ సోషల్ మీడియా దుష్ప్రచారం

**బహుజన ఐకాస బాలకోటయ్య మండిపాటు**



**విజయవాడ, సెప్టెంబరు 4 (ఆంధ్రపత్రిక):** ఇల్లు కాలి ఒకడు ఏడుస్తుంటే, చుట్టకు నిప్పు అడిగాడట ఇంకొకడు అన్న చందంగా వైకాపా రోత పత్రిక, దాని సోషల్ మీడియా అమరావతి పై దుష్ప్రచారం హద్దులు దాటిందని అమరావతి బహుజన ఐకాస అధ్యక్షులు పోతుల బాలకోటయ్య మండిపడ్డారు. బుధవారం ఆయన మీడియా కు ప్రకటన విడుదల చేశారు. ఒక వైపు విజయవాడ విలయాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న సహాయక చర్యలపై తప్పుడు రాతలు రాస్తూ, మరో వైపు అమరావతి మునిగింది, చంద్రబాబు ఇల్లు మునిగింది, అందుకే మూడు రాజధానులు పెట్టాం అంటూ శవాలను తిన్న తర్వాత నక్కలు ఊలలు వేసినట్లుగా ప్రజలను తప్పు దారి పట్టించే ప్రచారం చేస్తున్నారన్నారు. మూడు రోజులుగా ముఖ్యమంత్రి చంద్రబాబు మోకాళ్ళ లోతు నీళ్ళల్లో తిరుగు తూ, జెసిబిలపై ప్రయాణం చేస్తూ, వయసును, ఆరోగ్యాన్ని లెక్కచేయకుండా పనిచేస్తున్నా, వైసీపీ సోషల్ మీడియాలో చాలా తప్పుడు ప్రచారం జరుగుతోందని చెప్పారు. వైకాపా రోత రాతలను, నక్కల ఊలలను అడ్డుకోకపోతే, ప్రభుత్వం చేస్తున్న శ్రమ, కష్టం వృధా అయ్యే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు.



**ఏపీలో ఏరియల్ సర్వే చేపట్టనున్న**

## కేంద్రం

**హైదరాబాద్, సెప్టెంబరు 9 (ఆంధ్రపత్రిక):** భారీ వర్షాలతో ఏపీ, తెలంగాణలో భారీగా నష్టం వాటిల్లిన నేపథ్యంలో వెంటనే ఏరియల్ సర్వే చేయించాలని కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్‌రెడ్డి.. కేంద్ర హోం మంత్రి అమిత్ షా దృష్టికి తెచ్చారు. దీనిపై అమిత్ షా సానుకూలంగా స్పందించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఏరియల్ సర్వేకు కేంద్రం సిద్ధమైంది. మరికొద్ది సేపట్లో అధికారికంగా కేంద్రం ఉత్తర్వులు జారీ చేయనుంది. కేంద్ర మంత్రి ఆధ్వర్యంలోని ఉన్నతాధికారుల బృందం తెలుగు రాష్ట్రాల్లోని దెబ్బతిన్న ప్రాంతాల్లో ఏరియల్ సర్వే చేయనుంది.



## బాధితులకు భరోసా

**వరద పీడిత ప్రాంతాలలో ఆహారం, నీరు పంపిణీ చేసిన ఆర్‌పి సిసోడియా**



**విజయవాడ. సెప్టెంబరు 9 (ఆంధ్రపత్రిక):** వరద ముంపు ప్రాంతాలలో చేపడుతున్న సహాయ చర్యల కోసం తానే స్వయంగా రంగంలోకి దిగారు రెవిన్యూ శాఖ (విపత్తుల నిర్వహణ, భూపరిపాలన, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పి సిసోడియా. వర్ష తీవ్రత ప్రారంభమైన శనివారం మొదలు, విపత్తుల నిర్వహణ సంస్థ నుండి పరిస్థితిని సమీక్షించటం, లేకుంటే నేరుగా వరద పీడిత ప్రాంతాలలో రంగంలోకి దిగటమో చేస్తూ వచ్చారు. సహాయ చర్యల కోసం కేటాయించిన సిబ్బందితో పాటు, తన వ్యక్తిగత సిబ్బంది అండగా, బుధవారం కూడా మోకాలి లోతు నీటిలో రోడ్డుపై తిరుగుతూ మంచినీటి సీసాలు, ఆహార పొట్లాలు పంపిణీ చేసారు. మారుమూల సందులలోకి కూడా వెల్లి వాటిని పంపిణీ చేస్తూ, వారి ఆవేదన మేరకు ప్రభుత్వం అన్ని విధాల సహాయం చేస్తుందని భరోసా ఇస్తున్నారు. నగరంలోని వార్డు 61 ప్రాంతానికి సిసోడియా ప్రత్యేక అధికారిగా ఉండగా, ట్రాక్టర్‌పై తిరుగుతూ ప్రజలకు నమ్మకం కల్పిస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయిడు ప్రతి నిమిషం పరిస్థితిని అంచనా వేస్తూ తదనుగుణ అదేశాలు జారీ చేస్తున్నారని, ఎవ్వరూ భయపడవలసిన పనిలేదని ఈ సందర్భంగా సిసోడియా పేర్కొన్నారు. నీటి మట్టం క్రమేణా తగ్గుతుందని, సహాయ చర్యలు మరింత వేగం పుంజు కుంటాయని తెలిపారు.

## పొంచివున్న మరో గండం

**బంగాళాఖాతంలో మరో అల్పపీడనం**

**కృష్ణా, గుంటూరు, గోదావరి, ఉత్తరాంధ్ర జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం**



**విజయవాడ. సెప్టెంబరు 9 (ఆంధ్రపత్రిక):** నాలుగు రోజులు గడిచిపోయింది. ఇంకా వరద ముంపులోనే ఉంది విజయవాడ. బుడమేరు, కృష్ణా వరద సగానికి సగం విజయవాడ నగరాన్ని ముంచెత్తింది. బుడమేరు పరిసర ప్రాంతాల్లోని కాలనీలన్ని నీటమునిగాయి. వరద ఉధృతి తగ్గినా సింగ్‌నగర్ ముంపులోనే ఉంది. సింగ్ నగర్‌లో ఎటు చూసినా మోకాళ్ళ లోతు వరద నీరు చేరడంతో స్థానికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. నాలుగు రోజులుగా వేలాది మంది ప్రజలు జలదిగ్బంధంలో ఉన్నారు. వేలాది మంది తాత్కాలిక పునరావాస కేంద్రాల్లోనే తలదాచుకుంటున్నారు. విజయవాడకు వరద మిగిల్చిన విషాదం నుంచి పూర్తిగా కోలుకోకుండానే.. మళ్లీ పిడుగు లాంటి వార్త చెప్పింది వాతావరణశాఖ. బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడుతుందని.. దీని ప్రభావంతో కృష్ణా, గుంటూరు, గోదావరి, ఉత్తరాంధ్ర జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది.

Printed and Published by KANCHARLA RAMAIAH behalf of Nageswara Rao Estates Private Limited, Printed at jagati publication Limited. Sakshi Press, Survey No 86/10, Madhurawada village, MCV Limits, Visakhapatnam - 530041, (AP), Published at D.No50-39-5/A, NORTH EXTENSION LAYOUT, NEAR STATE BANK OF HYDERABAD, SEETAMMADHARA, VISAKHAPATNAM-530013 Editor:KANCHARLA RAMAIAH.Excutive editor V.VIJAYALAKSHMI. RNI NO.10721/65 CELL 9849998069, Email:andhrapatrikadaily@gmail.com